26-12Pg1exHMNWJQEA.qxd:26-12Pg1exHMNWJQEA.qxd 01/01/01 10:37 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 328 పేజీలు: 12 వెల: 6.50

## కజక్‌లో కుప్పకూలిన అజర్‌బైజాన్ విమానం 34 మంది మృతి

క్రిస్మస్ వేడుకల్లో వ్యోమగాములు 9లో

# సత్వరమే నిధులివ్వండి



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

### ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు

### విశాఖ రైల్వేజోన్ శంకుస్థాపనకు రండి

### పోలవరం, అమరావతి నిర్మాణాల పూర్తికి మరింతగా సహకరించండి: ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితులతో పాటు ఎపి అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రధాని దృష్టికి సిఎం చంద్రబాబు తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాలకు సంబధించిన అంశాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా, నిధుల కేటాయింపులపై ప్రధానితో సిఎం చంద్రబాబు సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. అమరావతి నిర్మాణానికి గత మధ్యంతర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు ఆర్థిక సాయాన్ని ప్రతిపాదించారని.. దీనిని వేగవంతం చేయాలని ఈ సమావేశంలో ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. విశాఖపట్నం రైల్వే జోన్ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకారం అందించడంతో పాటు వరద సెస్‌కు అనుమతి ఇవ్వాలని ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఎపిలో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి ప్రత్యేక మూలధన పెట్టుబడి సాయం చేస్తామని విభజన చట్టంలో చెప్పిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు బడ్జెట్‌లో ప్రకటించిన ప్రత్యేక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం >>2



బుధవారం న్యూఢిల్లీలో ఎన్డీయే నేతలతో సమావేశమైన సిఎం చంద్రబాబు

# 'జమిలి'కే మద్దతు

### ఎన్డీయె నేతల సమావేశంలో సిఎం చంద్రబాబు

### వాజ్‌పేయికి ఘనంగా నివాళులు

### జనవరి 8న జెపిసి భేటీ

**విజయవాడ డిసెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** జమిలి ఎన్నికల విధానానికి తాము పూర్తి మద్దతును ఇస్తామని ఎపి సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే పర్యాయం ఎన్నికలు జరగడం ప్రజాస్వామిక అంశాలకు సంబంధించి ఏకాభిప్రాయానికి దారి తీస్తుందన్నారు. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఢిల్లీలో భేటీ అయ్యారు. భారతీయజనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎపి సిఎం చంద్రబాబు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి అజెండాను అధికారికంగా ప్రకటించనప్ప >>2

# ప్రజలపై విద్యుత్‌భారం లేదు

### పవన విద్యుత్‌తోపాటు పంప్డ్ ఎనర్జీకి ప్రాధాన్యత: సిఎం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు వినియోగంలో లబ్దిదారులకు పూర్తి ప్రయోజనం కలిగిస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వినియోగదారులపై విద్యుత్తు చార్జీలు భారం పడదన్నారు. పిఎంఎవై కింద ఇళ్లు కట్టుకున్న లబ్ధిదారులకు ఈ రోజు విద్యుత్‌ను ఆదాచేసే బల్బులు వంటివి ఉచితంగా ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇలాంటి వాటివల్ల పెద్దఎత్తున కరెంటు ఆదా అవుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలకు సంబంధించిన సిఎం చంద్రబాబు పలు అంశాలపై సీఎంవో కార్యాలయం నుంచి సమాచార పత్రాన్ని విడుదల చేసారు.ఎనర్జీ సేవింగ్ స్టవ్‌పై మీరు పెట్టిన పెట్టుబడి ఏడాదిలోనే తిరిగివస్తుందని.. ఫ్యానుకుఅయితే రెండేళ్ల మూడు నెలలు పడుతుందని, ఎల్ఇడి బల్బుఅయితే రెండు నెలల్లోనే పెట్టుబడి తిరిగివస్తుందని వివరించారు. ట్యూబ్‌లైట్‌కు నాలుగు నెలలు, ఏసీ అయితే నాలుగేళ్లలో వస్తుందన్నారు. ఇలావివిధ ఇంధన సామర్థ్య ఉపకరణాలు ఉపయోగిస్తే ప్రతి ఇంట్లోనూ దాదాపు 20 శాతం కరెంటు ఆదా అవుతుందని పేర్కొన్నారు. వినూత్న విధానంతో పిఎం >>2

# తీవ్ర అల్పపీడనం

### భారీ వర్షసూచన

**విజయవాడ. డిసెంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర భారతం మీదుగా వెళ్తున్న పశ్చిమద్రోణి అల్పపీడనాన్ని, తేమను తనవైపు లాగడానికి ప్రయత్నిస్తోంది. తీవ్ర అల్పపీడనం పశ్చిమనైరుతి దిశగా కదులుతూ బుధవారంక్రమంగా బలహీన పడుతుందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది.దానికి అనుబంధంగా 4.5 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగావర్షాలు కురుస్తాయని ఐఎండి పేర్కొంది. బుధవారం >>2

# రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ



### పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కూడా ఏర్పాటుకు బిపిసిఎల్ నిర్ణయం: ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ పరిశ్రమలు ఏర్పాటుకు బ్రాండెడ్ పెట్టుబడిదారి సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి, రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు బీపీసీఎల్ కీలకనిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఆ సంస్థ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు దశల వారీగా రూ.95,000ల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి రాసిన లేఖలో సంస్థ పేర్కొంది. బిపిసిఎల్ లేఖను టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలివస్తున్నాయి. మొన్న ఆర్సెలార్ మిత్తల్, నిన్న రిలయన్స్, నేడు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఇలా దిగ్గజ >>2





బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సీఎం చంద్రబాబు

# ప్రజలపై విద్యుత్‌భారం లేదు

>> సూర్యఘర్ కార్యక్రమం ద్వారా ఇంటిపైనే సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాల్ చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఇలాంటి వాటివల్ల విద్యుత్ ఛార్జీల భారం తప్పుతుందన్నారు. రాయితీతో సోలార్ పంపుసెట్లు వల్ల కూడా ఇదేవిధమైన ప్రయోజనం ఉంటుందన్నారు. అదనపు కరెంట్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డుకిస్తే డబ్బులు కూడా వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరూ ఇక్కడ, పొలాల్లో కరెంట్‌ను ఉత్పత్తిచేసే పరిస్థితి రావాలని.. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థల గ్రిడ్‌ను మేనేజ్ చేసే పరిస్థితి ఉండాలన్నారు. ప్రజలకు ఖర్చు తగ్గాలి.. ప్రజల ఆదాయం పెరగాలి.. మెరుగైన జీవన ప్రమాణాలు రావాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలకు నాందిపలుకుతున్నామని స్పష్టంచేశారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా పనులు చేసుకోవచ్చన్నారు.. త్వరలోనే ఒక మెసేజ్ వాట్సాప్‌లో పెడితే చాలు.. ఆ పని పూర్తవుతుందని.. ఇదేకాకుండా ఆ పనిచేయకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కూడా ఉపయోగిస్తామని తెలిపారు. పాత గవర్నమెంటు చేసిన పనులను చక్కదిద్దేందుకు ఈరోజు రెవెన్యూ సదస్సులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒకరోజులోనే 12వేల పిటిషన్లు వచ్చాయన్నారు. గడిచిన ఐదేళ్లలో విద్యుత్ రంగం మొత్తం దెబ్బతిందన్నారు. ఎక్కడెక్కడో అప్పులు చేశారు. అధిక ధరకు కరెంటును కొని విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేశారు. కరెంటు ఛార్జీలు పెంచి రూ. 33 వేల కోట్ల అదనపు భారం వేశారు. లక్షా 29 వేల 503 కోట్ల రూపాయలు డిస్కమ్‌లకు నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. కరెంటు ఛార్జీలు పెంచకుండా ఈ విభాగం సమర్థతను పెంచి న్యాయంచేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ ఎనర్జీని, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం.. పవన విద్యుత్‌తోపాటు పంప్డ్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పిఎం సూర్యఘర్‌తో ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్ ఇన్‌స్టలేషన్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం.. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి పిఎం కుసుమ్ పథకం ద్వారా ముందుకెళ్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని.. ఎలిఫెంట్ బల్బుల నిర్వహణకు ఇటీవల రూ. 150 కోట్లు మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలో ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం.. ఇటీవలే గ్రీన్ ఎనర్జీ పాలసీని రిలీజ్ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 78.5 గిగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, 35 గిగావాట్ల పవన్ విద్యుత్ దిశగా వెళుతున్నామని వివరించారు. ఎక్కడికక్కడ ఛార్జింగ్ స్టేషన్లు పెట్టాలని.. కనీసం 5 వేలు ఏర్పాటు చేయాలని.. అవసరమైతే ప్రతి 30 కి.మీ. ఒక ఛార్జింగ్ స్టేషన్ పెట్టి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలనేది లక్ష్యంగా ఉందని.. అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలనేది లక్ష్యం. ఎనర్జీ యూనివర్సిటీ పెడతామని పేర్కొన్నారు. అన్నింటికంటే అత్యంత కీలకమైన శాఖ విద్యుత్ శాఖ అని.. ఈ డిపార్ట్‌మెంట్ సమర్థవంతంగా పనిచేయకుంటే ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో విద్యుత్ డిపార్ట్‌మెంట్‌ను నమూనా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. కొత్త విధానంతో రాబోయే ఐదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని.. 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. దీనికి శ్రీకారంచుట్టామని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్‌టీపీసీ, జెన్‌కో రెండూ కలిసి దాదాపు రెండులక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. దీనివల్ల లక్షా 22 వేల 500 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. గ్రీన్ కో, రిలయన్స్ వంటి కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కరెంటును ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో ఆదా చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. దేశ ప్రధానమంత్రి వికసిత్ భారత్ కోసం స్పష్టమైన ప్రణాళిక పెట్టుకున్నారని.. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్‌ను నిర్దేశించుకుందని వివరించారు. 2047 నాటికి ఆదాయం 15రెట్లు పెరిగేలా కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని.. అది జరగాలంటే మీలో చైతన్యం రావాలని సూచించారు.

# సత్వరమే నిధులివ్వండి

>> కల్పించేందుకు వీలుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు విడుదల చేయాలని విన్నవించారు. బడ్జెట్లో ఏపికి కేటాయించిన నిధుల సత్వర విడుదలే ప్రధాన ఎజెండాగా చర్చించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యమిస్తూ కేటాయింపులు చేసినందుకు ప్రత్యేకంగా మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సహకారం అందించాలని మోదీని చంద్రబాబు కోరారు. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి విడుదల చేయాలని కోరారు. దీనివల్ల జాప్యం లేకుండా నిర్మాణ పనులు మొదలుపెట్టి అనుకున్న గడువులోపు ప్రాజెక్టు పూర్తి చేయడానికి వీలవుతుందని విజ్ఞప్తి చేశారు. అమరావతికి బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక సాయాన్ని సాధ్యమైనంత త్వరగా అందిస్తే రాజధాని నిర్మాణ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడానికి వీలవుతుందన్నారు. రాష్ట్రంలో చేపట్టనున్న నూతన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయ సహకారాన్ని సైతం ఈ సందర్భంగా ప్రధానికి సిఎం వివరించారు. ప్రధానిని సిఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. ఎపి చేనేతపనితనం చాటే ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. అరకు కాఫీని అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని, వర్మ, టిడిపి పార్లమెంట్ పార్టీ నాయకుడు వర్లు ప్రధాని మోదీని కలిసారు. ఇక ఈ రాత్రికి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సైతం సిఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఇంకోవైపు ఇప్పటికే కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, అశ్వినీ వైష్ణవ్‌లతో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ తీవ్ర నష్టం పోయిందని.. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు ఇతరత్ర అంశాలను కేంద్ర మంత్రుల దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్తున్నారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశమవుతున్నారు.

# ‘జమిలి’కే మద్దతు

>> టీటీ సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జెడియు నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జెడిఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్‌ఎల్‌డీ అధ్యక్షుడు జయంత్ చౌదరి, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పిపి చౌదరి సారథ్యంలో ఏర్పాటైన జెపిసి జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జమిలి ఎన్నికలపై మన రాష్ట్రంలోనూ విధానాలను చంద్రబాబు సమావేశంలో స్పష్టంగా వివరించారు. ఎపి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో సహా, వివిధ అంశాల్లో ఆర్థిక నిధుల కేటాయింపు తదితరాలను సమావేశంలో చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి మార్గాలు అత్యంత సానుకూలతతో ఉన్నాయని, పెట్టుబడులకు ఎన్నో సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకరించాలని కోరారు. కృతిమ మేధో సంపత్తి తదితరాంశాల్లో రాష్ట్రం క్రియాత్మకంగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై సిఎం చంద్రబాబు ఎన్డీఎ ప్రతినిధులతో చర్చించారు.

# అమిత్‌షాతో సిఎం భేటీ

**విజయవాడ, డిసెంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:** విభజన చట్టంలోని అంశాల్ని వేగంగా పరిష్కరించడంతో పాటు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ధ్వంసమైన రహదారులను బాగు చేసేందుకు చేయూత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్లు వేగవంతంగా ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాదిలో తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యల్పమనే విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని సిఎం విన్నవించారు. అమిత్‌షాతో భేటీ వివరాలను చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వైఎస్సార్సీపీ విధ్వంస పాలనపై ఇప్పటి వరకూ విడుదల చేసిన పలు శ్వేతపత్రాల్లోని అంశాల గురించి చర్చించినట్లు సమాచారం. స్వర్ణాంధ్ర విజన్ 2047లో పేదరికం నిర్మూలన కీలకాంశం తీసుకున్న పలు నిర్ణయాలను సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి అమిత్‌షాకు వివరించారు. గత వైఎస్సార్సీపీ పాలనలో పెరిగిన అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిన విషయాన్ని వివరించానని పేర్కొన్నారు.



బుధవారం వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ

>> సంస్థలన్నీ రాష్ట్రానికి వచ్చేందుకు క్యూ కడుతున్నాయి. రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి ఖరారైంది. దేశంలో ఇప్పటికే ముంబయి, కొచ్చి, మధ్యప్రదేశ్‌లో రిఫైనరీలను ఏర్పాటు చేసిన బిపిసిఎల్ నాలుగోది ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంది. రూ.6100 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ఏర్పాటు సంబంధించి ముందస్తు కార్యకలాపాలు చేపట్టడానికి సంస్థ పాలకమండలి సమావేశం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి రాసిన లేఖలో సంస్థ పేర్కొంది.

సెబీ రెగ్యులేషన్స్ 2015లోని 30వ నిబంధన ప్రకారం తూర్పు తీర ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించిన ముందస్తు కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆమోదం తెలిపామని బిపిసిఎల్ తెలిపింది. ఇందులో పలు అంశాలపై ప్రాథమిక అధ్యయనాలు, భూసేకరణ, డిపిఆర్ తయారీ, పర్యావరణ ప్రభావ మదింపు, ప్రాథమిక డిజైన్ ఇంజినీరింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ ఎండ్ ఇంజినీరింగ్ డిజైన్ తదితరాలు ఉంటాయని పేర్కొంది. దీనిని పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌ఎస్‌ఈని కోరింది. సీఎం చంద్రబాబు దార్శనిక నాయకత్వానికి ఇదోనిదర్శనమన్నారు. సిఎం మార్గదర్శకత్వంలో రాష్ట్రం క్రమంగా ఊపందుకుంటూ అసమానమైన అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. గుజరాత్ నుంచి తీవ్ర పోటీ ఎదురైనా దాన్ని అధిగమించి బిపిసిఎల్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రభుత్వం సఫలమైంది. సంస్థ ప్రతినిధిబృందం ప్రాజెక్టు ఏర్పాటుకు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం ప్రాంతాలను పలుదఫాలు పరిశీలించింది. ఎపి సర్కార్‌తో సంప్రదింపులు జరిపిన తర్వాత సమీపంలో పోర్టు, రిఫైనరీఏర్పాటుకు అందుబాటులో అవసరమైన భూములు ఇలా అనేకఅంశాలను పరిగణనలోకి తీసుకుని రామాయపట్నాన్ని అనువైన ప్రాంతంగా ఎంపిక చేసింది. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం పోర్టులో రిఫైనరీ కోసం క్యాప్టివ్ విధానంలో బెర్త్‌ను కేటాయించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. బిపిసిఎల్ ప్రాజెక్టు కోసం సుమారు 5000ల ఎకరాలు అవసరమని సంస్థ ప్రతిపాదించింది. ఆ మేరకు భూసేకరణకు సుమారు రూ.1500 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ముందస్తు కార్యకలాపాలకు ప్రతిపాదించిన రూ.6100 కోట్లలో భూసేకరణ ఖర్చుపోను మిగిలిన రూ.4600 కోట్లను ఇతర అవసరాల కోసం వెచ్చిస్తారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సుమారు లక్ష మందికి, పూర్తయిన తర్వాత 5000ల మందికి శాశ్వత ఉపాధి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు ఏర్పాటుపై బిపిసిఎల్‌తో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అధికారులు తెలిపారు. మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిపిసిఎల్ ప్రస్తుతం తనకున్న మూడు రిఫైనరీల ద్వారా ఏటా ప్రపంచంలోని ఆరు ఖండాల నుంచి వచ్చే 96 రకాల చమురును దాదాపు 40 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర శుద్ధి చేస్తోంది. ఇక ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 85 వేల కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వ ఆమోదం లభించింది. 34 వేల ఉద్యోగాలు కల్పించే 10 భారీ పరిశ్రమలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి తొలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్న ఈ భేటిలో ఈ అనుమతులు, భూములు ఇచ్చేందుకు నిర్ణయించారు.

## విక్రాంత్‌రెడ్డి బెయిల్ కేసు : కెవి రావు ఇంప్లీడ్‌కు హైకోర్టు అనుమతి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్‌లోని వాటాల బదిలీ వ్యవహారంలో సిఐడి కేసులో ముందస్తు బెయిల్ కోసం విక్రాంత్‌రెడ్డి వేసిన పిటిషన్‌లో తనను ప్రతివాదిగా చేర్చుకోవాలని కోరుతూ ఫిర్యాదుదారుడు కెవి రావు వేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. విక్రాంత్‌రెడ్డిపై తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అప్పటివరకు పొడిగించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. డీప్ వాటర్ పోర్ట్, సెజ్‌ల వాటాలను బలవంతంగా అరబిందోకు బదలాయించారన్న కేవీరావు ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 608004
2nd Prize Rs.7000/- 13299
3rd Prize Rs.3500/-
01698 04764 04850 29691 45457
74281 79120 87427 94335 96744
4th Prize Rs.200/-
0575 1220 3468 3580 5624
7681 8120 8673 8946 9961
5th Prize Rs.100/-
1764 4521 4903 5625 6316
6494 6533 8312 8371 9153
6th Prize Rs.50/-
0174 1994 3720 5871 7124 8633
0199 2014 3785 6056 7341 8693
0457 2017 3811 6145 7404 8695
0532 2204 3857 6170 7470 8860
0543 2220 3880 6247 7936 8861
0734 2404 4116 6267 8051 8938
0909 2478 4170 6320 8080 9040
1025 2487 4257 6331 8098 9223
1034 2626 4280 6355 8104 9519
1076 2644 4444 6568 8275 9611
1148 2973 4780 6668 8292 9687
1320 3068 4865 6800 8435 9707
1644 3150 4892 6813 8556 9861
1684 3371 5316 6943 8559 9899
1760 3404 5554 6952 8578 9949
1816 3443 5628 7041 8590
1857 3619 5693 7065 8603

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 666370
2nd Prize Rs.7000/- 31080
3rd Prize Rs.3500/-
02482 12785 31225 33821 47879
66012 78550 83474 86037 92224
4th Prize Rs.200/-
0842 0950 2989 4720 4841
5096 5741 6048 8228 8399
5th Prize Rs.100/-
0731 1714 2039 2058 2823
5933 6510 6857 8056 9395
6th Prize Rs.50/-
0001 1385 2960 5198 6535 8457
0049 1528 3008 5207 6561 8471
0131 1619 3212 5277 6809 8627
0162 1717 3470 5287 6841 8743
0270 1762 3641 5304 6885 9030
0337 2052 3725 5413 7298 9055
0607 2100 4238 5434 7353 9171
0615 2169 4303 5837 7503 9359
0671 2271 4493 5861 7651 9360
0690 2319 4548 6039 7821 9429
0697 2357 4701 6076 7876 9511
0809 2570 4716 6275 7877 9538
0944 2597 4742 6303 8061 9855
0985 2685 4814 6434 8168 9902
1016 2722 5007 6451 8180 9978
1029 2774 5019 6501 8365
1086 2925 5134 6531 8405

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 542368
2nd Prize Rs.7000/- 46186
3rd Prize Rs.3500/-
10995 11550 20853 34258 34412
54066 58111 84884 93712 99772
4th Prize Rs.200/-
2402 3791 4379 6107 6208
6577 7927 7958 8413 9004
5th Prize Rs.100/-
0312 0376 2162 2225 6821
7865 8040 8274 9596 9756
6th Prize Rs.50/-
0035 1605 3537 5218 6516 8153
0194 1628 3553 5277 6534 8172
0382 1630 3668 5415 6611 8646
0440 1788 3695 5493 6753 8670
0502 1918 3708 5530 6852 8850
0678 1960 3854 5642 7248 8907
0923 2003 3904 6012 7279 9215
0983 2086 3961 6132 7319 9272
1016 2310 4028 6216 7355 9457
1116 2596 4086 6223 7457 9498
1124 2657 4335 6224 7582 9524
1168 2750 4359 6257 7769 9818
1203 2834 4742 6311 7826 9829
1232 3378 4798 6334 7827 9848
1253 3380 4953 6361 7860 9861
1278 3451 4954 6393 8022
1593 3453 5056 6420 8087

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 261849
2nd Prize Rs.7000/- 18042
3rd Prize Rs.3500/-
02120 04668 24135 30212 34981
36873 75015 79137 85695 98984
4th Prize Rs.200/-
1468 1677 1894 3289 4935
6136 7215 7611 8285 8725
5th Prize Rs.100/-
0153 0416 0719 1446 3892
5837 6171 7774 9200 9565
6th Prize Rs.50/-
0022 1651 2970 5229 6846 8304
0063 1664 3044 5414 6922 8391
0073 1719 3057 5421 6976 8423
0123 1744 3330 5561 7053 8467
0181 1988 3524 5563 7082 8506
0721 2234 3638 5701 7263 8546
0869 2329 3801 5730 7437 8671
1240 2364 3873 5742 7461 8800
1243 2436 3900 5983 7476 9062
1260 2499 3946 6266 7499 9109
1282 2514 4025 6346 7633 9113
1386 2777 4209 6359 7733 9328
1429 2829 4452 6379 7746 9657
1444 2832 4762 6585 7777 9687
1458 2840 4853 6612 7906 9704
1507 2871 4927 6716 8019
1569 2935 5010 6750 8067

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 482590
2nd Prize Rs.7000/- 81788
3rd Prize Rs.3500/-
05878 21357 37278 39439 40235
51778 59705 67862 79894 92114
4th Prize Rs.200/-
1202 1700 2261 2434 4383
5243 6017 6287 6475 8426
5th Prize Rs.100/-
2921 3984 4753 4815 5302
5558 6625 7604 8003 9570
6th Prize Rs.50/-
0049 1535 4105 5627 7063 8586
0101 1764 4191 5727 7122 8669
0115 1854 4304 5757 7187 8722
0130 2200 4366 5851 7197 8730
0138 2230 4374 5928 7250 8751
0271 2274 4444 5966 7341 8881
0294 2490 4518 5967 7774 8958
0339 2536 4599 5987 7807 8967
0618 2548 4664 6036 7861 9075
0701 2826 4693 6239 7946 9100
0863 3013 4701 6295 8122 9230
1102 3024 4722 6365 8135 9268
1159 3426 4761 6425 8204 9341
1335 3462 5096 6489 8248 9518
1383 3481 5168 6808 8298 9687
1390 3705 5254 6989 8311
1505 3872 5347 7020 8348

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 718156
2nd Prize Rs.7000/- 61339
3rd Prize Rs.3500/-
01635 02149 30983 50921 51836
63489 64085 69193 71383 94785
4th Prize Rs.200/-
0098 1018 1353 1588 2725
5038 5802 6287 7453 8398
5th Prize Rs.100/-
0163 0685 2265 2808 4025
4329 4358 5155 9623 9993
6th Prize Rs.50/-
0114 1738 3066 4210 6381 8441
0122 1894 3189 4343 6459 8662
0256 2002 3245 4551 6648 8893
0327 2074 3255 4705 6880 8988
0329 2085 3262 4975 7293 9208
0330 2112 3308 5062 7519 9277
0399 2133 3419 5136 7522 9298
0717 2242 3470 5270 7830 9353
0811 2246 3504 5394 7881 9390
1092 2391 3511 5412 7908 9394
1125 2399 3515 5704 7954 9424
1135 2508 3587 5791 7979 9594
1187 2515 3637 6050 8113 9620
1221 2581 3666 6136 8186 9714
1252 2637 3739 6196 8226 9770
1322 2910 3751 6301 8404
1651 2941 4063 6352 8434

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 176678
2nd Prize Rs.7000/- 76377
3rd Prize Rs.3500/-
30088 34737 42652 50653 56997
70376 87519 95102 95441 99048
4th Prize Rs.200/-
0378 1603 4245 4328 4433
6273 6656 6706 6809 7073
5th Prize Rs.100/-
1285 1346 1556 3944 4337
4454 4901 8518 8580 9902
6th Prize Rs.50/-
0022 2046 4076 6004 7093 8571
0241 2068 4499 6099 7156 8594
0300 2173 4769 6118 7201 8630
0443 2424 4924 6138 7240 8802
0527 2523 4982 6229 7354 8949
0635 2553 5028 6347 7404 9077
0679 2638 5071 6422 7555 9234
0696 2795 5529 6488 7580 9301
0830 3325 5553 6565 7582 9501
1006 3510 5584 6581 7619 9530
1068 3540 5609 6587 7641 9762
1136 3553 5624 6851 7792 9872
1229 3574 5648 6866 7944 9911
1279 3597 5670 6883 8121 9980
1596 3782 5707 6906 8144 9982
1917 3940 5748 6961 8172
1996 4016 5954 7059 8258

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 539274
2nd Prize Rs.7000/- 55861
3rd Prize Rs.3500/-
24927 29188 44295 45909 47541
51311 54939 62132 85039 85589
4th Prize Rs.200/-
0243 2442 3800 4716 7228
7488 7716 9324 9565 9609
5th Prize Rs.100/-
1620 2772 3385 4217 5000
5253 5879 6404 7640 8358
6th Prize Rs.50/-
0196 1923 3346 4764 6858 8342
0350 1980 3624 4931 6906 8363
0378 2019 3720 5200 7028 8443
0492 2114 3781 5272 7209 8602
0683 2227 3979 5314 7225 8872
0693 2435 4224 5350 7436 8879
0734 2659 4259 5518 7559 8906
0805 2817 4286 5541 7582 9098
1091 2914 4287 5714 7931 9099
1129 2939 4344 5813 7932 9215
1304 3027 4438 5825 8087 9425
1382 3112 4441 5941 8112 9474
1557 3116 4454 6116 8157 9483
1591 3138 4460 6281 8174 9889
1711 3148 4472 6333 8179 9984
1801 3197 4509 6406 8187
1840 3266 4622 6602 8321

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 324152
2nd Prize Rs.7000/- 72291
3rd Prize Rs.3500/-
16146 34569 36432 44703 58381
68484 78507 85349 91897 97398
4th Prize Rs.200/-
1564 2454 4204 5657 5774
6591 7967 8773 9287 9541
5th Prize Rs.100/-
0650 1501 1749 2784 4606
5634 6417 7594 8147 8194
6th Prize Rs.50/-
0110 1420 3015 4531 6436 8650
0123 1597 3228 4578 6504 8699
0133 1619 3387 4586 6732 8874
0278 1791 3428 4615 6766 9139
0399 1862 3432 4652 6805 9192
0416 1882 3571 4761 6885 9265
0521 2194 3675 4889 6967 9267
0713 2211 3743 4951 6999 9495
0862 2317 3897 5017 7085 9505
1007 2339 4089 5040 7221 9518
1023 2367 4210 5054 7747 9542
1053 2449 4282 5541 7820 9563
1057 2460 4346 5596 8148 9568
1288 2552 4359 5902 8274 9613
1341 2865 4375 5939 8504 9707
1344 2883 4475 6120 8541
1415 2924 4524 6128 8584

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 835540
2nd Prize Rs.7000/- 54906
3rd Prize Rs.3500/-
11483 12858 20552 20635 24696
50790 62747 66079 66312 88668
4th Prize Rs.200/-
1525 1795 4504 5435 5537
5556 5869 6094 6143 7808
5th Prize Rs.100/-
1567 2786 3807 4790 5086
7768 7902 7917 8065 9364
6th Prize Rs.50/-
0154 1870 3099 4231 6238 8476
0306 1906 3108 4235 6321 8499
0311 2043 3125 4561 6422 8501
0397 2253 3147 4685 6425 8562
0574 2256 3244 4830 6753 8582
0742 2348 3377 4984 6874 8721
0771 2518 3414 5006 6910 8808
0906 2545 3500 5010 7046 9149
0920 2639 3520 5039 7098 9407
0985 2746 3774 5057 7105 9599
0987 2748 3850 5179 7141 9609
1111 2770 3856 5409 7308 9657
1162 2777 3965 5525 7550 9671
1169 3046 4110 5684 8059 9880
1240 3056 4153 5844 8149 9913
1530 3065 4218 5886 8192
1657 3090 4227 6035 8421

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 735933
2nd Prize Rs.7000/- 57293
3rd Prize Rs.3500/-
13304 13833 24553 35495 46537
57540 68624 79320 81210 92609
4th Prize Rs.200/-
0026 2375 2540 2843 2962
3568 5246 7575 7895 9174
5th Prize Rs.100/-
1705 2497 3165 4843 5104
5713 6177 6199 7782 9456
6th Prize Rs.50/-
0210 1879 3826 5183 6708 8914
0367 2073 3860 5668 6771 8951
0499 2164 4100 5751 6791 8971
0625 2181 4200 5804 6870 8976
0707 2237 4274 6051 7315 9002
0774 2313 4309 6078 7372 9104
0775 2426 4332 6109 7436 9232
0794 2550 4349 6110 7490 9335
0953 2676 4364 6130 7711 9528
1076 2684 4384 6133 7736 9550
1126 2702 4415 6175 7852 9653
1335 2901 4476 6252 8308 9698
1422 3255 4564 6398 8343 9724
1721 3276 4719 6443 8404 9948
1753 3287 4731 6535 8405 9957
1776 3640 4862 6587 8686
1803 3777 5140 6655 8840

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 434712
2nd Prize Rs.7000/- 67801
3rd Prize Rs.3500/-
12516 23587 34551 45332 56561
67524 78274 78748 89409 91646
4th Prize Rs.200/-
1510 1595 4055 4492 4627
4731 6924 7964 8464 9558
5th Prize Rs.100/-
1246 2485 2868 3324 3370
3661 6305 7593 7647 8284
6th Prize Rs.50/-
0192 1896 3493 5025 6840 8631
0435 2048 3718 5030 6959 8863
0463 2078 3877 5038 7160 8878
0504 2320 3879 5061 7209 8997
0527 2380 3976 5137 7618 9018
0535 2443 4358 5161 7680 9020
0563 2449 4361 5430 7748 9079
0787 2465 4422 5481 7779 9191
0832 2744 4494 5522 7967 9296
0852 2804 4560 5687 8093 9404
1145 2927 4611 5743 8120 9449
1168 3211 4650 5763 8122 9661
1271 3212 4775 5795 8392 9685
1279 3258 4785 5861 8428 9895
1360 3297 4851 6013 8489 9963
1564 3348 4867 6091 8563
1781 3405 4979 6747 8612



బుధవారం విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆనంద్, మరో తొమ్మిది మంది డైరెక్టర్లు బిజెపి రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిన దృశ్యం

# బిజెపిలోకి విశాఖ డెయిరి చైర్మన్ ఆడారి ఆనంద్

**విశాఖపట్నం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** విశాఖ డెయిరీ అధినేత ఆడారి ఆనంద్ బీజేపీలో చేరారు . రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి పురందేశ్వరి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆడారితోపాటు విశాఖ డెయిరికి చెందిన తొమ్మిదిమంది డైరెక్టర్లు, యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పి.రమణి కుమారి బిజెపిలో చేరారు. ఆడారి ఆనంద్‌కు రమణి కుమారి స్వయానా సోదరి. బిజెపిలో చేరిన విశాఖ డెయిరీ డైరెక్టర్లలో శరగడం వరాహ వెంకట శంకర్రావు, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య ,దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజకుమారి, రెడ్డి రామకృష్ణ, సుందరపు ఈశ్వర్, పరదేశి గంగాధర్ ఉన్నారు. వీరంతా ఉత్తరాంధ్రలో మంచి పట్టున్న నాయకులే. ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బిజెపిలో చేరామని, దేశం రాష్ట్రం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు ఆడారి ఆనంద్ కుమార్. మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం త్రశుద్ధితో పని చేస్తానని చెప్పారు. తనకు సహకరించిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీ సిఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, బిజెపి విశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు . రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సేవా తత్పరులైన ఆడారి తులసీరావు కుటుంబం రాక పార్టీకి కొండంత అండన్నారు పురందేశ్వరి.

# తీవ్ర అల్పపీడనం

>> ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని వెల్లడించింది. బుధవారం మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసింది. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. శనివారం తర్వాత రాష్ట్రంలో వర్షాలు తగ్గుతాయి. అల్లూరి సీతారామరాజు, విజయనగరం, కృష్ణా, బాపట్ల, ఏలూరు, తూర్పుగోదావరి, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. చలిగాలులు వీచాయి. అల్పపీడనం తీరానికి సమీపంలో కేంద్రీకృతమై ఉండడంతో తీరప్రాంత జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. కళింగపట్నం, విశాఖపట్నం, తుని, కాకినాడ, మచిలీపట్నం, నందిగామ, గన్నవరం, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు, తిరుపతి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 3 నుంచి 7 డిగ్రీల మేర తగ్గాయి. రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. బుధవారం పలు జిల్లాల్లో ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావారణ శాఖ పేర్కొంది. దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరం వద్ద, పశ్చిమ మధ్య అల్పపీడన ప్రభావం కొనసాగుతోందని వివరించింది.

## వారం - వర్జ్యం

తేది : 26-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.12.44
స్వాతి సా.6.09
వర్జ్యం : రా.12.17-2.02
దు.ఉ.10.25-11.09, 2) మ.2.51-3.35
శుభసమయం : ఉ.8.00-8.40
సా.3.15-4.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం** : మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. మీ నైపుణ్యం వెలుగులోకి వస్తుంది.

**వృషభం**:బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. భూములు, స్థలాలు కొనుగోలు.

**మిథునం**:జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం** : ఉన్నత పదవుల్లో ఉన్నవారిని కలుసుకొని ముఖ్యమైన విషయాలపై చర్చిస్తారు.

**సింహం**: ఆస్తివివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ప్రయాణాలు.

**కన్య** : దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల** : దూరపు బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. పనులు సకాలంలో పూర్తి అవుతాయి.

**వృశ్చికం**: సన్నిహితుల నుండి సహాయసహకారాలు అందిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది.

**ధనుస్సు**: జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు.

**మకరం**: రాజకీయ, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వ్యాపారంలో లాభాలు.

**కుంభం**: శత్రువులు సైతం మిత్రులుగా మారి సహాయ సహకారాలు అందిస్తారు.

**మీనం** : స్పష్టమైన విధానాలను అవలంభిస్తారు. పోటీతత్వాన్ని పెంచుకుంటారు. వస్తుసేకరణ.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




## క్రైస్తవులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదిక ద్వారాను,జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటన లోను పవన్ మానవీయతలోని ఔన్నత్యాన్ని తన జీవితం ద్వారా తెలిపిన త్యాగధనుడు ఏసు ప్రభుత్వవన్నారు.ప్రేమ, సద్భావన, శాంతి అనేవి క్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలని గుర్తుచేశారు. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి మనిషి తన పొరుగువారిని ప్రేమిస్తే సమస్యలు తలెత్తవన్నారు.ఓర్పు సహనంతో ఆలోచిస్తే ఇబ్బందులే ఉండవన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు.

### ఎన్‌హెచ్ సమస్యల పరిష్కారంలో

# దేశానికే రాష్ట్రం ఆదర్శం

## ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: మన రాష్ట్రంలోని జాతీయ రహదారుల ప్రాజెక్టులో అవాంతరాలు తొలగించడంలో మంచి ఫలితాలను ఇస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రోడ్ల నిర్వహణ,ఇతరంశాల్లో పనులు వేగంగా జరిగేలా చూసేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని"ఎక్స్" వేదికగా తెలిపారు.ఈ టాస్క్‌పోర్సు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించడంతో ఆశించిన ఫలితాలు ఇస్తోందని వివిధ శాఖల అధికారులు సమావేశమై సమస్యల పరిష్కారానికి తగిన నిర్ణయాలు తీసుకోవడం, గడువు పెట్టుకొని చర్యలు తీసుకుంటూ ఉండటంతో పనులు పరుగులు పెడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి సీఎం చంద్రబాబు వీటిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధానంగా భూసేకరణలోనూ, అటవీ అనుమతుల్లోపూ ఇంకా వివిధ శాఖలు అనుమతులివ్వడంలో జాప్యమవుతోందని అధికారులు అక్టోబరు 24న జరిగిన సమావేశంలో సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వివిధ శాఖలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఛైర్మన్‌గా, రెవెన్యూ ఆర్‌అండ్‌బీ, అటవీ, విద్యుత్ జలవనరులు, గనులు , గ్రామీణ నీటి సరఫరా ఎన్‌హెచ్‌ఏఐ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ రైల్వే అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తూ గత నెల 29న ఉత్తర్వు వెలువడింది. అప్పటి నుంచి 15 రోజులకు ఓసారి ఈ కమిటీ సమావేశమవుతోంది. రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ మోర్త్ పరిధిలో కలిపి రూ.80209 కోట్ల మేర 141 ప్యాకేజీల్లో పనులు మంజూరయ్యాయి. వీటిలో రూ.58310 కోట్లతో పనులు జరుగుతుండగా టెండర్ల దశలో రూ.13 వేల కోట్లవ్యయంతో చేపట్టిన పనులు , గుత్తేదారులకు అప్పగించే దశలో రూ.7535 కోట్ల విలువగల పనులు ఉన్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో ఎన్‌హెచ్ పనులు వేగవంతమయ్యాయి. 76 ప్యాకేజీల్లో భూసేకరణ సమస్యలు 23 ప్యాకేజీలో అటవీ అనుమతుల సంఖ్య , 2 ప్యాకేజీల్లో టాల్‌ప్లాజాల ఏర్పాటు విషయంలో స్థానికంగా లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.

ఈ నెలాఖరుకు 60 శాతం భూసేకరణ సమస్యలు, జనవరి ఆఖరుకు నూరుశాతం పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. అటవీశాఖ అనుమతులకు సంబంధించి జనవరి 15 నాటికి 70 శాతం, ఫిబ్రవరి 15కు నూరుశాతం ఆమోదం పొందాలని కమిటీ నిర్ణయించింది.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో టోకెన్లు

### - తిరుపతిలో 9 ప్రాంతాల్లో జారీకి ఏర్పాట్లు




**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆలయంలో రానున్న జనవరి 10 వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంత ద్వార దర్శనాలకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి టిటిడి చర్యలు తీసుకుంది. పదిరోజులపాటు కల్పించే వైకుంఠద్వార దర్శనాలకు తిరుపతిలోని 9ప్రాంతాల్లో 87కౌంటర్లు ఏర్పాటుచేస్తున్నారు. జనవరి 9వతేదీ ఉదయం 5గంటల నుండి ఈ టోకెన్లు జారీ ప్రక్రియ వైకుంఠ ఏకాదశి జనవరి 10, ద్వాదశి జనవరి 11, 12వ తేదీలకు సంబంధించి 1.20లక్షల టోకెన్లు జారీచేస్తారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేయనున్న టోకెన్ కౌంటర్లను, అక్కడ ఏర్పాట్లు, సౌకర్యాలను టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జెఇఒలు గౌతమి, వీం బ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరాచారితో కలసి పరిశీలించారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారీకేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. వేచివుండే చోట్ల తాగునీరు. మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పిస్తున్నారు. టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు తమకు కేటాయించిన రోజు, ఆ సమయానికి తిరుమలకు చేరుకోవాలి.

తొలుత 10,11,12 తేదీలకు కలిపి ఒకేరోజు జారీచేస్తారు. ఆ తరువాత ఏ రోజుకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనాలను ముందురోజు జారీచేసేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి నిర్ణయించారు.దీనివల్ల తిరుమలలో భక్తుల రద్దీని నియంత్రించే వీలుకలుగుతుంది. భక్తులు తమ ఆధార్‌కార్డు చూపించి టోకెన్లు పొందే భక్తులకు ఈ సారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీచేస్తారు. టోకెన్లులేని భక్తులకు జనవరిలో 10రోజులపాటు శ్రీవారి దర్శనం ఉండదు. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవు.

## పదిరోజులు సిఫార్సులకు చెక్!

### - సామాన్య భక్తులకే వైకుంఠద్వారం

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. తిరుమల ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో ఇప్పటికే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 1.40లక్షలు ,శ్రీవాణి రోజుకు వెయ్యిటిక్కెట్లు లెక్కన 10వేలు విడుదల చేశారు. ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమలలో విడుదల చేయనున్నారు.

వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 40వేల లెక్కన 4లక్షలు విడుదల చేయనున్నారు.

జనవరి 10నుండి 19వరకు తిరుమలేశుని ఆలయం లో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాం గులు, వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేశారు. ఆ పదిరోజులు ఎలాంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. అన్ని ఆర్జితసేవలు రద్దుచేశారు.

## నిబంధనలతో మాజీమంత్రి రోజా నో కామెంట్స్

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని నిబంధనలతో మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఎక్కడా చిన్నపాటి కామెంట్స్ చేయలేదు. ఆమె బుధవారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమె భక్తులను, తనను పలకరించిన అభిమానులకు చిరుదరహాసంతో నవ్వుతూ ముందుకు కదిలారు. మీడియాతో కూడా ఆమె ఎలాంటి పలకరింపులు లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

# ఏసు ప్రేమను అందరికి పంచుదాం

### - పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు.మంగళవారం రాత్రి నుంచి ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. ప్రార్థనామందిరాల్లోను, చర్చిల్లోను విశేషంగా ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిట లాడింది. ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరగుతోంది. చర్చికి అలంకరణను చిన్నారులు కళ్లుమిరుమిట్లుగొలిపేలా చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షించారు. ఇక్కడి ఫాస్టర్ ఆద్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాల నుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉప్న చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనల్ని ఫాస్టర్,కమిటి సారథ్యంలో నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రార్థనా మందిరాల్లో క్రిస్‌మస్ స్టార్‌ను ఏర్పాటుచేశారు. అంతేకాకుండా చర్చిల్లో క్రిస్‌మస్ చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో చిన్నారుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రార్థనాలయాలతో పాటు లూథరన్ చర్చి కమిటి అడ్‌హాక్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు జరిపారు.అంతేకాకుండా కాసాగార్డెన్ నుంచి చర్చివరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. శ్రీకాళహస్తి సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి పక్కనే గల చర్చిల్లోనూ, చెంచులక్ష్మీకాలనీలోని చర్చిలో, విశాలాక్షినగర్‌లో వెలసిన చర్చి, బహదూర్‌పేట చర్చి, ఎంఎంవాడల్లో ఉన్న చర్చిల్లో పలువురు ప్రార్థనలు జరిపారు.



పునీతశౌరీ చర్చిల్లో బాల ఏసు జననం రూపొందించిన దృశ్యం

## క్రీస్తు సందేశం అందరికీ ఆచరణీయం

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### రాజ్‌భవన్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రాంతంలో స్వాంతన క్రీస్తు జనన సందేశమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఆ మహాపురుషుని జీవితం తరతరాలకు నిత్య నూతనంగా ఉంటుందన్నారు.నిన్ను ప్రేమించినట్లే నీ పొరుగువానిని ప్రేమించు అన్న క్రీస్తు సందేశం ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రైస్తవులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే పండుగ క్రిస్మస్ ప్రేమ,క్షమాగుణం, కరుణ, ఏసు బోధనలతో క్రైస్తవుల పండుగ జరుపుకొంటారని అన్నారు. రాజ్‌భవన్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ క్రైస్తవ మతాన్ని అనుసరించే వారందరికీ అత్యంత ప్రాముఖ్యం కలిగిన పండుగ క్రిస్మస్ . అందరినీ కలిపి బంధాలను బలోపేతం చేస్తుంది. ఏసుక్రీస్తులో ఉన్న ప్రేమ , సంతోషానికి కృతజ్ఞత తెలిపే అవకాశాన్ని ఇస్తుంది అని అన్నారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కార్యక్రమంలో బిషప్ చాప్లిన్ రెవరెండ్‌లు ఐ.కరుణానిధి, డాక్టర్ టి.జార్జ్ కార్నెలియస్ డాక్టర్ బి.ఎబనేజర్ డివిజనల్ కమాండర్ మేజర్ పాల్ తుమాటి, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ పాల్గొన్నారు.



## సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారుల ప్రతిభ

### - అభినందనలు తెలిపిన శాప్ ఛైర్మన్ రవినాయుడు




సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కన్నబర్చిన క్రీడాకారులు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:**జాతీయస్థాయి ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ జమ్మూలో జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్‌జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో బాలికల జట్టు, మూడవ స్థానంలో బాలుర జట్టు విజయం సాధించడం పట్ల శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గారు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర ఖ్యాతిని పెంచడం సంతోషదాయకమని హర్షించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి, శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి చర్యలు

### - సహకార రంగ అభివృద్ధికి ప్రణాళిక, సహకారంతో సంవృద్ధి

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



ఉత్తమ పాడి రైతులకు, పాల సంఘాలకు, మత్స్యకార సంఘాలకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న మంత్రి

**విజయవాడ.డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 10,212 నూతన బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు మరియు మత్స్యకార సహకార సంఘాలను 2023 నుండి రిజిస్టర్ అయ్యి నడపబడుతున్నందున ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించారు. బుధవారం తాడేపల్లి పంచాయతీరాజ్ కార్యాలయంలో జరిగిన "సహకారంతోసంవృద్ధి కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే కార్యక్రమానికి కేంద్ర సహకార శాఖామాత్యులు ఢిల్లిలో అధ్యక్షత వహించిన కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో తాడేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి సహకార వ్యవస్థతో బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 932 మహిళా డేయిరీ సహకార సంఘాలు నడపబడుతున్నాయని, వీటి ద్వారా రోజుకు ప్రస్తుతం 1,60,000 లీటర్ల పాలు సేకరించి డెయిరి ఏజెన్సీలకు సరఫరా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా 45,000 కుటుంబాలకు లబ్ధి చేకురుతోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి, సహకార వ్యవస్థ ద్వారా కొత్తగా ఏర్పడిన సొసైటీలకు మద్దతుగా లాభదాయకమైన ధరను పొందడానికి పాల పరీక్ష యంత్రాలు మరియు శీతలీకరణ సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. అదే విధంగా సొసైటీల సభ్యులను సహకార సూత్రాలు మరియు ఆచరణీయ మార్గాల్లో పాల వ్యాపారం నిర్వహణపై శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పశుగ్రాసం పెంపకం దారులు మరియు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు రాష్ట్రంలో ఫాదర్ ప్లస్ నీశివీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సహకార సంఘాలకు నగదు ఉపసంహరణ పరిమితిని సంవత్సరానికి ..1 కోటి నుండి ..3 కోట్లకు పెంచామన్నారు. దేశ వ్యాప్తంగా పాల సేకరణలో 4వ స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## రైల్వేలో క్రిస్మస్ వేడుకలు



ఆర్‌సిఎం చర్చిలో కేక్‌కట్ చేసిన జీసస్ జన్మదిన ప్యారిష్ ప్రతాపరెడ్డి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 25,ప్రభాతవార్త** క్రైస్తవుల ఆరాధ్య దైవమైన జీసస్ జన్మదిన వేడుకలకు చిహ్నమైన క్రిస్మస్ పండుగను గుంతకల్లు రైల్వేలో ఆనందోత్సాహాల మద్య ఘనంగా జరుపుకున్నారు. రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అత్యంత పురాతనమైన ఆర్‌సిఎం క్యాథలిక్ చర్చిలో ప్యారిష్ ప్రతాపరెడ్డి,సిఎస్ఐ,సెయింట్ ఆండ్రూస్ ఎస్‌పిజి,గోస్పెల్ క్రిస్టియన్ అసెంబ్లీ హాల్,గుడ్ షెపర్డ్,బిషిబా తదితర చర్చిలలో మంగళవారం రాత్రి 11గంటల నుంచి ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి వరకు కొనసాగాయి. భారీ సంఖ్యలో తరలివచ్చిన క్రిస్టియన్‌లతో చర్చిలు కిక్కిరిసిపోయినాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదినాన్ని గురించి వివరిస్తూ ఏసుక్రీస్తు జన్మదినం సర్వమానవాళికి, యావత్ ప్రపంచానికి పర్వదినమన్నారు. సాటి మానవుల పట్ల ప్రేమానురాగాలు, దయ,జాలీ, కరుణ కలిగి ఉండాలని పేర్కొంటూ యావత్ ప్రపంచ శాంతిని కాంక్షించిన గొప్ప దైవ దూత జీసస్ అని వివరించారు. కుల,మతాలకు అతీతంగా హిందూ,ముస్లిం,క్రైస్తవులు ఒకరి నొకరు పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

### 28, 29 తేదీల్లో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు



**విజయవాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు భాషకు వెలుగు సోగసులు అద్దడమే లక్ష్యంగా ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలను నిర్వహించనున్నట్టు మాజీ ఉపసభాపతి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. తెలుగును వ్యవహారికగా విస్తృతం చేయాల్సిన పరిణయాల నడుమ ఈ సభలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రీయంగాను, జాతీయ,అంతర్జాతీయంగాను భారీగా ప్రతినిధులు ఈ సభలకు హాజరవుతారని తెలిపారు.యువ రచయిత(త్రు)లను ప్రోత్సహించే దిశలో కవి సమ్మేళనాలు ఉంటాయని తెలిపారు.నిత్యజీవితంలో తెలుగు వినియోగానికి సంబంధించి అన్నిరంగాల వారిని సభలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో ఆరో మహాసభలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రసార,ప్రచురణ మాధ్యమాలకు మహాసభల గౌరవాధ్యక్షుడు. శాసనసభ్యుడు బుద్ధప్రసాద్ వివరాలను వెల్లగించారు. ఏ మాతృభాష అయినా మృత భాష(?) కాకుండా ఉండాలంటే నేటి తరంపైనే ఆధారపడి ఉందన్నారు. అందుకే యువతకు ఈ సభల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ కూడా చాలా కీలకమనే అంశాన్ని సభల ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండు రోజులు జరిగే మహాసభల సభా ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు, కార్యక్రమాలు జరిగే ప్రధాన వేదికకు ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావు పేరు పెడుతున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు. తెలుగు రాష్ట్రం భాష కోసం జీవితాంతం కృషి చేసిన ఈ ఇద్దరు మహనీయులను స్వరించుకునేందుకు ఇదో గొప్ప అవకాశమన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరో మహాసభలను డిసెంబర్ 28న సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ప్రారంభిస్తారని బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ,శైలజా కిరణ్ తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరువుతున్నట్లు వెల్లడించారు.


భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూదుము)

**R.P. No. 29 of 2020 in OA No. 547 of 2019**

(1) కెనరా బ్యాంక్, వేణుగోపాల్‌నగర్ బ్రాంచ్, గుంటూరు వర్సెస్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరులు మధ్యనున్న ఓ.ఎ. నెం.547/2019నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 04.11.2020 తేదిన జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.53,85,679.97/- (అక్షరాల యాభై మూడు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి. నెం.29/2020 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీమతి తూనుగుంట్ల రామసీత, డి.నెం 16-04-47 3/1, యాదవ వీధి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా-522001.

(CD-2) శ్రీమతి తూనుగుంట్ల రామసీత, భర్త: శ్రీ టి. శ్రీనివాసరావు, డి.నెం 16-04-47 3/1, యాదవ వీధి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా-522001.

(CD-3) శ్రీ తూనుగుంట్ల శ్రీనివాసరావు, తండ్రి: టి. సుబ్రహ్మణ్యం, డి.నెం 16-04-47 3/1, యాదవ వీధి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా-522001.

(3) తేది 17.12.2024 నాటికి బకాయి రూ. 1,50,93,699.58/- (తేది 17.12.2024 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

**బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 30.01.2025, సా॥ 4 గం.ల వరకు     వేలం తేది: 01.02.2025**

| షెడ్యూలు | స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూలు ఆస్తి "బి" | 205 చ॥గ॥ లేదా 171.40 చ॥మీ॥ విస్తీర్ణంలోని ఖాళీ ప్లాట్ లేఅవుట్ ప్లాన్ కింద | రూ. 26,74,800 | రూ. 2,67,480/- | రూ. 10,000/- | ఉ॥11.00 - మ॥ 12.00 గం.ల వరకు |

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, వేణుగోపాల్‌నగర్ బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0002642 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 31.01.2025 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ బయ్యా వెంకటేశ్వరరావు, సీయనియర్ మేనేజర్ (మొబైల్ నెం.8331015718), ఇ-మెయిల్ ఐడి: cb2642@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

**షెడ్యూలు ఆస్తి వివరములు**

షెడ్యూల్-బి ఆస్తి: (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6313/2013 తేది. 04.12.2013 ప్రకారం 3వ డిఫెండెంట్ అయిన శ్రీ తూనుగుంట్ల శ్రీనివాసరావు పేరున గల ఆస్తి) గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, అగతవరప్పాడు గ్రామ పంచాయితీ మరియు గ్రామం, పెదకాకాని, లే-అవుట్ ప్లాన్ ప్రకారం డెవలప్ చేసిన మొత్తం ఎ. 1.53 సెంట్లులో ప్లాటు నెం. 9, డోర్ నెం. 82/బి1 కలిగిన 205 చ॥గ॥ లేదా 171.40 చ॥మీ॥ ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: బుష్ హద్దు - 55 అ॥, దక్షిణం: డి.నెం. 82/బి1 హద్దు భూమి - 32 అ॥, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు హద్దు - 30 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం. 10 హద్దు - 55 అ॥.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.11-12-2024 న జారీచేయడమైనది)

సం/- (అవసరాల అనీల్), రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

వార్త

పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.

-తిరుక్కురళ్

# విద్యాదీపానికి డి'టెన్షన్'

నాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లున్న ప్రాథమిక విద్యా విధానానికి సంస్కరించడానికి కేంద్రం నడుం కట్టింది. పాఠశాల విద్యా విధానాన్ని మార్చాలని 2019లోనే భావించినా యిన్నాళ్లకు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపింది. డిటెన్షన్ విషయంలో ఒక స్థిర నిర్ణయానికి రావడానికి ఇన్నాళ్లు పట్టింది. దాదాపు నాలుగు దశాబ్దాలనాడే నో డిటెన్షన్ విధానం మొగ్గ తొడిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగానే ప్రాథమిక తరగతుల్లో నో డిటెన్షన్ విధానాన్ని అమలు చేశారు. ఆపై కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విధానం పట్ల సానుకూల వైఖరి అవలంబించింది. అప్పటి నుంచి నో డిటెన్షన్ విధానం రద్దు కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 5, 8 తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ విధానాన్ని కేంద్రం రద్దు చేయడం స్వాగతించదగినదే. ఈ రెండు తరగతుల్లో ఫైనల్ పరీక్షలో ఫెయిలైనప్పటికీ విద్యార్థులు తదుపరి తరగతుల్లో కొనసాగేందుకు ఇప్పటిదాకా వీలుండేది. ఇకపై 5వ తరగతిలో ఫెయిలైన విద్యార్థులకు ఫైనల్ పరీక్షా ఫలితాలు వెలువడిన రెండు నెలల్లోగా మళ్లీ పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించాలి. ఆ పరీక్షలోనూ ఫెయిలైతే వారు తిరిగి 5వ తరగతిలోనే కొనసాగాలి. 8వ తరగతి ఉత్తీర్ణత సాధించని వారికీ ఇదే పరిస్థితి. తొలిసారి పరీక్షలో ఉత్తీర్ణత కాలేని విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో ఆ క్లాస్ టీచర్, తల్లిదండ్రులు మార్గదర్శకత్వంలో పరీక్షలకు సమాయత్తం చేయాల్సి వస్తుంది. విద్యార్థి ఏ విషయంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించి, ఆయా అంశాల్లో ప్రతిభావంతునిగా చేసి ప్రోత్సహించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపై, టీచర్‌పై ఉంటుంది. ఇవే విషయాలను ఉటంకిస్తూ కేంద్రం గజెట్‌లో పేర్కొంది. అయితే, కొత్తగా చెప్పు కోదగిన విషయం ఎలిమెంటరీ విద్యను పూర్తిచేయకుండా ఏ ఒక్క విద్యార్థినీ ఆ స్కూల్ నుంచి తొలగించే ప్రసక్తే లేదని కూడా కేంద్రం స్పష్టం చేసింది. విద్యాహక్కు చట్టానికి 2019లో చేపట్టిన సవరణతో ఇప్పటికే 16 రాష్ట్రాలు, 2 రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు 5,8 తరగతులకు 'నో డిటెన్షన్ విధానం' రద్దు అమలులో ఉంది. విద్య రాష్ట్రాల పరిధిలోని అంశమైనందున, గజెట్‌ను అనుసరించి రాష్ట్రాలు ఈ విషయంలో తగు చర్యలు చేపట్టాయి. ప్రభుత్వ పాఠశాలలలోనో డిటెన్షన్ విధానం ఉండటం వలన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఎవరికీ ఉండేది కాదు దాంతో వారి విద్యా ప్రమాణాలు నాసిరకంగా ఉండేవి. ఆ ఆలోచనల పర్యవసానంగా చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డల్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్చేందుకే ఆసక్తి చూపేవారు. ఇదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఎంతో శ్రమకోర్చి విద్యార్థులను పాఠాలపై లగ్నం చేయించడం, అవసరమైతే భట్టీ పట్టించైనా పాఠ్యాంశాలపై పట్టు సాధించడానికి ఉపయోగపడేవి. ఏటాపరీక్షలు నిర్వహించడం విద్యార్థుల శక్తి యుక్తులను, చదువును అంచనావేయటం జరిగేది. అందువల్లనే ప్రైవేటు స్కూళ్లలో మంచి ఉత్తీర్ణత శాతం ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తీర్ణతా శాతం బాగా పడిపోయిన సందర్భాల్లో కూడా సర్కారుపరంగా తీసుకున్న జాగ్రత్తలు ఏవీ సఫలీకృతం కాలేదు. ఆ సందర్భంగా తాజాగా వెలువడిన నిర్ణయం పాఠశాల విద్యలో నాన్‌డిటెన్షన్ విధానం రద్దు లాభమా? నష్టమా? అన్న చర్చలకు దారితీసాయి. కొందరు ఈ విధానాన్ని స్వాగతిస్తుండగా, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ఈవిధానం తెలుగు రాష్ట్రాలలో ఎంత వరకు అమలవుతుందో? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాన్ డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేసి, డిటెన్షన్ విధానాన్ని 2018 లోనే కేంద్రం తీసుకొచ్చింది. కాగా ఈ ప్రతిపాదనను తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకించింది. తాజాగా కేంద్రం విధానపరమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటికీ కేంద్రం తీసుకొచ్చిన అనేక సంస్కరణలను తెలుగు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. కాగా ఈ తాజా నిర్ణయాన్ని ఏయే ప్రభుత్వాలు అమలు చేస్తాయి!?అన్నది సందేహాత్మకంగా మారింది. ఈ విధానాన్ని ప్రస్తుతం సైనికస్కూళ్లు, కేవీలు, జవహర్ నవోదయ వంటి కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అమలు చేస్తామని కేంద్రం ప్రకటించింది. ఆ తర్వాత రాష్ట్రాల్లోనూ ఈ విధానాన్ని అమలు చేసే యోచనలో కేంద్రముంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నాయి. పాఠశాలలలో అభ్యసన విధానాలు గందరగోళంలో ఉన్న సంక్షోభం నుంచి డిటెన్షన్ విముక్తి కలిగిస్తుందని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (నేపా) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పొడేపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. ఫెయిల్ అయితే మళ్లీ పరీక్షలకు సన్నద్ధం చేయవచ్చుని, అంతిమంగా విద్యార్థులకే లాభం జరుగుతుందని పేర్కొన్నారు. నో డిటెన్షన్ విధానం రద్దుతో డ్రాప్‌ఔట్స్ పెరుగుతాయని టీఎస్ యూజెఎఫ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని తిరస్కరించాలని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పట్టుపడుతున్నాయి. పాఠశాల విద్యలో 'నో డిటెన్షన్ విధానం' రద్దు నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచకూడదని ప్రాథమికంగా ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. ఇప్పటికిప్పుడు ఈ నిర్ణయాన్ని అమలుచేస్తే విద్యార్థులు నష్టపోతారని అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చించిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని, అప్పటివరకు పాత విధానాన్నే అమలు చేయాలని భావిస్తున్నారు. దీనిపై రాష్ట్రాల స్థాయిలో సమగ్ర చర్చ అవసరం.



సంపద ప్రారంభంలో సుఖాన్ని మధ్యలో భయాన్ని, చివరలో పశ్చాత్తాపాన్ని కలిగిస్తుంది.

గోల్డ్‌స్మిత్



అందరిలోనూ మంచినే చూడడం మనం చేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## న్యాయమే గెలుస్తుంది

డిసెంబరు 4వ తారీఖున హైద్రాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తోక్కిసలాట దుర్ఘటనలో పుష్ప2 హీరో అల్లు అర్జున్‌ను నేరస్తుడిని చేయడం సరికాదనిపిస్తోంది. రాను రాను ఈ సంఘటనరాజకీయాలలో వేడిని పుట్టిస్తోంది. ఇప్పటికేముదిరి పాకానపడింది. మృతురాలి భర్త భాస్కర్ కూడాఅర్జున్ తప్పులేదని చెప్పారు. తప్పంతా క్రమశిక్షణ లేని ప్రేక్షకులదే. ఇదికాదనలేని నిజం. సినిమా టిక్కెట్ల ధరను పెంచమని నిర్మాతలుఅర్థిస్తే ఒప్పుకున్నది ప్రభుత్వం. బెనిఫిట్ షోలకు, రోజుకు ఐదారు ఆటలకు పర్మిషన్ఇస్తోన్నదిప్రభుత్వం. సినిమాఫంక్షన్లకూ హాజరయ్యేదీ మంత్రులే కదా! ఇంతగా మమేకమైనవారికి ఇప్పుడుఒక ప్రేక్షకురాలుపనిగట్టుకొని వచ్చిదురదృష్టవశాత్తు మరణిస్తే అదేరోజు అలవాటుగా సినిమాచూడ్డానికి వచ్చిన హీరోని హంతకునిగా చిత్రించడం చిత్రంగానే ఉన్నది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, కార్మికులు వారి కుటుంబాలతో కలిసి తమతమ స్వగ్రామాలకు తరలి వెళుతుంటారు. కానీ రైళ్లలో సీట్లని రిజర్వ్ అయిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ మధ్యనే రైల్వేశాఖ అడ్వాన్స్ రిజర్వేషన్ టైం 60 రోజులకు కుదించడంతో రాబోయే సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఈసారి నిరాశే మిగిలేలా ఉంది. విజయవాడ మీదుగా ప్రధాన మార్గంలో నడిచే రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్ బెర్తులు నిండుకున్నాయి. పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ఉన్న వాటిపై తీవ్రఒత్తిడి పడుతుంది.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

## క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

పులివెందుల శాసన సభ్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, వారి కుటుంబసభ్యులు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన ఎస్సైన్‌డ్‌భూములు కొనుగోలుచేసినట్లు, అవి వారి సంస్థ సరస్వతి పవర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సమగ్ర తనిఖీనిర్వహించిన రెవెన్యూఅధికారులు ధ్రువీకరించారు. చట్టప్రకారం అలా దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములు కొనుగోలు చేయడం నేరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలి. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతి గౌరవార్థం జనవరి 3వ తేదిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని 2018 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడం జరిగింది. కానీ 2020 నుండి కరోన వలన గత ప్రభుత్వం వాయిదా వేయడం జరిగింది. మరలా ఆ కార్యక్రమాన్ని పునరుద్ధరించకుండా వాయిదా వేస్తూవచ్చింది. కావునమరలా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని పునరుద్ధరించి రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో నిర్వహించి ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిలకు అవార్డులు ఇచ్చి, సన్మానించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## కాలం చెల్లిన డ్యాములు

నదులపై ఆనకట్టాలను ఎంతపటిష్టంగానిర్మించినప్పటికీ వాటికీ జీవితకాలం ఉంటుందనీ, భారత్‌లోని అనేక డ్యాములకు కాలం చెల్లిందని 50 ఏళ్లు దాటాక కాంక్రీటు డ్యాముల్లో సమస్యలు మొదలై వాటి దిగువన ఉన్న లక్షలాది ప్రజలకు ప్రమాదం ముంచుకొస్తుందని ఐక్యరాజ్యసమితి గతంలో హెచ్చరించింది. అలాంటి డ్యాములు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 1115 ఉన్నాయనిపలు నివేదికలు తెలియజెస్తున్నాయి. కాగా 2050 సంవత్సరం నాటికి 4250 డ్యాముల జీవితకాలం ముగుస్తుందని, ఆ లోపలే వీటికి ప్రత్యామ్నాయ కట్టడాలను సిద్ధం చేయాలి. ఐరాస తాజాగా ప్రపంచదేశాలను హెచ్చరించింది. ముళ్ల పెరియార్ ఆనకట్ట నిర్మించి 100 ఏళ్లు దాటిందని అది బద్దలైతే కేరళ తమిళనాడు ప్రజల ప్రాణాలుపోతాయని సదరు నివేదిక హెచ్చరించింది. కాబట్టి భారీడ్యాములనిర్మాణానికిస్వస్తి పలకాలి.

-సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## పెరుగుతున్న దొంగతనాలు

ఇటీవల తెలంగాణ ఒక జిల్లాలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలను దొంగలించడం లేదా ధ్వంసం చేయడం సంఘటన వాటిని పూజించే వారికేకాదు ఏవ్యక్తిఅయినా స్పందించే విషయం. దొంగలు నగలకోసం చేస్తారు. మరి బుద్ధిగల మానవుడికి ఇప్పటి లోకంలో అశాంతి, నాశనం చాలదా ? సమాజంలో దుర్భర పరిస్థితులు వెక్కిరిస్తున్నాయి.

-బొల్లోజు మేఘానాదము, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కాలుష్యంతో కకావికలవుతున్న జనజీవితాలు

**ఐక్యరాజ్య సమితితో పాటువలు అంతర్జాతీయసంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసంపాటు పడుతున్నాయి. ప్రజల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నీ పర్యావరణం గురించి, పచ్చదనం ఆవశ్యకత గురించి పదేపదే చెబుతూనేఉన్నా, అవన్నీ కేవలం మాటల వరకే పరిమితమవుతున్నాయి. పర్యావరణ సంరక్షణ సమిష్టి బాధ్యత. దేశంలోను, ప్రపంచంలో తలెత్తే పలు అనారోగ్య సమస్యలకు పర్యావరణ విధ్వంసమేమూల కారణం. సహజసిద్ధమైన ప్రకృతిని పదిలంగా కాపాడుకుని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పర్యావరణానికి, ఆరోగ్యానికి అవినాభావ సంబంధంఉంది.**



సుంకవల్లి సత్తిరాజు

కాలుష్య భరితమైన వాతావరణంలో జీవిస్తూ, కాలుష్యాన్ని శ్వాసిస్తూ, కాలుష్యాన్ని భుజిస్తూ, అర్థాంతర మరణాలకు గురవుతున్న మానవాళిని కాపాడగలిగే చర్యలను తీసుకోవడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. జనాభా పెరగడం వలన కాలుష్యం కూడా పెరిగింది. పరిశ్రమలు పెరగడం కాలుష్యం పెరగడానికి దోహదం చేసింది. పెరిగిన జనాభా భూతలానికి బరువు కారాదు. మానవ అవసరాలు పర్యావరణానికి చేటు కారాదు. పెరుగుతున్న శాస్త్ర విజ్ఞానం మానవ మనుగడకు సోపానం కావాలితప్ప, కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. ప్రస్తుతం నాగరికత పెరిగింది. విజ్ఞానం వెల్లివిరిసింది. విజ్ఞానంతో పాటు స్వార్థచింతన పెరిగింది. స్వలాభాపేక్షతో స్వయం కృతాపరాధానికి పాల్పడి, ప్రకృతిని వికృతంగా మార్చే ప్రక్రియకు నాంది పలికిన ఫలితమే పెరిగిన కాలుష్యం ప్రకృతి ప్రకోపం. కాలుష్యం మితిమీరి, జన జీవనాన్ని అధోగతి పాలు చేస్తున్నది. హానికారకమైన పదార్థాలు పరిమితికి మించి పర్యావరణంలోకి ప్రవేశించే ప్రక్రియను స్థూలంగా "కాలుష్యం" అని నిర్వచించవచ్చు. కాలుష్యం అనేక రూపాల్లో మానవాళిని కబళిస్తున్నది. కాలుష్యం లేని చోటంటూ ఇలా తలంలో మచ్చుకైనా కానరాదు. మనమంతా కాలుష్యానికి ఖరీదుకట్టి కొని తెచ్చుకుంటున్నాం. జలకాలుష్యం, వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం, కాంతి కాలుష్యం ఇత్యాది కాలుష్యాలన్నీ మానవ ఆయుః ప్రమాణాన్ని అమాంతం తగ్గించేస్తున్నాయి. ప్రకృతిని పరిహసించి, పర్యావరణాన్ని హరించి భూతలంపై జీవ సమతుల్యాన్ని దెబ్బతీసిన మానవుడు తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకోవడం విడ్డూరం. పారిశ్రామీకరణ ఫలాలు ఉపాధికి మార్గాలు అదే సందర్భంలో పారిశ్రామిక కాలుష్యం పెరగడం అవాంఛనీయ పరిణామాలకు మూలం. ప్రపంచంతోపాటు భారత దేశం కూడా ప్రగతిపథంలో దూసుకుపోతున్నది. దేశంలో జనాభా విపరీతంగా పెరిగింది. కాలుష్యం కూడా అదే నిష్పత్తిలో పెరుగుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకపోతే సంభవించే పరిణామాలు ఊహాతీతం. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మరిన్ని సమస్యలకు మూల కారణం కారాదు. మనతో పాటు ఈ ప్రకృతిలో అనేకమైన జీవరాశులు మమేకమై ఉన్నాయి. వాటిని పరిహరించి, జీవ సమతుల్యతను దెబ్బతీసి మనం కూర్చున్నకొమ్మను మనమే నరక్కుంటున్నాం. విపరీత పరిణామాలకు దోహదం చేస్తున్నాం. పచ్చదనాన్ని సంహరించి, ప్రకృతితో చెలగాటమాడి, మన వినాశనానికి మనమే కారణమవుతున్నాం. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యానికి గ్రీన్‌హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించాలి. క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రోఫ్లోరో కార్బన్లు కాలుష్యానికి కారకాలవుతున్నాయి. వాయుకాలుష్యం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది. బొగ్గు, సహజ వాయువు, పెట్రోలియం మొదలైనవి హైడ్రోజన్, కార్బన్‌లతో కూడిన శిలాజ ఇంధనాలు. ఇవి తరిగిపోయే ఇంధన వనరులు. వీటి వలన ఏర్పడే కాలుష్యాన్ని నివారించాలి. సౌరశక్తి వినియోగాన్ని పెంచాలి. అలాగే అణు వ్యర్థాలను, రేడియో ధార్మికతను తగ్గించాలి. రేడియేషన్ అనేక జీవరాశుల అంతానికి నాంది పలికింది. జీవవైవిధ్య పరిరక్షణలో విఫలం కావడం, మానవ స్వార్థం వలన ఇతర జీవరాశులు అంతం కావడం, అడవులను నరకడం వలన వన్యప్రాణులు నశించడం, పచ్చదనాన్ని చంపేసి, ప్రకృతిని విచ్ఛిన్నంచేసి, పర్యావరణాన్ని కాలుష్యభరితం చేయడం క్షమార్హం కాదు. రసాయనాలతో నింపబడిన హానికారక పదార్థాలను భుజిస్తూ రోగాల బారినపడుతున్నాం. రోగ నిరోధక శక్తి సన్నగిల్లుతుంది. కాలుష్యంవలన అనేక వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. వైరస్‌ల పుట్టుకకు మూలకారణమైన కలుషితాల్లో జీవిస్తున్న మానవుల జీవితం ముముందు మరింత దుర్భ



రంగా మారే అవకాశంఉంది. తినే తిండి, త్రాగే నీరు, పీల్చే గాలి, ఒకటేమిటి 'కాదేదీ కాలుష్యానికి అనర్హం' అన్నట్టుగా తయారైన వ్యవస్థలో మనమున్నాం. సమస్యలు ఎదురైనప్పుడల్లా ప్రపంచస్థాయి సంస్థలు, ప్రభుత్వాలు ఆయా సమస్యలపై ప్రజలను చైతన్యం చేయాడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. సమస్యలను సృష్టించింది ప్రజలు కాదు. ముందూ వెనుకా ఆలోచించకుండా, రాబోయే పరిణామాలను లెక్కచేయకుండా నూతన ఆవిష్కరణల పేరుతోవ్యాపార దృక్పథంతో ప్రజలను ఆకర్షింపచేయడం, ఆధునికత్వం పేరుతో అడ్డమైన రసాయనిక ఉత్పత్తులను తయారు చేయడం, ఆహార పదార్థాలను, పాల ఉత్పత్తులను, పండ్లను ఆధునిక పద్ధతుల్లో హానికారక పదార్థాలతో మిళితం చేసి, ప్రజల ముంగిట్లోకి తీసుకురావడం వలన జరిగే అనర్థాలను ప్రభుత్వాలు ముందే గ్రహించి, వాటికి అనుమతులను నిరాకరించాలి. ప్రజల్లో అవగాహన కలిగించడం కన్నా ప్రభుత్వాలే శీఘ్రగతిన స్పందించి అనర్థాలకు అడ్డుకట్ట వేయాలి. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నిలువరించాలి. వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి, పునర్వినియోగం దిశగాచర్యలు చేపట్టాలి. వాయు, జల, శబ్దకాలుష్యాలతో పాటు ఇతర కాలుష్యాలను అరికట్టాలి. పచ్చదనంవైపు ప్రజలనుఆకర్షింపచేయాలి. మొక్కల పెంపకాన్ని నిత్యజీవితంలో ఒక భాగం చేయాలి. అప్పుడే కాలుష్యం అరికట్టడం సులభతరమోతుంది. అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాలు కాదు. ఆధునిక జీవన శైలి అసలేకాదు. ప్రజలు పరిపూర్ణ ఆరోగ్యంతో, రసాయనాలు లేని ఆహారాన్నితింటూ, పరిశుభ్రమైన త్రాగునీటితో, కాలుష్యంలేని వాతావరణంలో జీవించడమే నిజమైన అభివృద్ధి. కాలుష్యం ఏ రూపంలోఉన్నా ప్రమాదమే. అందుచేత కాలుష్య రహితమైన భారతానికి నాంది పలకాలి. స్వచ్ఛ భారత నిర్మాణానికి పునాదులు వేయాలి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన నీటిని వ్యాపారంగా మార్చేశాం. గాలిని కూడా కొనే రోజులు దాపురిస్తున్నాయి. కలుషితాలతో కలిసిజీవిస్తున్నాం. కాలం తీరక మునుపే కాటికిపోయే రోజులొచ్చాయి. కృత్రిమ వాతావరణంలో, కాలుష్య కారకాల మధ్య నిరంతరం అష్ట కష్టాలు పడుతూ, ఆరోగ్యాలు చెడి, అంటువ్యాధుల బారిన పడి అలమటిస్తున్న జనవాహిని ఆవేదనలు, ఆక్రందనలు అత్యంత బాధాకరంగా ఉన్నాయి. నిరక్షరాస్యత ప్రబలంగా ఉన్న నాటికాలంలో కూడా ప్రజలు ఎంతో విజ్ఞతప్రదర్శించి, ప్రకృతిని దైవంగా ఆరాధించే వారు. విజ్ఞానం పెరిగిన కొద్దీ నేటి ప్రపంచం అజ్ఞానంతో అలమటిస్తూ, మితిమీరిన స్వార్థంతో ప్రకృతిపై విధ్వంస కాండను కొనసాగిస్తున్నది. పెరిగిన జనాభా ఇతర జీవరాశుల అంతానికి నాంది పలికింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారం సమకూర్చడంకోసంఆహార ధాన్యాల ఉత్పత్తినిపెంచవలసిన అవసరం ఏర్పడింది. ఆహారోత్పత్తుల పెంపుదలకు పంటల్లో విరివిగా రసాయనిక ఎరువుల వాడకం పెరిగింది. క్రిమికీటకాదుల నుండి పంటలను సంరక్షించడానికి మోతాదుకుమించి, క్రిమిసంహారక మందులను వినియోగించడం వలన పంటలకు సహజమిత్రులైన పలు జీవరాశులు నశించిపోయాయి. వాతావరణంలో కాలుష్యం పెరిగింది. ఊహించని వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రజల నివాసాలకోసం పచ్చనిపొలాలు, అడవులు విధ్వంసమైనాయి. అవసరాలకు మించి ఆకాశహర్మ్యాలు పెరిగిపోయాయి. పట్టణాల సంస్కృతిని పల్లెలు సంతరించుకున్నాయి. నగరీకరణ వలన సహజసిద్ధమైన వాతావరణం అంతరించింది. కలుషితాలవలన అంటువ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రకృతిలో పలుఅవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పచ్చదనం హరించుకుపోయింది. పచ్చదనం లోపించడంవలన పలుఅవాంఛనీయ పరిణామాలు తలెత్తుతున్నాయి. ప్రకృతి విలయాలతో జన జీవనం అస్తవ్యస్తమౌతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. పర్యావరణ పరిస్థితులపై దృష్టి సారించకపోతే ఇప్పటికే ప్రమాదపు అంచున ఉన్న ప్రపంచమానవాళి తన మనుగడను కోల్పోయే ప్రమాదంఉంది. పచ్చదనాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించడంలోనేసకల మానవాళి క్షేమంగా మనుగడ సాగించగలదు. పచ్చదనం ప్రాధాన్యత చాటిచెప్పాలి. ఒకవైపు మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి చెబుతూనే, మరొక వైపు చెట్లను నరకడం పరిహాసప్రాయమవుతున్నది. ఐక్యరాజ్యసమితితో పాటుపలు అంతర్జాతీయసంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసంపాటు పడుతున్నాయి. ప్రజల్లో చైతన్యంకోసం పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నీ పర్యావరణం గురించి, పచ్చదనం ఆవశ్యకత గురించి పదేపదే చెబుతూనేఉన్నా, అవన్నీ కేవలంమాటల వరకే పరిమితమవుతున్నాయి. పర్యావరణ సంరక్షణ సమిష్టి బాధ్యత. దేశంలోను, ప్రపంచంలో తలెత్తే పలుఅనారోగ్య సమస్యలకు పర్యావరణ విధ్వంసమేమూల కారణం. సహజసిద్ధమైన ప్రకృతిని పదిలంగా కాపాడుకుని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే ప్రజల ఆరోగ్యంమెరుగుపడుతుంది. పర్యావరణానికి, ఆరోగ్యానికి అవినాభావ సంబంధంఉంది. ●

# ప్రైవేట్ విద్యాసంస్థలపై నియంత్రణ ఏది?

కనుమ ఎల్లారెడ్డి

నేడు విద్య వ్యాపారం అవుతున్న దిశలో ప్రయివేట్ సంస్థలు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రముఖ విద్యాసంస్థలలో విద్యార్థుల పై ఒత్తిడి ఎక్కువగా ఉంది. అదే కోవలో మరి కొన్ని విద్యా సంస్థలు ఉన్నాయి. అయితే ఎక్కువగా ఆ రెండు విద్యాసంస్థలలోనే మరణాలు జరుగుతుండడంబాధాకరం. ప్రభుత్వ విద్యాసంస్థల మాదిరిగా అక్కడ ప్రణాళిక ఉండదు. ఒక్కో విద్యాసంస్థ ఒక్కోతీరుగా ఉంటాయి. పరీక్షల నిర్వహణ, సెలవుల తీరు వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ విద్యాసంస్థలలో రెండవ శనివారంసెలవు ఉంటుంది. అదే ప్రైవేట్ విద్యాసంసంస్థలలో ఉండదు. పైగా ఒకవేళ సెలవు ఇచ్చిన మధ్యాహ్నంవరకు స్టాఫ్ ఉండి పోవాలి అంటారు. విద్యార్థులకు సెలవు ఇచ్చి పనిచేసే వారిని రమ్మనడం నియంతలు చేసేపని. మరో ముఖ్య విషయం ఏమనగా ఆదివారం ముందు, వెనుకసెలవు పెట్టుకోకూడదు. సెలవులు కూడా ఎక్కువ పెట్టరాదు. కనీసం రెండు లేక మూడు సెలవులైన ఉండాలి. రెండవ శనివారం ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తే అసలు స్టాఫ్ సెలవులే పెట్టుకోరు. ప్రైవేట్‌లో కూడా కచ్చితంగా సెలవు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలి. అలా పాటించని విద్యాసంస్థలపై జరిమానా కాని గుర్తింపు రద్దు కానిచేయాలి. లోకల్ ముఖ్యమైన పండుగలు, జాతరలు ఉంటే సెలవుఉండదు. విద్యార్థులు ఏమోపలచగా ఉంటారు. ప్రైవేట్‌పాఠశాలలోకావొచ్చు, కళాశాలలో కావొచ్చు ఇదే ధోరణి కనపడుతోంది. పరీక్షల నిర్వహణ మరీ ఘోరం. యూనిట్ టెస్టులు ప్రక్కన పెడితే ప్రధాన పరీక్షలైన క్వటర్లీ, హాఫ్‌ఎర్లీ పరీక్షలు ఇష్టానుసారం, ప్రశ్న పత్రాలు కూడా రకరకాలుగా ఉంటాయి. ప్రభుత్వ షెడ్యూల్ పాటించరు. కనుక ప్రభుత్వ విద్యాసంస్థలలో ఏ పేపర్ వస్తుందో అదే నిర్వహించాలి. మరి పబ్లిక్ పరీక్షలు ఏమో ప్రభుత్వానివే కావాలి, టైమింగ్స్ కూడా ప్రభుత్వం నిర్వహించే టైం టేబుల్ వాడతారు. కేవలం పబ్లిక్ పరీక్షలు ఒక్కటే ఆయా విద్యా సంస్థలు, మిగతా సంస్థలు పాటిస్తాయి. వీటికేమో నిబంధనలుండవు. ఇష్టానుసారంగాపరీక్షలు, సెలవులు ఇచ్చే ప్రైవేట్ విద్యాసంస్థలు ఇవి పాటిస్తున్నప్పుడు, మిగతారూల్స్ ఎందుకు పాటించవు. పబ్లిక్ పరీక్షలు కూడా స్వతహగా నిర్వహించుకోవచ్చు కదా. పబ్లిక్ పరీక్షలకేమో ప్రభుత్వ పేపర్స్ కావాలి. లేకపోతే వాటికి మనుగడ ఉండదు. పబ్లిక్ పరీక్షలప్పుడు ప్రభుత్వ షెడ్యూల్ అనుసరిస్తున్నప్పుడు మిగతా వాటిని ఎందుకు పాటించరు? ఈ విధానం మంచిది కాదు. ప్రభుత్వం ఓచట్టం తెచ్చి, ప్రభుత్వ సెలవులు, పరీక్షలు అన్నీ ప్రైవేట్ విద్యాసంస్థలుపాటించేలా చేయాలి. యూనిఫామ్ కూడా ఒక్కోస్కూల్ ఒక్కోవిధానాన్ని అనుసరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వంకాని, ప్రైవేట్‌కాని చదువుతున్న విద్యార్థులుఅందరికీ ఒకే యూని ఫామ్ ఉండాలి. ఆ డ్రెస్‌నుబట్టి అతను స్కూల్ విద్యార్థి అనిఅర్థంఅవుతుంది. విద్యార్థులకు గుర్తింపుకార్డు కూడా ఇవ్వాలి. (ఇవికొన్ని విద్యాసంస్థలు పాటిస్తున్నాయి). సదరు విద్యార్థి చదువు మానేస్తే యూనిఫామ్, గుర్తింపు స్వాధీనం చేసుకోవాలి. ఫీజుల భారం ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతా ఒకేవిధంగా లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నికలు అంటున్నప్పుడు ఇదెందుకు సాధ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి ప్రయోగాత్మకంగా రెండు తెలుగురాష్ట్రాలు కూడా నిర్ణయాలు తీసుకోవాలి. ఆంధ్ర అంతా ఒకవిధానం, తెలంగాణ అంతా ఒకవిధానం ఉండాలి. మిగతా రాష్ట్రాలు కూడా ఒకే పరీక్ష, ఒకే సెలవు అనే పద్ధతి అమలు చేస్తాయి. ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉండాలి. ఏదిఏమైనా ప్రభుత్వ విద్యాసంస్థలలో జరిగే పరీక్షలు, సెలవులు ప్రైవేట్ విద్యాసంస్థలు అమలుచేసేలా చర్యలుతీసుకోవాలి. ●

# భూభారతి.. రైతుకు పట్టాలి హారతి

వామన్ మామిళ్ల

ఉమ్మడి రాష్ట్రంలోనే భూ సమస్యలతో రైతులు అనేక అవస్థలు పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక భూముల సమస్యలకు పరిష్కారం చూపుతామని అప్పటి ప్రభుత్వం చెప్పడంతోపాటు భూసర్వే చేపట్టింది. అంతేనా.. అన్ని సమస్యలకు ధరణి ఓ చక్కని పరిష్కారమనిచెప్పింది. కానీ ధరణి వచ్చిన తర్వాత ఉన్న సమస్యలకు కొత్త సమస్యలు తోడయ్యాయి. దీంతో రైతుల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్టయింది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో పడేస్తున్నామని, ఆర్ఆర్ చట్టం తీసుకొస్తున్నామని అసెంబ్లీలో ప్రకటించింది. అన్నట్లే ఇటీవల అసెంబ్లీలో భూ భారతి పేరిట ఆర్వోఆర్2024 చట్టాన్ని ఆమోదించింది. ఇంకేం ధరణి దరిద్రం పోయిందని, భూభారతి తమకు హారతి పడుతుందని రైతులు సంబరపడుతున్నారు. అయితే కొత్త ఆర్ఓఆర్ చట్టం రైతులకు చుట్టంలా మారి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఏ సమస్యా పరిష్కారం కాలేదనడానికి లేకుండా ప్రతి రైతు భూమికి పక్కా హక్కులు కల్పించినప్పుడే ధరణి దరిద్రంపోయినట్లని రైతులు భావిస్తున్నారు. ధరణితో చిక్కులే ఎక్కువ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో భూముల వివరాలు పక్కాగా ఉండాలని, ప్రతి రైతు భూమిని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని, ప్రతి రైతు భూమికి హక్కులు కల్పిస్తామని చెప్పింది. దీంతో రైతులంతా సంబరపడ్డారు. అదే సమయంలో భూ సర్వే పేరిట ప్రతి మండలం, ప్రతి గ్రామంలో సర్వే చేశారు. పరిష్కారానికి నోచని, అపరిష్కృతంగా ఉన్న భూములకూ పట్టాలు కల్పిస్తారని రైతులు ఎంతో సంతోషించారు. కానీ పరిస్థితిలో ఏం మార్పు కనిపించలేదు. గతంలో ఉన్న పట్టా పాసుపుస్తకాల ఆధారంగానే కొత్త పాసుపుస్తకాలు జారీ చేశారు. అసంఖ్యాక సమస్యలకు ఏకైక పరిష్కారం ధరణి అని గొప్పలు చెప్పారు. మ్యూటేషన్లతోపాటు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయొచ్చని ప్రభుత్వం చెప్పింది. కానీ రాతపూర్వక రికార్డులంటూ ఏమీ లేకుండా పోయాయి. అంతా ఆన్‌లైన్ చేయడంతో కనీసం పేరుమార్పు, ఇతర వివరాలకు కూడా రైతులు నోచుకోలేక పోయారు. ఆన్‌లైన్‌లో సమాచారం ఉన్నవాడిదే భూమి అన్నట్లు తయారైంది. కాస్తుకాలం లేకపోవడంతో కాస్తులో ఉన్న వారు ఫలాలు అందుకోలేకపోయారు. అసలు కాస్తు చేసే రైతునే పట్టించుకోలేదు. ఇక గతంలో పరిష్కారంలో ఉన్న భూములనే ఆన్‌లైన్ చేశారే తప్ప సమస్యల పరిష్కారానికి మార్గం చూపించలేదు. భూసర్వేలో వెలుగు చూసిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భావించినా ఆశలు




అడియాసలయ్యాయి. కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న సమస్యలుఅన్నీ ఇన్నీ కావు. చిన్నచిన్న సమస్యలకు కూడా ఆన్‌లైన్‌లో పరిష్కారం లభించలేదు. తహసీల్దార్లు కూడా పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదు. ప్రతి సమస్యనుపై అధికారులకే విన్నవించుకోవాలని చెప్పడంతో రైతులు తిరిగి తిరిగి విసిగి వేసారిపోయారు. భూమి సమస్యలపై సాక్షాత్తు అప్పటి ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం సమస్యలు ఎదుర్కొన్నా పరిష్కారం కాలేదంటే ధరణితో పడ్డ బాధలెలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు చిన్నచిన్న సమస్యలకు కూడా ఆన్‌లైన్‌లో ఆప్షన్లు లేకపోవడంతో ఐదేండ్లుగా రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొట్టారు. పాసుపుస్తకం తప్ప పహానీ పొందలేకపోయారు. ఇక నిషేధిత జాబితా 22(ఏ)లో ఉన్న భూములకు పరిష్కారమే చూపలేదు. దీంతో రైతులు హక్కులకు నోచుకోకుండా పోయారు. భూదాన్, పోరంబోకు, సీలింగ్ భూములకు రైతులు హక్కులు పొందలేకపోయారు. గతంలో జాగీర్దార్ల ద్వారా పొందిన భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఇప్పటికీ హక్కులు లేకుండాపోయాయి. సాదా బైనామా ద్వారా, పార్ట్ బీలో ఉన్నవాటికి ఇంకా పరిష్కారం లభించలేదు. వీటికి పరిష్కారం గ్రామస్థాయిలోనే లభిస్తుంది. అటువంటి వాటిని ప్రభుత్వం పరిష్కరించి రైతులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆలోచనల్లోనే కాదు ఆచరణలోనూ చూపించాలి. భూ భారతి పేరిట ఆర్ఓఆర్ చట్టం2024ను తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. గతంలో ధరణి తీసుకొచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని కొత్త సమస్యలు సృష్టించింది. ఎటువంటి రూల్స్‌ఫ్రేమ్ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులుపడ్డారు. ఇప్పటి ప్రభుత్వం అలా కాకుండా కొత్తవి, పాతవి అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలి. అపరిష్కృతంగా ఉన్నభూముల సమస్యలను సత్వరంసాల్వ్ చేయాలి. అందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలో సగం సమస్యలు పరిష్కరించేలా, మిగతావి రెవెన్యూ అధికారులు పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తే మరీ బాగుంటుందని రైతుల అభిప్రాయం. గతంలోప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసింది. దాన్ని పునరుద్ధరించడం ద్వారా రెవెన్యూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అలాగే రెవెన్యూ అధికారులు రైతులను తిప్పించుకోకుండా, అవినీతికి పాల్పడకుండా చూసేందుకు గ్రామస్థాయిలో అధికారులతో కమిటీలు వేసి ఉన్న సమస్యలు తెలుసుకునేలా అవకాశాలు కల్పించాలి. అప్పుడే కొత్త ఆర్ఓఆర్ చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు జవసత్వాలు అందించడంతోపాటు రైతు సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా భూభారతి రైతులకు హారతి పడుతుంది. అప్పుడే రైతుల మోముల్లో సంతోషం వెల్లివిరుస్తుంది. ●

# పశ్చిమ బైపాస్ పనులు తరగతిన పూర్తయ్యేలా చూడండి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,డిసెంబరు 25,ప్రభాతవార్త:** పశ్చిమ బైపాస్ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు గాను పోలీసు తరపున ఏమైన సహాయం చేయాల్సి వస్తే వాటిని అందిస్తామని సిపి రాజశేఖరబాబు స్పష్టం చేశారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా ట్రాఫిక్‌ను మళ్ళించారు. ఈ క్రమంలో రామవరప్పాడు రింగ్ సెంటర్ ఏరియాలో విపరీతంగా రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో నగరంలోని ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తాత్కాలికంగా వాహనాలను విజయవాడ లోనికి రాకుండా గొల్లపూడి నుండి పశ్చిమ బైపాస్ రోడ్డు మీదుగా మళ్ళిస్తున్నారు. పశ్చిమ బైపాస్ రోడ్డు ఇంకా మరమ్మత్తుల్లో ఉన్న నేపథ్యంలో వాహనదారులు ఎక్కడా ఎటువంటి



ఇబ్బందులు పడకుండా ఉండాలని, తగు సూచిలు ఉన్న బోర్డులను ఏర్పాటు చేసి వాహనాలను దారి మళ్ళిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల నేపథ్యంలో నగరంలో మరింత వాహతన రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలోనగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి పశ్చిమ బైపాస్‌ను ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో బుధవారం సిపి రాజసశేఖరబాబు, ట్రాఫిక్ ఏడిసిపి ఎవిఎల్ ప్రసన్నకుమార్, ట్రైనీ ఐపిఎస్ వి మనీషా, గన్నవరం సిఐ శివప్రసాద్, మేఘా కన్‌స్ట్రక్షన్స్ లైజన్ ఆఫీసర్ మురళీలతో కలిసి చిన్న అవుటపల్లి నుండి గొల్లపూడి వరకు గల పశ్చిమ బైపాస్ రోడ్డును పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న బైపాస్ పనుల గురించి విచారించారు. త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని ఆయన కోరారు.

# పశ్చిమలో అందరీకీ తాగునీటిని అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే సుజనాచౌదరి

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 25,ప్రభాతవార్త:** పశ్చిమ నియోజక వర్గంలో నివసిస్తున్న ప్రజలందరికీ నిరంతరాయంగా త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడమే తమ లక్ష్యమని పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు సత్యన్నారాయణ (సుజనా) చౌదరి అన్నారు. బుధవారం



మధ్యాహ్నం 40వ డివిజన్ లోని లారీ స్టాండ్ వద్ద 330 లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మించిన 1500 కిలో లీటర్ల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గం ప్రజలు త్రాగునీటి సరఫరాల సమస్యలను దూరం చేసేందుకే రెండవ రిజర్వాయరును పశ్చిమలో నిర్మించారని, 39,40,42వ డివిజన్ల ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఈ రిజర్వాయర్ ద్వారా వస్తుంని, దాదాపు 20వేల మంది ప్రజలకు త్రాగునీరు అందుతుందన్నారు. ఇప్పటి వరకు కేవలం ఒక్క రిజర్వాయర్ ఉండటం వలన పశ్చిమ లోని ప్రజలకు వివిధ సమయాల్లో త్రాగునీటి సరఫరా జరిగేదని, కాని ఇప్పుడు రెండవ రిజర్వాయర్‌ను నిర్మించడం వలన పశ్చిమ నియోజక వర్గం ప్రజలందరికీ ఒకే సమయంలో త్రాగునీటి సరఫరా జరగుతుందన్నారు. భవిశష్యత్తులో పశ్చిమ నియోజక వర్గ ప్రజలందరికీ నిరంతరాయంగా త్రాగు నీటి సరఫరాను కల్పించడమే తమ లక్ష్యమని అందుకనుగుణంగా కావల్సిన వసతులు కల్పించాల్సిన సౌకర్యాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి తీసుకురావడానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర, ఇర్ఫాన్, మరుపిళ్ళ రాజేష్, అర్షద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్‌బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ జయంతి

**బాపట్ల,డిసెంబర్.25.ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో తనకంటూ ప్రత్యేకతను సంతరించుకుని సంస్కృతాంధ్ర భాషల్లో పట్టు సాధించిన కళా ప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మికాంతమ్మ అని ఫోరంఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. స్థానిక టౌన్‌హాల్‌లో బుధవారం ఊటుకూరి లక్ష్మికాంతమ్మ జయంతి సందర్భంగా అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిసి సాయిబాబు మాట్లాడుతూ ఆంధ్ర కవయిత్రుల చరిత్ర గ్రంధస్తం చేసి ,తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. సంస్కృతాంధ్ర బాషలలో



దిట్టైన అమె మొత్తం 18 పుస్తకాలు రచించారు. ప్రచండ వ్యకృత్వ ప్రావీణ్యానికి అమె సాయితీ రుద్రమ బిరుదును అందుకున్నారు. కేరళ ప్రభుత్వం ప్రచురించిన ప్రంపచ సాహిత్య చరిత్రలో అమె రచనలకు స్థానం దిక్కిందన్నారు. ఈ కార్యక్రమలోన్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు వీరాస్వామి, రాజమోహన్‌రావు, నరసింహరావు, ఇబ్రహీం, ఆశోక్, గోపి, నాగసాయి, అదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అమరావతి వార్త

# నియోజకవర్గానికి సిఎం చంద్రబాబును ఆహ్వానించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**రొంపిచర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును నరసరావుపేట నియోజకవర్గానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం కోరారు. పల్నాడు జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనవరి 1న రానున్నారు. గురజాల నియోజకవర్గ పరిధిలోని పులిపాడు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోనే మార్గమధ్యంలో ఉన్న నరసరావుపేట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. రొంపిచర్ల మండలంలోని అన్నవరం గ్రామంలో పెన్షన్ల పంపిణీకి



ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఆయన రాక కోసం నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# క్రీస్తు సందేశం యావత్ ప్రజానీకానికి మార్గదర్శకం : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొని పాస్టర్లచే ప్రత్యేక దీవెనలు అందుకున్నారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలను



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ క్రిస్మస పండుగ ప్రేమ, ఆప్యాయత, ఐక్యతకు నిదర్శనమని, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ శాంతి, దయ, సంతోషాలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని తెలిపారు. ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా శాంతి సందేశాన్ని అందరికీ చేరుస్తూ కొత్త ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, ఎస్సీ నాయకులు, తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి 100వ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ఆధ్వర్యంలో 6వ డివిజన్‌లోని నాజ్‌సెంటర్‌లో ప్రధాని అటల్‌బీహార్



వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తూర్పు పశ్చిమ నియోజకవర్గ కూటమి శాసనసభ్యులు నజీర్ అహ్మాద్, గళ్ళ మాధవి, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కూటమి ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లోకరక్షకుడు,కరుణామయుని జన్మదినం ప్రపంచానికే సుభదినం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్25,ప్రభాతవార్త:** లోక రక్షకుడు, కరుణామయుడు అయిన ఏసుప్రభువు జన్మదినం ఎంతో సుదినమని ప్రపంచానికే పండుగ రోజని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం స్దానిక శాంతినిలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, కరుణ, శాంతి అనే మార్గాలతో ఏసుక్రీస్తు చూపిన బాట నేటికి అనుసరణీయమని అన్నారు. ఫాస్టర్ నందమూరి




క్రిస్టోఫర్ ఏసుక్రీస్తు దూతగా ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టటాన్ని ప్రత్తిపాటి అభినందించారు. ఫాస్టర్ క్రిస్టోఫర్ మాట్లాడుతూ ఒక దైవసేవకుడిని అయిన నన్ను నిరంతరం వెన్నుతట్టి ప్రోత్సహించే వ్యక్తి ప్రత్తిపాటి అని, తలసీమియా వ్యాధితో బాధపడే చిన్నారికి సియం రిలీఫ్ ఫండ్ నుంచి రూ 10లక్షలు అందించిన మానవతావాది అని కొనియాడారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను ప్రత్తిపాటి కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. క్రిస్టోఫర్ నియోజకవర్గ ప్రజలను, రాష్ట్ర ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, కామినేని సాయిబాబు, ఎస్ఎస్ కరిముల్లా, పంగులూరి వెంగళరాయుడు, జనసేన నాయకులు షేక్ మునీర్, సుభాని, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో ప్రెండ్లీ పోలీస్ సేవలకు తగు ప్రాధాన్యం

## -జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

**తెనాలి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :** పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తమ విధి నిర్వహణలో భాగంగా స్టేషన్ పనితీరును



పరిశీలించారు. ఈ క్రమంలో రికార్డులలో, పెండింగ్ కేసులపై ఆరాతీసి పలు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డిఎస్పీ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా విధి నిర్వహణలో భాగమే తనిఖీలని అన్నారు. ప్రజలతో ప్రెండ్లీ పోలీసింగ్ కార్యాచరణ అమలు పరిచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బి.జనార్ధన్‌రావు, సిఐలు బెల్లంకొండ శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావు, రమేష్‌బాబు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఏపి క్రీడాకారుల ప్రతిభ

**మంగళగిరి,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** ఈనెల 20నుంచి 24వతేది వరకు జమూ ్మలో జరిగిన 37వ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అత్యుత్తమ




ప్రతిభను కనబరిచారు. సబ్‌జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను ఆంధ్రప్రదేశ్ కైవశం చేసుకుంది. రెండోస్థానంలో బాలికల జట్టు, మూడవస్థానంలో బాలుర జట్టు విజయం సాధించడం పట్ల శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రఖ్యాతిని పెంచడం సంతోషదాయకమని హర్షించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపిని అగ్రస్థానంలో నిలబెట్టాలని, రా ష్ట్రప్రభుత్వం నుంచి శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

# పూర్ణాహుతితో భవానీ దీక్ష విరమణలు సంపూర్ణం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 25, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణ పరిసరాలన్నీ దుర్గమ్మ నామస్మరణతో ఆద్మాత్మిక శోభలీనుతున్నాయి. ఇంద్రకీలాద్రికి వెళ్ళే దారులన్నీ భవానీలతో నిండిపోయాయి. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ చొరవతో చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్ కోసం పిల్లలకు క్యూఆర్ కోడ్ ట్యాగ్ ఏర్పాటు చేసి క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే తల్లిదండ్రుల పేరు మొబైల్ నెంబర్‌తో సహా పిల్లల పేర్లను నిక్షిప్తం చేసి 21 నుండి 25 వరకు తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చారు. పలు రాష్ట్రాల నుండి తమిళనాడు తదితర ప్రాంతాల నుండి అశేషంగా తరలివస్తున్న భవానీలు జై భవానీ, జై దుర్గా అని భక్తితో బెజవాడ దుర్గమ్మ ఆలయానికి చేరుకుంటున్నారు. క్యూలైన్లన్నీ భవానీలతో నిండిపోయాయి. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు, డిపూ ్యటి ఇవో ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పలు ప్రాంతాలనుండి నగరానికి చేరుకున్న భవానీలు గిరి ప్రదక్షణ చేస్తూ తరువాత దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి మాల విరమణలు గురుభవానీల నేతృత్వంలో చేశారు. దుర్గమ్మవారి



ఆలయంలో నిర్వహిస్తున్న శతచండీయాగంను భక్తులు దర్శించుకున్నారు. భవానీ మాలధారుల దీక్ష విరమణల సందర్భంగా భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారి పవిత్ర అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కేశఖండనశాల, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద వితరణ తదితర అన్ని ప్రాంతాలు భవానీలతో నిండిపోయాయి. ఆ క్రమం ఇవో కెఎస్ రామారావు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం భవానీ దీక్ష 2024 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, అలాగే అన్ని క్యూలైన్లు ఉచితమేనని,



టికెట్లన్నీ రద్దు చేశామన్నారు. బుధవారం పూర్ణాహుతితో ఉత్సవాలు పరిపూర్ణమయ్యాయి. అంత రాలయ దర్శనంతో పాటు ఆర్జిత సేవలన్నింటిని నిలిపివేశామన్నారు. భక్తులకు నిరంతర అన్నప్రసాద వితరణ గావించారు.

# విఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర


**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 25,ప్రభాతవార్త:** భవానీ దీక్ష విరమణలో భక్తులు తీసే దుస్థులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసివేయాలని, అవసరమైతే కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసిన దస్థులను వేసే ట్రక్కులను పెంచాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. భవానీ దీక్షల విరమణ ఆఖరి రోజు కావడం వల్ల భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున విఎంసి సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ వారు చేస్తున్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మంగళవారం రాత్రి ఒంటిగంటకు భవానీ దీక్షా విరమణ ఏర్పాట్లను కృష్ణవేణి ఘాట్, సీతమ్మ వారి పాదాలు, హోల్డింగ్ ఏరియా, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో



ఆయన పరిశీలించారు. భవానీ దీక్షా విరమణకు వచ్చిన భక్తులందరూ ఎక్కువ శాతం ఉండటంతో రాత్రి వేళల్లో విఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చేస్తున్న పనిని వేగవంతంగా చేసి భక్తులందరికీ ఎటువంటి లోపం లేకుండా చేసుకోవాలన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా భక్తుల రద్దీగా ఉండటం వల్ల త్రాగునీటిని స్టాక్ పాయింట్ నుండి వాటర్ పాయింట్ వరకు రవాణా చేసేటప్పుడు కొంచెం సమయం పడు తుంది కాబట్టి ముందుగానే అప్రమత్తంగా ఉంటూ రవాణా సమయం ఎంత పడుతుందో దానికనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకొని త్రాగునీటి ప్యాకెట్లను ,బాటిళ్ళను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. దుర్గా ఘాట్ వద్ద ఉన్న మోడల్ గెస్ట్ హౌస్‌లో ఉన్న కంట్రోల్ రూంలో ఉండే సిసి కెమేరాలు, డ్రోన్ కెమేరాల ద్వారా జరుగుతున్న పనిని, అధికారులను, సిబ్బందిని పరిరక్షించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

# డిఎస్పీ ఆకస్మిక తనిఖీలు

**శావల్యాపురం,డిసెంబర్25,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం పోలీస్‌స్టేషన్ నందు నర్సరావుపేట డిఎస్పీ



నాగేశ్వరరావు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించి కేసుల వివరాలు తెలుసుక న్నారు. వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్, శావల్యాపురం ఎస్ఐ లోకేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**బాపట్ల,డిసెంబర్25,ప్రభాతవార్త.:** బాపట్ల నియోజకవర్గంలో క్రీస్తు పుట్టిన రోజుని పురస్కారించు కుని క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు శనివారం ఘనంగా నిర్వహించు సేపు చర్చిలో జరిగే ప్రార్ధనలో ఆయన ఉన్నారు. మందిరంలో ఆయన ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వమానవాళి అనందోత్స వాలతో




కున్నారు. అయా ప్రాంతాలలోని చర్చీలను విద్యుత్‌దీపాలతో, అందంగా అలకంరించుకున్నారు. ప్రార్ధనా మందిరాలలో ప్రార్ధనలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు చర్చిలల్లో శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ, ఎంపి కృష్ణప్రసాద్‌లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

**యేసు ప్రభువు అందరివాడు : శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ**

యేసు ప్రభువు అందరివాడని, ఆయన చెప్పిన ప్రేమ, సమాదానం, ఐక్యత ప్రతి మనిషి అచరించాలని శాసన సభ్యులు వేగేవన నరేంద్రవర్మ తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరిం చుకుని పలు చర్చిలలో ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తొలుత ఎబిఎం చర్చిలో ప్రార్ధనలు నిర్వహించి కొద్ది జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన జనులంతా సుఖసంతోషాలతో విలసిల్లాలని అకాంక్షించారు. దైవజనులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఎంపి తన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు బోధనల సారాంశాన్ని ప్రతి మానవుడు అర్థం చేసుకోవాలన్నారు. నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించుమన్న ప్రభువు పిలుపును స్వీకరించాలని అపదలో ఉన్న వారిని ఆదుకోవడం, అండగా ఉండటం, చేతనైన సహాయాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాదు హెర్బర్ట్ ,క్రిష్టఫర్, రాహుల్ దేవ్, ఎలేషియారావు, రాజు, ఎన్ త్యాగరాజు, చర్చి అభివృద్ధి కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతావని గర్వించే రాజకీయ శిఖరం వాజ్‌పేయ్ : మాజీ ప్రధాని వాజ్‌పేయ్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్25,ప్రభాతవార్త:** స్వతంత్ర భారత చరిత్రలో గొప్ప రాజనీతిజ్ఞుడిగా, భారతావని రక్షణార్థం దేశానికి అణుకవచం తొడిగిన ధీరుడు, ప్రత్యర్థులు సైతం మెచ్చేఅజాత శత్రువు, దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన దార్శనికుడు మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయ్ అని, అటువంటి మహనీయుని విగ్రహం చిలకలూరిపేట నియోజకవర్గానికే గర్వకారణమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. బుధవారం పట్టణంలోని నరసరావుపేట రోడ్ లో ఏర్పాటుచేసిన వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావని గర్వించే రాజకీయ శిఖరం, మచ్చలేని వ్యక్తి, మకుటంలేని మహరాజు, భారతరత్న కవి, ఉత్తరాంశగా గుర్తించే ప్రసంగాల్లో దిట్ట మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ అని అన్నారు. నైతిక విలువలకు కట్టుబడి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ ప్రధాని పదవిని కేవలం ఒక్క ఓటు తేడాతో తృణప్రాయంగా వదిలేసి రాజకీయ శిఖరం వాజ్‌పేయ్ అని కొనియాడారు. పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి సామర్థ్యాలు, శౌర్య ప్రతాపాలను ప్రపంచానికి చాటి చెప్పిన ధీరోదాత్తుడు అని ప్రత్తిపాటి ప్రశంసించారు. టెలికం రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు నాందిపలికి, ప్రజల మధ్య అంతరంగాలను సాంకేతికంగా తగ్గించడంలో వాజ్‌పేయ్ విజయం సాధించారని,



జాతీయ రహదారుల నిర్మాణంలో నూతన సంస్కరణలకు నాందిపలికి దేశ ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు వాజ్‌పేయ్ అని అన్నారు. గ్రామీణ సడక్‌యోజన పథకం ద్వారా గ్రామలను అనుసంధానిస్తూ దేశవ్యాప్తంగా లక్షల కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం వాజ్‌పేయ్ హయంలోనే జరిగాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు రూపకల్పన చేసి, పేద పిల్లలలో పౌష్టికారలోపాన్ని నివారించిన ఘనత కూడా వాజ్‌పేయ్ కే దక్కుతుందని అన్నారు. భారతదేశాన్ని అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలన్న వాజ్‌పేయ్ ఆలోచన వెనుక, నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ముందు చూపు ఎంతో ఉందని ప్రత్తిపాటి తెలిపారు. నాటి కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా చంద్రబాబు వ్యవహరించారని, వాజ్‌పేయ్ గారితో తనకి ప్రత్యేక అనుబంధమని, దేశ ప్రగతికి ఉపయోగపడే ఎన్నో సూచనలు, సలహాలు ఆ మహనీయుడికి అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు అంటే వాజ్‌పేయ్ కి ఎంతో మక్కువని, ఎనలేని అభిమానమని, ఈ విషయాన్ని చంద్రబాబు పలు సందర్భాలలో గుర్తు చేసుకున్నారని అన్నారు. వాజ్‌పేయ్ శతజయంతి వేళ చిలకలూరిపేట ప్రధాన కూడలి ఎన్ఆర్‌టి కూడలిలోనే మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయని తెలిపారు.ఇంత మంచి పనికి పూనుకున్న బీజేపీ నాయకులు అన్నం శ్రీనివాసరావును ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ, కూటమి నాయకులను, కార్యకర్తలను ప్రత్తిపాటి అభినందించారు. అనంతరం పేదల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిట్రా వెంకట శివన్నారాయణ, రొంగల గోపి, కొక్కెర శ్రీనివాస్, జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్,టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో మాందీశ్వర శివలింగ ప్రతిష్ఠ

**మంగళగిరి, డిసెంబర్ 25,ప్రభాతవార్త :** పట్టణంలోని గణపతి నగర్‌మెయిన్‌రోడ్డు వెంబడి ఉన్న స్మశాన వాటికలో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచాల సాయి సుధాకర్ నాయుడు వారి కుటుంబ సభ్యులు కాశీ జల పసుపు నెయ్యి కుంకుమాభిషేకాలతో బుధవారం మాందీశ్వరుని శివలింగ ప్రతిష్ఠను ప్రతిష్టించారు.అనంతరం సాయి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ,నవగ్రహాల సంకల్పంతో శనీశ్వరునికి కుమారుడిగా మాందీశ్వర స్వామిగా జన్మించారని చెప్పారు.స్వామి ఆశీర్వాదం ఉంటే నవగ్రహాలు సంతృప్తి చెందుతాయని రావణ సంహారానికి రాముడికి సేవ కోసం అవతరించిన మాందీగ్రహమని అన్నారు.స్వామిని దరి చేరుకుంటే దుర్మరణాలు దుష్ట సంఘటనలు తొలగుటమే కాకుండా ప్రేత కర్మలు ప్రేత బాధలు ఉండవని చెప్పారు.మాందీశ్వరస్వామి అనుగ్రహానికి వేదమంత్రాలు



పూజలతో పవిత్రమైన మట్టి కుండ నీళ్ళతో అభిషేకం చేస్తే స్వామి అనుగ్రహం లభిస్తుందన్నారు.స్మశాన వాటికలో మాందీశ్వరాలయం ఏర్పాటుచేయడం ప్రపంచంలోనే మొట్టమొదటిగా మంగళగిరిలో నిర్మించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.కార్యక్రమంలో విగ్రహ సంకల్పకర్త దుక్కు మస్తురావు,ప్రముఖ సిద్ధాంతి గణేష్ రామరాజ్య అధినేత వీర రాఘవరెడ్డి,స్థానిక నాయకులు ,ఎమ్మెస్సార్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని ఆర్‌అండ్‌బి అధికారులు

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** జీబిసి రోడ్డుపై పెక్కుమార్లు ప్రమాదాలు జరుగుతున్నా ఆర్అండ్‌బి అధికారులు పట్టిపట్లనట్లు వ్యవహరిస్తుండటాన్ని వాహనచోదకులు, ప్రజలు తప్పుపడుతున్నారు. గత ప్రభుత్వం పట్టణంలో జిబిసి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా భవనాలను తొలగించారు. రోడ్డు వెడల్పు చేపట్టారు. తారు రోడ్డు వేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ నుండి సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం వరకు డివైడర్ ఏర్పాటు చేశారు. అయితే మలుపులో ఉండడంతో డివైడర్ వాహన



దారులకు సరిగ్గా కనిపించక వారం రోజులకు ఒక ప్రమాదం జరుగుతుంది. ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డుపై సూచికలను ఏర్పాటు చేయకపోవడంతో మలుపులో డివైడర్ ఉన్నట్లు వాహనదారులకు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలపై ప్రభాతవార్త ఈ నెల 21వ తేదీన "డివైడర్‌కు ఎక్కువ...రోడ్డుకు తక్కువ...ఇక్కడి ప్రయాణం" అనే శీర్షిక కథనాన్ని ప్రచురించింది. అయినప్పటికీ ఆర్అండ్‌బి అధికారులు మాత్రం స్పందించలేదు. దీంతో మళ్ళీ ఐదు రోజుల్లోనే బాపట్ల నుండి గుంటూరు వైపుకు వెళ్ళే కారు డివైడర్‌ను ఢీ కొట్టింది. కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు విస్తరణ చేపట్టి, డివైడర్ ఏర్పాటు చేశాక ఇప్పటికే బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలను ఇక్కడి డివైడర్‌ను ఢీ కొట్టిన సంఘటనలు కోకొల్లలని చెప్పాలి. ఇంత జరుగుతున్నా భద్రతా సూచికలను ఏర్పాటు చేయాల్సిన అధికారులు చోద్యం చేస్తున్నారని ప్రజానీకం వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి డివైడర్ వద్ద భద్రతా సూచికలను ఏర్పాటు చేయడంతోపాటు వెడల్పు చేసిన రోడ్డుపై అక్కడక్కడా జీబ్రా గీతలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజానీకం కోరుతున్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**గుంటూరు విద్య,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రజా దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం జరిపారు.పార్లమెంట్‌లో డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ పై అవమానకరంగా అనుచితంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించిన తీరును నిరసిస్తూ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది బిసి ప్రముఖ నాయకులు,వైకే మాట్లాడుతూ అమిత్‌షా వ్యాఖ్యలు ఏమాత్రం సమంజసమైనవి కావని,అంబేద్కర్ పై ఆ తరహా అనుచిత రీతిలో వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం అమిత్‌షాకు తగదని స్పష్టంచేశారు.బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు.జి.ఆర్.భగత్‌సింగ్ మాట్లాడుతూ రాజ్యాంగ ఉన్నత పదవుల్లో ఉన్నవారు అంబేద్కర్ పట్ల అనుచితంగా మాట్లాడటం ఏమాత్రం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు అమిత్‌షా డౌన్‌డౌన్,అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.నిరసన కార్యక్రమం అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని పరిపాలన అధికారికి వినతిపత్రం అందజేశారు..

# హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**గురజాల, డిసెంబరు 25 (ప్రభాతవార్త):** ప్రధాని మోదీ అనుసరిస్తున్న హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు గనిరాజు అన్నారు. బుధవారం




పట్టణంలోని కామ్రేడ్ నందనం వెంకట్రావు కాలనీలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యాన మనుస్మృతి దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గనిరాజు మాట్లాడుతూ మనుస్మృతి కుల వ్యవస్థను కాపాడుతుందని, దళితులను, స్త్రీల అణిచివేతకు గురి చేస్తుందని, విద్యకు దూరం చేస్తుందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించిందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం మోదీ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర హక్కులను కాలరాస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు, ఆదెమ్మ, వెంకాయమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

**యడ్లపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పురాతన చర్చిలతోపాటు నూతనంగా ఏర్పాటుచేసిన చర్చిలలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా జరుపుకొనే క్రిస్మస్ వేడుకల సందడి మంగళవారం



అర్ధరాత్రి నుండే ప్రారంభమైనాయి. అన్ని గ్రామాలలో చర్చిలను వివిధ రంగులతో సుందరంగా తీర్చిదిద్దారు. అర్ధరాత్రి సమయంలో క్రొవ్వత్తులు వెలిగించి క్రీస్తు జననాన్ని స్వాగతిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ ప్రారంభసూచికగా కేక్‌లను కట్‌చేసి మిఠాయిలు పంచి ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకున్నారు. పురాతన తిమ్మాపురం గ్రామంలోని చర్చిలలో యడ్లపాడు గ్రామంలోని కొండపై నున్న చర్చి దైవగురువులు విచ్చేసిన భక్తులకు దైవసందేశాన్ని దేవుని వాక్యంరూపంలో చదివి వినిపించారు. లోకశాంతి పాపపరిహారం సర్వమానవాళి రక్షణకే క్రీస్తు జననం జరిగిందని అన్నారు. వివిధ మతాలకు చెందిన భక్తులు కూడా హాజరు అయ్యి క్రీస్తుని అశీస్సులకోసం ప్రార్ధనలు జరిపారు.

# శాంతియుత జీవనం.. క్రిస్మస్ సందేశం

**రెంటచింతల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ప్రేమను పంచి.. శాంతిని పెంచి... సమస్త లోకానికి పరోపకారం ప్రసాదించిన ఓ దివ్యాత్మ భువికి దిగి వచ్చిన రోజైన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే వివిధ ప్రార్థనా మందిరాలకు క్రైస్తవులు తరలివచ్చి ప్రత్యేక దాతృత్వమనే సుగుణాల ఆచరణతో మానవాళిని సత్యపథం వైపు నడిపించిన మార్గనిర్దేశకుడు యేసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. శాంతియుత జీవనమే క్రిస్మస్ పండుగ మనకు అందించే సందేశమని పేర్కొన్నారు. జీవాధిపతి అయిన దేవునికి ప్రీతికరంగా ముందుకు సాగుతూ, ప్రతిఒక్కరూ ఆయన ప్రేమలో జీవించాలన్నారు. అనుదిన



ఆరాధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కోసి భక్తులకు పంపిణీ చేశారు. లోకరక్షకుడు యేసుక్రీస్తు జనన వృత్తాంత విశేషాలను క్రైస్తవ మతపెద్దలు విశ్వాసులకు తెలియజేశారు. ప్రార్థనా మందిరాల్లో విచారణ గురువులు, పాస్టర్లు, సంఘ కాపరులు దైవవాక్య సందేశాన్ని వినిపించారు. రెంటచింతలలోని కానుకమాత దేవాలయంలో విచారణ గురువులు అగస్టీన్, వై.ఎల్.మర్రెడ్డి, వేలాంగిణీ, ఎలీషారాజు, లూథరన్ చర్చిలో పాస్టర్ దేగల దేవానందం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రేమ, సహనం, త్యాగం, ప్రార్థన, దైవజనుల సహవాసం, బైబిల్ పఠనం వంటివి ఆచరించడం ద్వారా దైవమార్గం సాధ్యమవుతుందన్నారు. యేసుక్రీస్తు ప్రవచించిన ప్రేమ, దయ, సేవా గుణాలతో సమాజం సుఖశాంతులతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. యేసుక్రీస్తుని స్తుతిస్తూ ప్రార్థనా గీతాలు ఆలపించారు. యేసుక్రీస్తు ప్రార్థనలతో చర్చిలు కళకళలాడాయి. విద్యుద్దీప కాంతులతో ప్రార్థనా మందిరాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. దేవుడి పుట్టుకను ఆరాధిస్తూ, ప్రభు ప్రబోధాలను స్మరిస్తూ క్రైస్తవులు తన్మయత్వంలో మునిగిపోయారు.

# సుదీర్ఘకాల రాజకీయనాకుడు వాజ్‌పేయి

**-బిజెపి జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు**

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** భారతదేశ ప్రధానుల్లో అటల్ బిహారి వాజ్‌పేయికి ప్రత్యేక గురింపు ఉందని, సుదీర్ఘకాలం రాజకీయంగా ప్రాతినిథ్యం వహించిన నాయకుడని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తెచ్చుకున్నారన్నారు. ప్రజల్లో నుంచి వచ్చిన మనిషిగా, రాజకీయ దృఢ సంకల్పం కలిగిన అటల్‌బిహారి వాజ్‌పేయి 1999అక్టోబరు 13న రెండవసారి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారన్నారు. తొలుత 1996లో కేంద్రంలో మొదటిసారిగా బిజెపి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం 13రోజులు మాత్రమే ప్రధానమంత్రిగా పదవిలో ఉన్నారన్నారు. పార్లమెంట్‌లో పూర్తి మెజార్టీ రాకపోవడంతో ఆయన ప్రభుత్వం పడిపోయిందన్నారు. అయినప్పటికీ మొక్కవోని విశ్వాసంతో పనిచేసి రెండవసారి ప్రధానమంత్రిగా పనిచేయడం జరిగిందన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే వాజ్‌పేయి గొప్ప రాజకీయ నేత అని చెప్పారు. వాజ్‌పేయి ఆశయసాధనకు బిజెపి ప్రభుత్వం కృతనిశ్చయంతో కృషి చేస్తుందన్నారు. తొలుత వాజ్‌పేయి



ఈ సందర్భంగా కలపాల మాట్లాడుతూ తొమ్మిదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఐదు దశాబ్దాలకుపైగా పార్లమెంట్‌లో తమ వాణిని వినిపించారన్నారు. మన రాష్ట్రంలో హైవేలకు రూపకల్పన చేసిన ఘనత కూడా వాజ్‌పేయికే దక్కుతుందన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా వాజ్‌పేయి గుర్తింపు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వరికూటి సుధాకర్, పట్టణపార్టీ అధ్యక్షుడు గోవాడ వెంకటకృష్ణారావు, ఆరె వెంకట్రావు, తోటజనార్ధనరావు, పాతూరి సోమేశ్వరరావు, తన్నీరు శివరామకృష్ణ, కోటి వెంకటేశ్వర్లు, గురుబాలు, నరసింగం సురేష్ పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను కట్టేవారు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్25,ప్రభాతవార్త:** ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం నిబంధనలను అనుసరించి పన్నులు చెల్లించాలని ఆదాయ పన్నుశాఖ ఆదనపు కమీషనర్ రేంజ్‌టు డాక్టర్ ఓఆర్ సుప్రియరావు అన్నారు.



మంగళవారం రాత్రి పట్టణంలోని శ్రీనివాసం ఫంక్షన్ హాల్‌నందు ఆదాయపు పన్నుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆడిటర్ జి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా ఆదాయ పన్నుశాఖ ఆదనపు కమీషనర్ రేంజ్‌టు డాక్టర్ ఓఆర్ సుప్రియరావుపాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదాయం పన్నులు చెల్లించే వారికి సందేహాలు ఉంటే చేయడానికి తమ సిబ్బంది ఎప్పుడూ అందు బాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఆదాయపు పన్నుశాఖాధికారి జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ డైరెక్ట్ ట్యాక్స్ వివాద్ పే విశ్వాస్, మోసపూరిత రిఫండ్స్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను పన్ను చెల్లింపు దారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఖచ్చితమైన క్లెయిమ్స్‌ను అందచేయాలని కోరారు. రిటర్న్‌ను అందచేసేటప్పుడు భాత్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టాక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తూబాటి మూర్తి, గబ్బిటి బాలసుబ్రహ్మణ్యం, కటకం శివరాం ప్రసాద్, సుబ్బారావు, గుప్తా, ట్యాక్స్ బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# తోట శివరామ్ ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్25, ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డుకె చెందిన తోట శివరామ్ ప్రసాద్ ఇటీవల మరణించారు. బుధవారం ఆయన పెద్దకర్మ కార్యక్రమానికి మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పురుషోత్తమపట్నంలోని వారి స్వగృహానికి వెళ్లి తోట శివరామ్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను



పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**దుర్గి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం మండలంలో క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునుంచే చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా చర్చీ ఫాస్టర్లు క్రీస్తు సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు జన్మ సర్వమానవాళికి సంతోషం, ఆనందం, సమాధానం, శాంతి కలగచేసిందని, దేవుడైన ఏసుక్రీస్తు ప్రభువారు పరలోకం వీడి మానవాళిగా ఈ లోకంలో జన్మిండాని ఆయన జన్మదినాన్ని డిసెంబర్ 25న భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ జరుపుకోవటం జరుగుతుందన్నారు. క్రీస్తు బోధించిన బోధనలు, ఆయన జీవితం, ఆయన పుట్టుక అద్భుతమన్నారు. క్రీస్తు చూపిన



ప్రేమ, కరుణ, దయ, జాలి, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించి ఉన్నతంగా ఉండాలన్నారు. కార్యక్రమాలలో చర్చీ ఫాస్టర్లు, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# డిసి చైర్మన్ గంగినేని రాఘవకు ఘన సన్మానం

**నూజెండ్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:** మండల సాగునీటి సంఘం డిసి చైర్మన్‌గా ఎన్నికైన గంగినేని రాఘవరావును యూటిఎఫ్ నాయకులు అభినందించి పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వినుకొండ



ప్రాంతీయ శాఖలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

**వినుకొండ, డిసెంబర్25, ప్రభాతవార్త:** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100 జయంతి వేడుకలను స్థానిక బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు హాజరయ్యారు.



ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.వి కృష్ణారెడ్డి, వెంగల్‌రెడ్డి, శ్రీనివాసరావు, గోరంట్ల సత్యనారాయణ, మేడం రమేష్, ఆడిటర్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సమాంతర సినిమాఉద్యమానికి మార్గదర్శకులు శ్యామ్‌బెనెగల్

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మట్టి మనుషుల జీవిత గాథలతో వెండితెరకు కొత్త సొబగులు అద్దిన శ్యామ్ బెనెగల్ మరణంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక అధ్యాయం ముగిసిందని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలోసంగీత విద్వాంసులు వి.ఎస్.ఎన్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ కమర్షియల్ హంగులతో ఆకాశపు హద్దులు దాటి బాలీవుడ్ చిత్రాలను నేలకు దించి సామాన్యుల చెంత నిలబడటమే వారిజీవితాలనే వెండితెరకు నిలువెత్తు కాన్వాస్ గా మలచిన ఘనత శ్యామ్ బెనెగల్ దే అన్నారు. కార్యక్రమంలో గాయకులు గఫూర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాలు పంపిణీ

**వినుకొండ, డిసెంబర్25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండగ పురస్కరించుకొని అభిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ ఆధ్వర్యంలో వెన్నపూస కాలనీలోని విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. సొసైటీకి చెందిన చందోలు నాగవాణి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాస్టర్ నల్లబోతుల ఏసురత్నం, సిస్టర్ రీతా విజన్, సిస్టర్ మాణిక్యమ్మ, పూనీటి సంతోషి, పెద్దేటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మనుస్మృతి ప్రతులు దహనం

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుస్మృతిని బహిరంగంగా తగులబెట్టి 97సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఐలాండ్ సెంటర్‌లో మనుస్మృతి ప్రతులను బుధవారం తగులబెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25న మహద్ గ్రామంలో వేలాదిమంది కార్యకర్తల హర్షధ్వానాల మధ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుస్మృతి ప్రతులను దహనం చేశారనానరు. మనుస్మృతి రాజ్యాంగ శాసనంగా అమలై శూద్రులపై మహిళలపై



తీవ్రమైన దోపిడి అణచివేత ఆనాడు కొనసాగితే..నేటి కుల వ్యవస్థలో హిందూరాజ్య స్థాపన లక్ష్యంగా హిందూ మతోన్మాదులు దళితులపై, ఆదివాసులపై, ముస్లీం, క్రైస్తవ మతస్తులపై మారణహోమాలు సృష్టిస్తున్నారన్నారు. మనుస్మృతి భావజాలం మన భారతీయ రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్య లౌకిక విలువలను కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు, మానవహక్కుల వేదిక జిల్లా నాయకుడు జిఎస్ రాయల్, ద్రవిడ సమ్మేళనం ట్రస్ట్ చైర్మన్ ఆకురాతి మురళీకృష్ణ, గుడిసెవాసుల సంఘం రాష్ట్ర నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ నాయకుడు తోడేటి శ్రీనివాస్, అంబేద్కర్ వాది షేక్ సుబాని, ప్రజాకళాకారులు కొప్పుల విజయ్‌కుమార్, గంటా రాజేంద్ర, చిట్టిబాబు, బిఎస్పీ నాయకులు యాతాటి కిషోర్, న్యాయవాది పెదపూడి సుధాకర్, మన్నెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** మండల, పట్టణంలోని క్రైస్తవ సోదర సుదరీమణులు బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రార్థనా మందిరాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఆయా చర్చిలలో ఫాస్టర్లు క్రిస్మస్ పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. పాత పొన్నూరులోని చర్చిలో ఫాస్టర్ కనపర్తి ఆశీర్వాదం మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలని ప్రపంచానికి శాంతి సందేశమిచ్చిన దైవకుమారుడు ఏసుక్రీస్తు అని చెప్పారు. ప్రతి



ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గాన్ని ఆచరించి శాంతి, సౌభ్రాతృత్వాలను సమాజంలో వెల్లివిరిసేవిధంగా చూడాలన్నారు. అనంతరం ఏసుక్రీస్తుకు సంబంధించిన కీర్తనలను ఆలపించారు.

# రాజకీయాల్లో విలువలకు నిలువెత్తు ప్రతిరూపం అటల్‌జీ

## -శతజయంతి వేళ బిజెపి శ్రేణుల ఘననివాళి

**తెనాలి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :** భారతదేశ రాజకీయాలలో విలువలకు పెద్ద పీట వేయడం ద్వారా భారతమాజీ ప్రధాని అటల్‌జీ సుపరిపాలన అందించారని, వారి శతజయంతిని సుపరిపాలనా దినోత్సవంగా జరుపుకోవడం బిజెపి శ్రేణులకు గర్వకారణమని పార్టీ నాయకులు అటల్‌జీకి ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక శివాజీచౌక్‌లో బుధవారం భారత పూర్వ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపాయ్ శత జయంతిని, పట్టణ మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అటల్‌జీ చిత్రపటం చెంత పువ్వులుంచి నివాళి అర్పించిన నాయకులు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలు దేశ ప్రధానిగా నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా అభివృద్ధి సంక్షేమం పంపిణీతో అటల్‌జీ మెరుగైన సుపరిపాలన అందించారని, విలువలకు కట్టుబడి, ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి, విలువలతో కూడిన రాజకీయానికి




ప్రాధాన్యతనిచ్చిన అరుదైన నేత, అటల్‌జీ అని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు పమిడిముక్కల సాంబశివరావును సత్కరించారు. ఆ ప్రాంతంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి గాజుల వెంకయ్యనాయుడు, మంగళగిరి ఎన్నికల ఇన్‌చార్జి సిహెచ్ విజయభాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కడియాల నందకిషోర్, సీనియర్ నాయకులు తమిరిశ అనంతాచార్యులు, తమిరిశ రఘు, సిఖా రవీంద్ర, అడుసుమల్లి సుధాకర్, దుద్దుకూరు హనుమంతరావు, మల్లపురాజు కనకదుర్గ, దారా సాయిగుప్తా, గాన కళావతి, కొత్తపల్లి యోగానంద కిషోర్, టి.వెంకటేష్, వై.రామన్‌రాజు, వెంకటేశ్వరరావు, దూరు వీరయ్య, కొవ్వూరు శ్రీను, వై.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మనకున్నది తోటి వారికి పంచడమే నిజమైన క్రిస్మస్ : సినీ దర్శకుడు దిలీప్‌రాజా

**తెనాలి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :** మనకున్న దాంట్లో లేని వాళ్ళకు సాయం చేయడంలోనే నిజమైన క్రిస్మస్ ఆనందముందని సినీ దర్శకుడు దిలీప్‌రాజా నిరుపేదల సేవతో పండుగ జరుపుకున్నారు. అర్ధరాత్రి నుండే ప్రారంభమైన క్రీస్తు ఏసు జననవేడులలో భాగంగా ఆయన నిరాశ్రయులను గుర్తించి నూతన వస్త్రాలు,



భోజనం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. క్రీస్తు బోధనలు మానవాళి మనుగడకు దిక్సూచి వంటివని అన్నారు. ప్రతి ప్రార్థనకు సమాధానం ఇస్తున్న నిజ రక్షకుడు క్రీస్తు అన్నారు. బుధవారం ఆయన నిరుపేదలైన యానాది సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలతో క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. శివారు ప్రాంతాల్లో పొలాల్లో నిరాశ్రయులుగా జీవిస్తున్న గిరిజన బాలికలకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ దర్శకులు నరేష్, దోనె, మణి పాల్గొన్నారు.

# బాలయేసు జనన వేడుకలకు వేదికలైన క్రీస్తు దేవాలయాలు

**తెనాలి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :** జీసెస్ క్రీస్తు యేసు జన్మదిన శుభఘడియలలో, మహిమగల తండ్రి రాక కోసం వేచి చూస్తున్న



క్రైస్తవ సంఘీయులు, నిర్దేశిత సమయంలో హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ నినాదాలతో పరస్పర శుభాకాంక్షలతో, పశువుల శాలలో జనించిన బాలయేసు మహిమను కీర్తించారు. ఈ క్రమంలో తెనాలి నియోజకవర్గ పరిధిలో, పట్టణ పరిధిలోని పరిశుద్ధాలయాలలో దైవజనులు ప్రత్యేక ప్రార్థనలతో వాఖ్యోపదేశంతో, బాలయేసు జనన విశిష్టతను శ్రవణానంద కర గీతాల ద్వారా వ్యక్తిపరిచారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో అంబరాన్నంటే తీరుగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు అదే తీరుగా ఆంధ్రాఫ్యారీస్ తెనాలిలో క్రైస్తవ సంఘీయులు బాలయేసును స్వాగతించి మహిమపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక బోసురోడ్డులోని శతవసంతాల ఆధ్యాత్మిక చరిత్రగల, టౌన్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అత్యంత భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. దైవజనులు దేవరపల్లి ఏసురత్నం, యామర్తి లెనిన్‌బాబు, దగ్గుమళ్ళ సాల్మన్‌రాజు, మత్తే విజయభాస్కర్‌ప్రకాష్, బాబుల ఆధ్వర్యంలో చర్చి నందు వేలాదిగా తరలివచ్చిన సంఘస్తులతో ప్రత్యేక ఆరాధనలు, కార్యక్రమాలను నిర్వహించారు. ఫాస్టర్ యేసురత్నం క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలిపారు. 2000సంవత్సరాల క్రితం పాపుల రక్షణార్థం భూమిపై వెలసిన దయామయుడు ఏసుక్రీస్తుని, ఆయన బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, బైబిల్ వ్యాఖ్యలను ప్రబోధించారు. అడహక్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జనవరి నుండి వంద సంవత్సరాల పండుగను జరుపుకునేందుకు, అందరి సహాయ సహకారాలతో చర్చిని సుందరంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. చర్చిని విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో వేలాది మంది సంఘస్తులతో పాటు అడహక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపడమే నిజమైన క్రిస్మస్ : పాస్టర్ సామ్యేల్‌రాజు

**మాచర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపుతూ వృద్ధులకు, విధవరాండ్రకు, అభాగ్యులకు సహాయం



చేయడమే నిజమైన క్రిస్మస్ అని పాస్టర్ సామ్యేల్‌రాజు అన్నారు. పట్టణంలోని తండ్రి సన్నిధి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సామ్యేల్‌రాజు మాట్లాడుతూ యేసుప్రభువు పుట్టినప్పుడు నక్షత్రం పాత్రను వివరించారు. ఆ నక్షత్రంలో అయిదు కోణాలు ఉన్నట్లే కన్యమరియ, నీతిమంతుడైన యోసేపు, దేవుని మహిమ పరచిన గొర్రెల కాపరులు, కానుకలు తెచ్చిన జ్ఞానులు, లోకానికి శుభవార్తను తీసుకువచ్చిన దూతల గురించి వివరించారు. వీరు లోకరక్షకుడైన యేసుప్రభువు జననానికి ఏ విధంగా ఉపయోగపడ్డారో అదేరీతిగా ప్రతిఒక్కరూ దేవుని నక్షత్రాల్లా అనేకులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించినవారు ఆయన ప్రేమను పంచుతారని క్రిస్మస్ సందేశమిచ్చారు. ఈ సందర్భంగా వృద్ధులకు, విధవరాండ్రకు, ఒంటరిగా నివసిస్తున్న అభాగ్యులకు, సంఘంలో సహకరిస్తున్న వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మను షులను నమ్ముటకంటే దేవుని నమ్ముకొనుట మేలు... అనే సందేశాత్మక నాటికను ప్రదర్శించారు. దేశ క్షేమం కోసం, రాజకీయ నాయకులు, అధికారుల కోసం, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కాంక్షిస్తూ పాస్టర్లు, విశ్వాసులు ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేకు కట్ చేశారు. పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. క్రిస్మస్ ఆరాధనలో పట్టణ ప్రజలతోపాటు, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు విశ్వాసరావు, చెన్నయ్య, అబ్రహాము, గాలిరాజు, సుధాకర్, ప్రేమరాజు, శ్రీనివాసరావు, దాసరాజు, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు సందేశం సర్వమానవాళికి ఆదర్శం

**మాచర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** యేసుక్రీస్తు సందేశాలు సర్వమానవాళికి ఆదర్శమని మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని లూథరన్ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాచర్ల



నియోజకవర్గం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనా మందిరానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటికి సంఘ పెద్దలు సాదరస్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గురజాల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** గురజాల పట్టణ, మండల పరిధిలో బుధవారం క్రిస్మస్ వేడుకలన ఘనంగా నిర్వహించారు. అన్ని చర్చిల్లో మంగళవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పాస్టర్లు దైవ సందేశం అందించారు. వివిధ వేషదారణల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు. క్రీస్తు జననంపై ప్రదర్శనలు జరిపారు.



# మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మురుగునీరు ఎక్కడా నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం ఆదేశాలిచ్చారు. ప్రకాష్‌నగర్‌లోని 60 అడుగులరోడ్డులో ఎమ్మెల్యే అరవింద్‌బాబు పర్యటించారు. స్థానిక జెండా చెట్టు వద్ద



మున్సిపాల్టి పైపులైన్ మ్యాన్‌వల్ బ్లాక్ అవ్వడంతో స్థానికులతో ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడారు. మురుగు కాలువలపై, మ్యాన్ హోల్స్‌పై మూతలు ఏర్పాటు చేయకపోతే ప్రమాదాలు జరుగుతాయన్నారు. స్థానికుల సహకారంతో డ్రైన్లపై, మ్యాన్ హోల్స్‌పై అప్పటికప్పుడు మూతలు, బండలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తామన్నారు. తుఫాన్‌లు, వర్షాలను పట్టించుకోబోమన్నారు. ప్రతి నిమిషం కూటమి ప్రభుత్వంతో పాటు వ్యక్తిగతంగా తాను ప్రజల కోసమే పని చేస్తానని తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలలో పర్యటించి నివాసితులకు సూచనలు చేశామన్నారు. అదే విధంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎక్కడా డ్రైన్లు పొంగకుండా సిల్ట్ తొలగించామన్నారు. అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. అదే విధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

# మద్యం దుకాణంలో చోరీ ప్రయత్నం విఫలం

**రొంపిచర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెంలో బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీ ప్రయత్నం చేశారు. గ్రామంలోని మద్యం దుకాణంలో చోరీకి విఫల ప్రయత్నం జరిగింది. తాళాలు పగులకొట్టి సి.సి.కెమేరాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. అయితే మద్యం దుకాణంలో నగదు లేకపోవడంతో నష్టం జరగలేదని దుకాణం నిర్వాహకులు తెలిపారు. చోరీకి ప్రయత్నించిన దుండగులు ముఖం కనపడకుండా కర్చీఫ్‌లను కట్టుకొని దుకాణంలోకి ప్రవేశించారు. మద్యం దుకాణ యజమానుల ఫిర్యాదు మేరకు రొంపిచర్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి : ఎంఐఎం

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి బుధవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే కుదేలవుతుందన్నారు. రాష్ట్రంలో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వలన పంటలు దెబ్బతిన్నాయన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యంతో పాటు మిల్లులకు చేరిన ధాన్యం సైతం దెబ్బతింటుందన్నారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనల పేరుతో రైతుకు అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ధాన్యాన్ని మిల్లులకు తోలుతుంటే అక్కడ కూడా ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి కోరారు.

# పేకాట రాయుళ్ళు అరెస్టు

**సత్తెనపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని ధూళిపాళ్ళ జగనన్న కాలనీలోని ఓ నివాసంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రూరల్ సి.ఐ. బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎస్.ఐ. అమీనుద్దీన్, ఏఎస్ఐ సుబ్బారావు, పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.7,57,000లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సి.ఐ. బ్రహ్మయ్య తెలియజేశారు.



# వైన్ షాపుల వద్ద ఇరువర్గాల మధ్య ఘర్షణ

**సత్తెనపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ముప్పాళ్ళలో ఆదివారం వైన్ షాపుల వద్ద నరసరావుపేట మండలం ములకలూరు, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన యువకులు ఘర్షణపడ్డారు. ఈ ఘటనలో శేషు అనే వ్యక్తి పై బీరు సీసాలతో దాడి జరగడంతో శేషు తలకు గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# మండలంలో సిపిఐ జెండాలు ఆవిష్కరణ

**అమరావతి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** బ్రిటీష్ సామ్రాజ్యవాదులను గడగడలాడిస్తూ దేశ



స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శత వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం సిపిఐ జెండాలు ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దేశ సమైక్యతను చాటుతూ భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన భారత కమ్యూనిస్ట్‌పార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది ఎకరాలు భూమిలేని చిన్నకారు రైతాంగానికి భూమి పంచిన చరిత్ర సిపిఐకి దక్కిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మహిళా సమాఖ్య నాయకురాళ్ళు మేడా మల్లేశ్వరి, మల్లా మరియమ్మ, బైరాపట్నం జయలక్ష్మి, బి.వరలక్ష్మి, యం.తిరుపతమ్మ, మేడా తిరుపతమ్మ, కంద్రాకొడ కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**రాజుపాలెం, డిసెంబర్ 25ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస పర్వదినం సందర్భంగా చర్చిలను, ప్రార్థనా మందిరాలను క్రైస్తవ సోదరులు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో పాటు స్టార్స్‌ను ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో అందరూ పయనించాలని పాస్టర్లు తెలియజేశారు. తోటివారితో ప్రేమానురాగాలతో జీవనం సాగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. క్రీస్తు మార్గంలో నడిచిన వారికి శాంతి సమాధానం చేకూరుతుందని తెలియజేశారు.



# షార్ట్ సర్క్యూట్‌తో సామాగ్రి దగ్ధం

**పెదకూరపాడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షం కారణంగా బుధవారం ఇంటిపై భాగం కుప్ప కూలిపోయింది. వివరాలకు క్రోసూరు మండల పరిధిలోని దొడ్లేరు గ్రామంలో పాలం స్వరూపరాణి నివసిసు _న్నారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో నివాసంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగినట్లు ఆమె తెలిపారు. ఇంట్లో నుంచి మంటలు రావడంతో పరుగులెత్తి ప్రాణాలు రక్షించుకున్నానని తెలిపారు. క్రోసూరు ఫైర్ స్టేషన్‌కి సంప్రదించగా వారు వచ్చి మంటలను అదుపు చేశారు. పిల్లలు కాలేజీ ఫీజుల నిమిత్తం బీరువాలో రూ.50 వేలు నగదు, కొంత బంగారం, నగదు, ఫ్రిజ్, బియ్యం, బట్టలు, దుప్పట్లు కాలిపోయినట్లు బాధిత మహిళ తెతలిపారు. ఈ ప్రమాదంలో రూ.2 లక్షల వరకు నష్టం జరిగిందని ఆమె వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితురాలు స్వరూపారాణి ప్రభుత్వాన్ని కోరారు.



# చిలకలూరిపేటలో అన్ని సదుపాయాలు కలిపించేలా చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్25,ప్రభాతవార్త:** ఆర్టీసి ప్రయాణీకులకు ఉపయోగపడే బస్ షెల్టర్ ప్రారంభించడం సంతోషదాయకమని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో



స్థానిక టిడిపి సీనియర్ నాయకుడు గోపతోటి అన్నారావు మనవరాలు ఆమె భర్త మహేశ్ (వింజనంపాడు వాస్తవ్యులు)సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్టీసి బస్ షెల్టర్‌ను ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ షెల్టర్‌తోపాటు కూర్చోవడానికి అవసరమైన బెంచీలు ,తాగునీరు వంటివి ఏర్పాటు చేయడాన్ని ప్రత్తిపాటి అభినందించారు. ప్రయాణీకులు బస్ షెల్టర్‌ను సద్వినియోగం చేసుకోవాలని పరిశుభ్రంగా ఉంచి వినియోగించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అదేవిధంగా త్వరలోనే పట్టణ ప్రజలకోసం ఫుడ్ స్ట్రీట్ అందుబాటులోకి తీసుకురా నున్నామని ప్రత్తిపాటి తెలిపారు. హైదరాబాద్, విజయవాడ మహనగరాల మాదిరేఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన స్థలాన్ని మున్సిపల్ మరియు పోలీస్ విభాగాలు ఎంపిక చేయాలని ప్రత్తిపాటి సదరు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఫుడ్ స్ట్రీట్‌లో స్టాల్స్ ఏర్పాటుచేసి నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా పట్టణ ప్రజలకు రుచికరమైన, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని ప్రత్తిపాట ఆకాంక్షించారు.

# పేదలను ఆదరించడమే ఏసుక్రీస్తు మార్గం

**గుంటూరు విద్య,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** స్కోప్ పౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస మస్ వేడుకలు రాజీవ్ గృహకల్ప ఎస్టీకాలనీ,సిపిఎఫ్ కమ్యూనిటీ హాల్లో జరిగాయి.ముఖ్యఅతిథిగా మద్దిరాల ఇమ్మానియేల్ (మ్యాని) డాక్టర్ జాన్ వెస్లీ,డాక్టర్ చంద్రలు వారి చేతుల మీదుగే మహిళలకు చీరలు,పిల్లలకు బట్టలు,ఇవ్వడం జరిగింది.ముఖ్యఅతిథి మద్దిరాల ఇమ్మానుయేల్ (ఏపి క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్) మాట్లాడుతూ దీనులను,పేదలను అభాగ్యులను అనాధలను ఆదరించడమే నిజమైన క్రీస్తు మార్గం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఒకరికొకరు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.స్కోప్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు మాట్లాడుతూ ప్రతి మతాన్ని గౌరవించడమే భారతీయ పౌరుని ముఖ్యలక్ష్యమని తెలిపారు.ముఖ్యఅతిథి మ్యాని కి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు కి దాతైన డాక్టర్ చంద్రకి కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ చంద్ర మహిళలకు చీరలు,పిల్లలకు బట్టలు స్పాన్సర్‌చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న బ్రదర్ డానియేల్,నేహెమియా,సురేష్,రాజారావు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# దార్శనికత గల గొప్ప రాజనీతిజ్ఞుడు అటల్ బిహారి వాజ్‌పేయి

**గుంటూరు విద్య,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** దార్శనికత గల గొప్ప రాజనీతిజ్ఞుడు అటల్ బిహారి వాజ్‌పేయి అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు.ఎమ్మార్పిఎస్ సిటీ కార్యాలయంలో వాజ్‌పేయి 100వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో వాజ్‌పేయి తన రాజనీతితో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు.అటల్ బీహారీ వాజ్‌పేయి 1924డిసెంబర్ 25న గ్వాలియర్ లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారని, పిజీ వరకు విద్యను పూర్తిచేశారని,1942లో క్రియాశీల




రాజకీయాల్లోకి ప్రవేశించి క్విట్ ఇండియా ఉద్యమంలో పిడికిలి బిగించి పాల్గొన్నారని,తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 9సార్లు లోక్‌సభకు ఎన్నిక కావడంతో పాటు రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని,జీవితకాలంలో 3సార్లు ప్రధానిగా,ప్రతిపక్ష నాయకుడిగా విదేశాంగ మంత్రిగా,పార్లమెంటరీ కమిటీలకు చైర్మన్లుగా అవిశ్రాంత అధ్వితీయ సేవలు అందించారన్నారు.ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనాలుగా ప్రోగ్రామ్ అణుపరీక్ష నిర్వహణ,కార్గిల్ యుద్ధవిజయం,బంగారు చతుర్భుజ పథకం,పిఎం గ్రామీణ సడక్ యోజన,ఆర్థిక సంస్కరణ కొనసాగింపు లాంటివి కొన్ని మచ్చుకు ఉదాహరణలని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.అటల్ బిహారీ వాజ్‌పేయి అమ్యూల సేవలకు మెచ్చిన కేంద్రప్రభుత్వం 2015లో భారత అత్యున్నత పౌర పురస్కరం భారతరత్నను అందించిందన్నారు.దీనికితోడుగా పద్మవిభూషణ్,ఉత్తమ పార్లమెంటేరియన్ తదితర ఎన్నో పురస్కారాలు వాజ్‌పేయి అందుకున్నారన్నారు.2018ఆగస్టు 16న ఆయన తుది శ్వాస విడిచారు.

# విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ

**గుంటూరు విద్య,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** ప్రధాన విద్యా సంబంధ కార్యక్రమం,లోథా జీనియస్ ప్రోగ్రామ్,అశోక విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కలుపుకొని,బహుళ సంవత్సర విద్యా కార్యక్రమాల్లో చేరటానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అభిషేకక్ష లోధా తెలిపారు.తరగతులు 9,12 నుంచి ప్రతిభావంతులను ఆహ్వానిస్తుందని వెల్లడించారు.అర్హులైన విద్యార్థులు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపుకోవాలన్నారు.దరఖాస్తులు పంపడానికి జనవరి 15వరకు తెంవబడి ఉంటుందన్నారు.అభిషేక్ లోధ అతని కుటుంబం ద్వారా లోథా ఫౌండేషన్‌కు ఇటీవల అందిన విరాళాలు, అందుకున్న తర్వాత నోటిఫికేషన్ వెలువడిందని ఆయన పేర్కొన్నారు.

# మంగళగిరిలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మంగళగిరి,డిసెంబర్ 24,ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళగిరి నియోజకవర్గంలోని నవులూరు మాక్కేవారి పేట



ఎస్సీకమ్యూనిటీ హాల్లో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు బొక్కా నరసింహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి నియోజక వర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి రాష్ట్ర యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి,జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ జవ్వాజి అమ్మయ్య చౌదరి,గుంటూరు కిసాన్ మోర్చా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు,గుంటూరు జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు తులిమిల్లి రామకృష్ణ, మంగళగిరి రూరల్ అధ్యక్షుడు మారెళ్ళ సాంబశివరావు,మంగళగిరి పట్టణ అధ్యక్షులు కాంద్రు భానుకిషోర్,తాడేపల్లి టౌన్ అధ్యక్షులు టంకశాల ఈశ్వర్ నాయుడు,జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కొక్కిరాల యశోధ కృష్ణ,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వ్యాసం శ్రీనివాసరావు,మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి మొండి వీరబాబు,మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు తుమ్మ శ్యామ్,తాడేపల్లి ప్రధాన కార్యదర్శి శివ.సీనియర్ నాయకులు అందే సత్యనారాయణ, మేకల లక్ష్మణ్,అరివేని వెంకట్రావు,తుమ్మ హర్ష ,బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలను అనుసరించాలి

## -క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థన వేడుకలో పాస్టర్ పితిమోతి

**మంగళగిరి,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూనీతిని అనుసరించాలని క్రీస్తుబోధనలను పాటించాలని హోలీ లార్డ్ పెంతెకోస్తు చర్చి పాస్టర్ పి.తిమోతి అన్నారు.క్రిస మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి బుధవారం ఉదయం మంగళగిరి పరిధిలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.బాప్టిస్ట్‌పేట చర్చి,కోసూరివారితోటలో గల పత్మాన్ చర్చ్,న్యూ ఇండియా హోటల్ వద్దగల టౌన్ లూథరన్ చర్చి తదితర సంఘాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్కురోడ్డు 5వ లైన్ లోని హోలీ లార్డ్ చర్చినందు పాస్టర్ పి.తిమోతి సందేశం ఇస్తూ ఏసుక్రీస్తు రాకడను గురించి గౌతమబుద్ధుడు సైతం తన ప్రసంగాల్లో వెల్లడించారని తెలిపారు.సండే స్కూల్ చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.క్రిస మస్ పర్వదిదాన్ని పురస్కరించుకొని చర్చిల వద్ద స్టార్లను ఏర్పాటుచేసి ప్రార్థన మందిరాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రైస్తవ విశ్వాసులతో ప్రార్థనా మందిరాలు కిటకిట లాడాయి.



# మండలంలో రోడ్డు ప్రమాదం

నరసరావుపేట క్రైం, డిసెంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామం వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగుళూరు నుండి పిడుగురాళ్ళ వైపు వెళ్తున్న వెంగమాంబ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. ఏఎంరెడ్డి విద్యాసంస్థల రిక్వెస్ట్ స్టాప్‌కు కూతవేటు దూరంలో ఈ సంఘటన జరిగింది. లారీని ఓవర్‌టెక్ చేయబోయి అదుపుతప్పి బస్సు పంట పొలాల్లోకి దూసుకెళ్ళింది. బస్సులో ఇరవై మంది ప్రయాణికులు ఉన్నారు. వారు సురక్షితంగా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బస్సు తిరగబడినప్పటికీ ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తెర

# 'లైలా' నుంచి స్టైలిష్ ఫస్ట్ లుక్



మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ లైలాలో అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ని షైన్ స్క్రీన్స్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. లైలా ఐ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, ఇందులో విశ్వక్సేన్ అద్భుతమైన స్టైలిష్, రిచ్ అవతార్‌లో కనిపించారు. మోడరన్ అవుట్ ఫిట్‌లో స్పోర్టింగ్ షేడ్స్, గోల్డ్ యాక్ససరీస్ ధరించి కూల్ అండ్ కాన్ఫిడెంట్‌గా కనిపించారు. అతని పాత్రను, సోను మోడల్‌గా ప్రజెంట్ చేస్తూ, అతను మెడపై పచ్చబొట్టు, చేతులపై సోను లవర్, సోను కిల్లర్ అని రాసి ఉన్న టాటూలతో కనిపించాడు. అతని బోల్డ్ ఎక్స్ ప్రెషన్స్ పాత్ర కాంప్లెసిటీ మల్టీడైమెన్షనల్ నేచర్‌ని సూచిస్తాయి. పోస్టర్ చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. విశ్వక్సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ఓవర్ అయ్యారు. ఇందులో చాలా వేరియేషన్స్ చూపించబోతున్నారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజున లైలా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ
సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి
దర్శకత్వం: రామ్ నారాయణ్
రైటర్: వాసుదేవ మూర్తి
సంగీతం: లియోన్‌జేమ్స్
సినిమా టోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్
ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'సఃకుటుంబానాం' నుంచి లిరికల్ వీడియో

ప్రముఖ హీరోయిన్ మేఘ ఆకాష్ తాజాగా డిఫరెంట్ టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అదే సఃకుటుంబానాం. హైదరాబాదులో ఈ సినిమా పూజా కార్యక్రమాలు గత ఏడాది సెప్టెంబర్ లోనే ప్రారంభంఅయ్యాయి. రామ్ కిరణ్ హీరోగా నటిస్తూ ఉండగా, మేఘ ఆకాష్ హీరోయిన్‌గా నటిస్తోంది. హెచ్.ఎన్.జి సినిమాస్ పతాకంపై, హెచ్.మహాదేవ గౌడ, హెచ్.నగరత్న నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఉదయ్ శర్మ దర్శకుడిగా పనిచేస్తున్నారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ సినిమా అందరికీ నచ్చుతుందని చిత్ర బృందం ఇప్పటికే క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాట చాలా అద్భుతంగా ఉంది అని చెప్పవచ్చు. సామాన్య అంశాలను జోడిస్తూ లిరికల్ వీడియోని రిలీజ్ చేశారు. ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, సత్యా, నవీన్ జి పి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అది దా సారు అంటూ సాగిన ఈ పాటకు లిరిక్స్ అనంత శ్రీరామ్ అందించారు. ఇక మణిశర్మ సంగీతాన్ని అందించడం జరిగింది. ముఖ్యంగా ఈ పాటలోని లిరిక్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో మేఘా ఆకాష్ లుక్ చాలా సరికొత్తగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు ఇప్పటికే వైరల్ అవుతూ ఉండగా ఇప్పుడు లిరికల్ సాంగ్ వీడియో కూడా విడుదల చేయడం జరిగింది. ఈ పాట ఆద్యంతం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా అనంత శ్రీరామ్ అందించిన లిరిక్స్ నెక్స్ట్ లెవెల్ అనడంలో సందేహం లేదంటూ పాట విన్న నెటిజన్స్, ఆడియన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటకి భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ట్యూన్‌కి బీట్‌కి తగ్గట్టుగా ఆయన డిజైన్ చేసిన స్టెప్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. భాను మాస్టర్‌కి ఈ సాంగ్ మంచి పేరు తెస్తుంది. ముఖ్యంగా కుటుంబం నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా టైటిల్ తోనే అంచనాలు పెంచేసింది. మరి ఏ మేరకు ఈ సినిమా ఆడియన్స్ మెప్పిస్తుందో చూడాలి. తారాగణం: రామ్ కిరణ్, మేఘా ఆకాష్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, సత్య, శుభలేఖ సుధా కర్, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం, తదితరులు. సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: ఉదయ్ శర్మ, నిర్మాత: హెచ్ మహదేవ గౌడ్, హెచ్ నగరత్న, బ్యానర్: హెచ్ఎన్‌జి సినిమాస్, సంగీతం: మణి శర్మ, డిఓపి: మధు దాసరి ఎడిటర్: శశాంక్ మాలి కొరియోగ్రాఫర్‌లు: చిన్ని ప్రకాష్, భాను, విజయ్ పోలాకి లిరిసిస్ట్: అనంత శ్రీరామ్ ఆర్ట్ డైరెక్టర్: పి.ఎస్. వర్మ ఫైట్ మాస్టర్స్: అంజి, కార్తీక్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కుమార్ పద్మనాభ కొరియోగ్రాఫర్: భాను మాస్టర్.



# 'ఓ భామ అయ్యో రామా' చిత్ర గ్లిమ్స్

సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్‌గోదాల దర్శకత్వంలో సుహాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మనోజ్ తనకు జంటగా నటిస్తున్నారు. ఇక ఈ చిత్ర గ్లింప్స్ వీడియో విషయానికి వస్తే ఈ చిత్రంలోని హీరో హీరోయిన్ ఒక కారులో ఒకరిని ఒకరు టీస్ చేసుకుంటూ సరదాగా ఉన్న సమయంలో కార్ బ్రేకులు పని చేయక ఆ పరిస్థితి మారిపోయి మరో దిశగా పరిస్థితులు వెళ్తుంటాయి. వి ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల నిర్మాతగా గొప్ప నిర్మాణ విలువలతో రానున్న ఈ చిత్రానికి నువ్వు నేను చిత్ర నటి అయిన అనిత హస్సనందిని చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. చిత్రంలో కామెడీ పండించడానికి ప్రభాస్‌శ్రీను, ఆలీ నటిస్తుండగా ఇటీవల యానిమల్ సినిమాలో కనిపించిన నటుడు బబ్లు పృథ్వీరాజ్ ఈచిత్రంలో మంచి పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాదన్ సంగీతాన్ని అందిస్తుండగా మణికంఠం ఎస్ సినిమాటోగ్రఫీ చేస్తూ భవిన్ షా ఎడిటింగ్ చేయనున్నారు. అంతేకాక ఎందరో అనుభవజ్ఞులు ఈ చిత్రానికి సాంకేతిక బృందంగా వ్యవహరిస్తున్నారు.





# క్రిస్మస్ సెలబ్రేట్ చేసుకున్న శ్రుతిహాసన్

స్టార్ హీరోయిన్ శ్రుతిహాసన్ క్రిస్మస్ సీజన్‌ను ఘనంగా సెలబ్రేట్ చేసుకోవటానికి సిద్ధమైంది. ఈ సెలబ్రేషన్స్ ద్వారా కొత్త సంవత్సరాదిని సరికొత్త ఉత్సుకతలో ప్రారంభించటానికి ఆమె అడుగులు వేస్తున్నారు. క్రిస్మస్ పండుగను శ్రుతిహాసన్ తనదైన శైలిలో జరుపుకోవటానికి సెలబ్రేషన్స్‌ను మొదలు పెట్టింది. అందులో భాగంగా గోత్ థీమ్‌తో క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేయటానికి తన స్టైల్‌ను జోడించింది. శ్రుతిహాసన్, తనదైన స్టైల్లో యూనిక్‌గా నిర్వహిస్తోన్న క్రిస్మస్ పండుగ వేడుకలకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రత్యేకమైన శైలిలో హాలీడే సీజన్‌కు స్వాగతం పలుకుతూ ఆమె అభిమానులు సహా అందరిలోనూ ఆనందాన్ని నింపింది.

ఇక సినిమాల విషయానికి వస్తే 2023 శ్రుతిహాసన్ కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఏడాదిగా చెప్పొచ్చు. వాల్తేరు వీరయ్య, వీర సింహారెడ్డి, సలార్ పార్ట్ 1 చిత్రాలు విడుదలై ఘన విజయాలను సాధించాయి. కానీ ఈ ఏడాది మాత్రం ఆమె నటించిన సినిమాలేవీ విడుదల కాలేదు. అయితే అభిమానులు మాత్రం 2025లో సరికొత్త చిత్రాల్లో ఆమెను చూడొచ్చు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న క్రేజీ పాన్ ఇండియా మూవీ కూలీ వచ్చే ఏడాదిలోనే రిలీజ్ కానుంది. సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాకు లోకేష్ కనకరాజ్ దర్శకుడు. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందనున్న సలార్ 2 చిత్రం కూడా వచ్చే ఏడాదిలో సందడి చేయనుందని సమాచారం. ఇవి కాకుండా మరిన్న క్రేజీ చిత్రాల్లో శ్రుతిహాసన్ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. రానున్న రోజుల్లో ఆమె తన అద్భుతమైన నటనతో అభిమానులు సహా ప్రేక్షకులను మెప్పించనున్నారు.

# 'కేడీ ది డెవిల్' నుంచి 'శివ శివ' పాట విడుదల

కన్నడ ఇండస్ట్రీలో భారీ చిత్రాలను నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా హీరోగా కేడీ ది డెవిల్ అనే చిత్రం రానుంది. విజనరీ డైరెక్టర్ ప్రేమ్ దర్శకత్వంలో ఈమూవీని భారీ ఎత్తు తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి కన్నడ నేల ఆచార సంస్కృతులు, భారతీయ జానపద గేయాల్లోని అందాన్ని చూపిం చేలా శివ శివ అనే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను హిందీలో అజయ్ దేవగణ్, తమిళంలో లోకేష్ కనకరాజ్, తెలుగులో హరీష్ శంకర్ రిలీజ్ చేస్తూ చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. అర్జున్ జన్యా బాణీ, విలియం డేవిడ్ కొరియోగ్రఫీ పాటలోని డెప్త్ ఇండియన్ ఫోక్ మ్యూజిక్ గొప్పదనాన్ని చాటి చెబుతున్నాయి. కన్నడలో ఈ పాటను ప్రేమ్, కైలాష్ కేర్ ఆలపించారు. తెలుగు, తమిళంలో విజయ్ ప్రకాష్.. మలయాళంలో ప్రణవం శశి పాడారు. ఇక హిందీలో కైలాష్ కేర్, సలీమా మాస్టర్ కలిసి ఆలపించారు. కన్నడలో ఈ పాటను మంజు నాథ్ బి.ఎస్, తమిళంలో మదన్ కార్కి, తెలుగులో చంద్ర బోస్ హిందీలో రక్విబ్ ఆలం, మలయాళంలో మన్ కోంబు గోపాలకృష్ణన్ రాశారు. ఆనంద్ ఆడియో లేబుల్ మీద ఈ పాటను మార్కెట్‌లోకి విడుదల చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించేలా, భారతీయ జానపద గీతాల్లోని అందాన్ని చూపించేలా ఈ శివ శివ అనే పాట సాగుతుంది.



ప్రణీత నయా లుక్



# 'ది ఇండియా హౌస్' నుంచే మంజ్రేకర్ పరిచయం

నిఖిల్ మచ్ అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. రామ్ వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, విక్రమ్ రెడ్డి మెగా పిక్చర్స్ ప్రొడక్షన్ పార్ట్‌నర్స్‌గా వున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా ఫిమేల్ లీడ్ సాయి మంజ్రేకర్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆమె సతి పాత్రను పోషిస్తుంది, సాంప్రదాయ అవతార్ అందంగా కనిపించింది. సొగసైన చీర, నగలు ధరించి దూరం వైపు చూస్తూ ఎలిగెంట్ గా కూర్చున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ ఎట్రాక్టివ్ పోస్టర్‌లో అద్భుతంగా కనిపిస్తోంది. ఈ పీరియడ్ డ్రామా 1905లో సెట్ చేయబడింది. ఇది ప్రేమ, విప్లవం ఇతివృత్తాలను చూపుతోంది. నిఖిల్, సాయి మంజ్రేకర్‌ల ప్రేమకథ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటి కానుంది. ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తారాగణం: నిఖిల్ సిద్దార్థ్, సాయి మంజ్రేకర్, అనుపమ్ ఖేర్ సాంకేతిక సిబ్బంది: సమర్పణ: రామ్ చరణ్ నిర్మాతలు: అభిషేక్ అగర్వాల్, విక్రమ్ రెడ్డి రచన, దర్శకత్వం: రామ్ వంశీ కృష్ణ బ్యానర్లు: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, వి మెగా పిక్చర్స్, సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, ప్రొడక్షన్ డిజైనర్: విశాల్ అబానీ, కాస్ట్యూమ్ డిజైనర్: రజిని పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# ఎమోషనల్ థ్రిల్లర్ 'డార్క్ నైట్'

పూర్ణ ప్రధాన పాత్రలో పి 19 ట్రాన్స మీడియా స్టూడియోస్ పతాకంపై పట్లోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం డార్క్ నైట్. ప్రస్తుతం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని డబ్బింగ్ జరుపుకొంటోంది. ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన 'అవును 1', అండ్ 'అవును 2' చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాలతోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది. మళ్ళీ ఇన్నాలకు ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు అనుగుణంగా ఎమోషనల్‌గా సాగే థ్రిల్లర్ కథతో డార్క్ నైట్ చిత్రం నిర్మించబడింది. తమిళ్ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్యా ఈ చిత్రాన్ని ఆద్యంతం అధ్భుతంగా అతీంద్రియ అంశాలతో కూడిన ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విదంగా ఈ చిత్రాన్ని మలిచాడు. నాలుగు ప్రధాన పాత్రల మధ్య సంక్లిష్టంగా అల్లిన భావోద్వేగాలతో ఉత్కంఠభరితమైన కథనాన్ని అందించారు. అన్ని విధాల ఎమోషనల్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేస్తుంది డార్క్ నైట్ చిత్రం, చివరి వరకు వారిని వారి సీట్లకు హత్తుకునే విధంగా సన్నివేశాలు వుంటాయి. ఒక విధంగా చెప్పాలంటే ఈ చిత్రం ప్రేక్షకులను థ్రిల్లింగ్‌గా ఎమోషనల్ రోలర్ కోస్టర్‌లో రన్ అవుతున్న ఫీలింగ్ కలిగిస్తుంది అన్నారు. నేపథ్య సంగీతంతో థ్రిల్లింగ్ విజువల్స్‌కు ఊపిరి పోసాడు. నటీనటులు: పూర్ణ, విధార్ద్, త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా తదితరులు నటించారు. సాంకేతిక వర్గం: నిర్మాణ సంస్థ: పి19 ట్రాన్స మీడియా స్టూడియోస్, సంగీతం: మిస్కిన్, సినిమాటోగ్రఫీ: కార్తీక్ ముథుకుమార్, ఎడిటర్: ఎస్ ఇళయరాజా, సహ నిర్మాతలు: శ్రీనివాస్ మేదరమెట్ల, జమ్ముల కొండలరావు, సమర్పణ: పట్లోళ్ల వెంకట్ రెడ్డి, నిర్మాత: సురేష్ రెడ్డి కొవ్వూరి, కథ, దర్శకత్వం : జి.ఆర్.ఆదిత్య పి.ఆర్.ఓ : రాంబాబు వర్మ.



# 'బరోజ్ 3డి' ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వెంచర్ బరోజ్ 3డీ. ఈఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో, డైరెక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత నాలుగు దశాబ్దాలుగా అద్భుతమైన చిత్ర పరిశ్రమలో భాగం కావడం ఓ గౌరవంగా భావిస్తున్నాను. ఎన్నో కథలు, పాత్రలతో మీకు చేరువయ్యాను. మీ ప్రేమ ఆదరణకు కృతజ్ఞతలు. బరోజ్ చిత్రానికి దర్శకత్వం వహించానని మీ అందరికీ చెప్పడం చాలా ఆనందంగా వుంది. ఇది త్రీడీ ఫిల్మ్. నేటివ్ త్రీడీలో తీసిన సినిమా. గత 40 ఏళ్ళుగా ఈ ఫార్మెట్‌లో సినిమాని ఎవరూ ప్రయత్నించలేదు. ఇది చిల్డ్రన్ ఫ్రెండ్లీ ఫిల్మ్. పిల్లలు, పెద్దలు అందరూ చూడాల్సిన సినిమా. చాలా ప్రేమతో తీశాం. మనలోని బాల్యాన్ని సెలబ్రేట్ చేసుకునే సినిమా. స్టొరీ టెల్లింగ్ చాలా కొత్తగా వుంటుంది. సంతోష్ శివన్ లాంటి ఇండియన్ బెస్ట్ కెమెరామెన్ ఈ సినిమాకి పని చేశారు. ఫస్ట్ త్రీడీ ఫిల్మ్‌కి పని చేసిన నా ఫ్రెండ్ రాజీవ్ కుమార్ ఇందులో పార్ట్ అయ్యారు. బాల మేధావి లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి పాటలు సమకూర్చారు. తనలో అమాయకత్వం స్వచ్ఛమైన పాటలని అందించాయి. ఈ సినిమా బీజీఎం చాలా ప్రత్యేకంగా వుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో అసోసియేట్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. వారి ప్రొడక్షన్ జనతా గ్యారేజ్ సినిమా చేశాను. బరోజ్ కంటెంట్ వారికి చాలా నచ్చింది. గ్రేట్ విజన్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ప్రపంచం అంతాచూడదగ్గ సినిమా ఇది. అందరూ ఎంజాయ్ చేస్తారు అన్నారు. క్రియేటివ్ హెడ్ గిరీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, మోహన్ లాల్ డైరెక్టర్‌గా డెబ్యూ చేసిన ఈ సినిమాలో పార్ట్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. అపారమైన అనుభవం వున్న మోహన్ లాల్ సినిమాని చాలా అద్భుతంగా మలిచారు. ఇందులో స్టొరీ టెల్లింగ్ చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. త్రీడీ, యానిమేటెడ్, వీఎఫ్ఎక్స్.. ఇలా విభాగాల్లో సినిమా అత్యున్నతంగా వుంటుంది.





26-12Pg5.qxd:26-12Pg5.qxd 01/01/01 9:01 AM Page 1



# కజక్‌లో కుప్పకూలిన అజర్ బైజాన్ విమానం

## 34మంది మృతి, 24 మందికి తీవ్ర గాయాలు



**బాకు, డిసెంబరు 25:** చెచెన్యారాజధాని గ్రాంజీకి బయలుదేరి అజైర్‌బైజాన్ విమానం పొరుగుననే ఉన్న కజకిస్తాన్‌లోని అక్టౌనగరంలో కుప్పకూలడంతో 34 మందికిపైగా చనిపోయారు. మరో 24 మంది గాయాలతో బయటపడటంతో వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం నుంచి నాలుగు మృతదేహాలను రికవరీచేసారు. అజర్‌బైజాన్ మంత్రిత్వశాఖ టెలిగ్రామ్ ఛానల్‌లో ప్రకటించింది. మొత్తం 67 మంది ప్రయాణీకులు ఐదుగురు క్రూసిబ్బందితో సహా ఉన్న విమానం అజర్‌బైజాన్ రాజధాని బాకునుంచి రష్యా సమాఖ్య చెచెన్యా రాజధాని గ్రాంజీకి బయలుదేరింది. అయితే దట్టమైన మంచు ప్రభావంతో అక్కడ లాండింగ్ చేయకుండా గాలిలోనే చక్కర్లు కొట్టింది. చివరకు కజకిస్తాన్‌లోని ఆక్టౌ నగరానికి మూడు కిలోమీటర్ల దూరంలో అత్యవసర ల్యాండింగ్‌కు ప్రయత్నించి విఫలం కావడంతో మంటలు చెలరేగి ప్రమాదభరితమైన లాండింగ్ జరిగిందని కజక్ రవాణా మంత్రిత్వశాఖ ప్రకటించింది. ప్రభుత్వ ఎయిర్‌లైన్స్ అయిన అజర్ బైజాన్ ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటన చేస్తూ ఎంబ్రాయిర్ 190 విమానం 62 మంది ప్రయాణీకులు, ఐదుగురు సిబ్బందితో వెళుతున్నట్లు ప్రకటించింది. అయితే కజక్ రవాణ మంత్రిత్వశాఖ మాత్రం 37 మంది ప్రయాణీకులు అజర్‌బైజాన్ నుంచి ఆరుగురు కజకిస్తాన్;ముగ్గురు కిర్గిజ్‌స్థాన్; 16 మంది రష్యానుంచి వెళుతున్నారని తెలిపింది. క్రాష్‌అయిన ప్రాంతంలో రక్షణ సహాయ కార్యక్రమాలను ప్రారంభించినట్లు కజక్ రవాణ శాఖ వెల్లడించింది. ప్రత్యేక వైద్యనిపుణులతో కూడిన ప్రత్యేక విమానాన్ని కజక్ రాజధాని ఆస్తానాకు పంపించామని అజర్‌బైజాన్ ప్రకటించింది. స్థానిక అధికారులు మాట్లాడుతూ 14 మంది క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లామని, ఐదుగురిని ఐసియులో చేర్చినట్లు తెలిపారు. ప్రమాదం జరగక్కుండా విమానాన్ని లాండింగ్‌చేసే లక్ష్యంతో పైలట్ ముందు ఆక్టౌకు విమానం మళ్లించాడని, ఒక పక్షి విమానాన్ని ఢీకొనడంతో అత్యవసర పరిస్థితి ఏర్పడి ల్యాండింగ్‌కు వీలుకాకుండా క్రాష్ ల్యాండింగ్ అయిందని తెలిపారు. గ్రౌండ్‌మీదికి పడుతూనే అగ్నిగుండం మాదిరిగావిమానంనుంచి మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన విడియోలు అంతర్జాతీయంగా వైరల్ అయ్యాయి. రెక్కలు తెగిపోయయాని, విమానం ముందుభాగం పూర్తిగా దెబ్బతిన్నట్లు విడియోలు స్పష్టంచేస్తున్నాయి. పచ్చికబయళ్లలో విమానం పడిందని, అయితే విమానం రంగులు, రిజిస్ట్రేషన్ నంబరు సాయంతో గుర్తించినట్లు కజక్ అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24.డాట్‌కామ్ వివరాల ప్రకారం అక్టౌ విమానాశ్రయానికి చేరుకుంటున్న తరుణంలోనే ఎగుడుదిగుడు సంభవించిందని దీనితో ఒక్కసారిగా వేగంగా కిందకు పడిపోయినట్లు వెల్లడించింది. జిపిఎస్ కూడా జామ్ అయిందని అందువల్లనే విమానం అడిఎస్–బి డేటాను ట్రాన్స్‌మిట్ డేటా సక్రమంగా రాలేదన్నారు. ఈ డేటా సక్రమంగా వెళితే విమానం ట్రాకింగ్ వెబ్‌సైట్ల సాయంతో ట్రాక్‌చేసి రూటు మళ్లించే అవకాశాలున్నాయని తెలిపారు. అయితే ఈప్రాంతంలో రష్యా జిపిఎస్‌ను జామింగ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ ప్రమాదంపై అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ ప్రకటన చేస్తూ ఎప్పటికప్పుడుసమాచారం అందిస్తామని ప్రకటించింది.

**పక్షిఢీకొనడంవల్లనే అజర్‌బైజాన్ విమాన ప్రమాదం**

అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జె2–8243లో కీలకవ్యవస్థలన్నీ విఫలం కావడంతోనే ప్రమాదం జరిగిందని నిపుణుల అనుమానం. ఈ విమానం బాకునుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నీ నగరానికి వెళుతుండగా కజకిస్తాన్‌లోని ఆక్టౌలో కూలిపోయింది. వేగంగా కిందికి దూసుకొచ్చి నేతలను ఢీకొని ముక్కలుగా విరిగి పోయింది. విమానంలోని కంట్రోల్స్ బ్యాకప్ సిస్టమ్స్ విఫలం అయ్యాయని ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగానే ఈప్రమాదం జరిగిందని తెలుస్తోంది. తొలుత ఈ విమానాన్ని ఒక పక్షిని ఢీకొనడంతో పైలట్లుఅత్యవసరంగా ల్యాండింగ్‌కు ప్రయత్నించినట్లు రష్యా ఏవియేషన్ వాచ్‌డాగ్‌ను ప్రస్తావిస్తూ వార్తాసంస్థ వెల్లడించింది. అయితే ఎయిర్‌లైన్స్ మాత్రం ఆక్టౌకు మూడు కిలోమీటర్ల దూరంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌చేసిందని అదనపు వివరాలు అందగానే తెలియజేస్తామని వివరించింది.



## క్రిస్మస్ వేడుకల్లో వ్యోమగాములు

**న్యూయార్క్,డిసెంబరు 25:** అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా క్రిస్మస్ వేడుకల్లో మునిగితేలారు. తాము సైతం విధులకు హాజరుకాబోమని సెలవు పెడుతున్నట్లు ఇంటర్నేషనల్‌స్పేస్ స్టేషన్‌లోని వ్యోమగాములు, కాస్మోనాట్స్ స్పష్టంచేసి ఆ వేడుకల్లో మునిగిపోయారు. క్రిస్మస్, కొత్త సంవత్సరంకోసం ఇప్పటికే ప్యాక్‌చేసి పంపించిన ఆహార పదార్ధాలు తినేందుకు నోరూరిపోతోందంటూ అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ చెప్పారు. ఐఎస్‌ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాముల బృందం క్రిస్మస్ రోజున తమ రోజువారి శాస్త్రీయ పరిశోధనలు ప్రయోగాలను కాసేపు పక్కనపెట్టి సంబరాల్లో తేలిపోయారు. ఐఎస్‌ఎస్‌కు వచ్చిన స్పేస్‌ఎక్స్ డ్రాగన్ 2700కిలోల కార్గోలో వారికోసం విడివిడిగా వారికుటుంబసభ్యులు బంధువులు స్నేహితుల నుంచి గిఫ్ట్‌లు వచ్చాయి. స్పెషల్ మీల్స్ తింటూ కుటుంబంతో విడియోకాల్స్ మాట్లాడుతూ వ్యోమగాములు సంబరపడుతున్నారు. ఇప్పటికే హాలిడేమూడ్ తెస్తూ సునీత డాన్ పెటిట్‌లు శాంటాక్లజ్ టోపీలుధరించిన ఫోటోను షేర్‌చేసారు. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో ఐఎస్‌ఎస్‌కు వచ్చిన సునీతా తాము వచ్చిన వ్యోమనౌకలో హీలియం లీకేజి కారణంగా తిరిగి భూమికి రాలేక అక్కడే ఉండిపోయిన సంగతి తెలిసిందే. వీరందరికీ ఇపుడు క్రిస్మస్, కొత్తసంవత్సర వేడుకలు ఆటవిడుపుగా ఉన్నాయి.

## పార్లమెంట్ వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటు ఆవరణ సమీపంలో ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తు తెలీని వ్యక్తి ఒంటికి నిప్పంటించుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. తీవ్ర గాయాలైన ఆతడిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలం వద్ద పోలీసులు పెట్రోల్‌ను గుర్తించారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పట్‌కు చెందిన జితేంద్ర అనే వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆత్మహత్యకు ఎందుకు ప్రయత్నించాడనే వివరాలుమాత్రం ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న ఢిల్లీపోలీసులు ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలానికిచేరుకుని దర్యాప్తుచేస్తున్నారు.

# అతిత్వరలోనే సిఎంను అరెస్టుచేస్తారు

## ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్య



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ముఖ్యమంత్రి అతిశిమోర్లేనాను త్వరలోనే అరెస్టుచేస్తారని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సంచలన ప్రకటనచేసారు. మా ముఖ్యమంత్రి అతిశిని త్వరలోనే అరెస్టు చేసేందుకు కుట్రలు ముమ్మరం అయ్యాయని ఆయన సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ఆప్ తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన వంటి పథకాలు కొందరికి నచ్చలేదని, దీనితో ఒక తప్పుడు కేసులో త్వరలో ముఖ్యమంత్రిని అరెస్టుచేస్తారని పేర్కొన్నారు. అంతకంటే ముందు ఆప్ సీనియర్ నాయకుల ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తారని పోస్టులో వివరించారు. ఎన్నికల నేపథ్యంలో తాము మళ్లీ అధికారంలోకి వస్తే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతినెలా 2100 ఆర్థికసాయం చేస్తామని ఆప్ ప్రకటించింది. దీనితోపాటు సంజీవని యోజన కింద ఢిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికీ అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించింది.


మరోవైపు ఈ పథకాలకు సంబంధించి ఢిల్లీ వాసులను హెచ్చరిస్తూ వార్తపత్రికల్లో ప్రకటన ఒకటి వచ్చింది. మహిళా సమ్మాన్ కింద ఢిల్లీ మహిళలకు 2100 ఇస్తామని ఒక రాజకీయ పార్టీచెపుతోందని ఈ పథకానికి సంబంధించి మా దగ్గర ఎలాంటి సమాచారం లేదు. ఢిల్లీ ప్రభుత్వం అలాంటి స్కీంను నోటిఫైచేయలేదని ఆ ప్రకటన సారాంశం. అంతేకాకుండా ఢిల్లీలో ప్రభుత్వఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలో సంజీవని పథకం లేదు. ఈ పథకానికి సంబంధించి వృద్ధుల వ్యక్తిగత సమాచారం లేదా డేటాను సేకరించే అధికారం ఎవ్వరికీ ఇవ్వలేదని మహిళా శిశు అభివృద్ధి, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలు వెల్లడించాయి. ఈప్రకటన క్రమంలోనే కేజ్రీవాల్ ఈవిధంగా వ్యాఖ్యలుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిబిఐ, ఇడి అధికారుల సమావేశం జరిగిందని ఆసందర్భంగా సిఎంను తప్పుడు కేసులో అరెస్టు చేయాలనుకుంటున్నట్లు మాట్లాడుకున్నారని ఆస మాచారం తమ వద్ద ఉందని అన్నారు. సిఎం అతిశి మాట్లాడుతూ కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి బిజెపి ఈ నోటీసులు ప్రచురించిందని ఆ అధికారులపై చర్యలు తీసుకుంటామని ఢిల్లీలో మహిళలకు ఉచిత బస్సుసర్వీసు నిలిపివేసేందుకు నాపై తప్పుడు కేసుపెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని మావద్ద సమాచారం ఉందని, వారు నన్ను అరెస్టుచేసినా నాకు న్యాయవ్యవస్థ, రాజ్యాంగంపై నమ్మకం ఉందని, బెయిల్ తీసుకుని బయటకు వస్తానని స్పష్టంచేసారు.

## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

### స్పేడెక్స్‌ల ప్రయోగంలో ఇస్రో మరో పరిశోధన



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 30న రాత్రి ప్రయోగించే స్పేడెక్స్ ఉపగ్రహాలతో ఇస్రో మరో కీలక పరిశోధన చేపట్టనుంది. అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం ఈ ప్రయోగంలో కీలకంగా మారనుంది. భవిష్యత్‌లో భారత్ ఆధ్వర్యంలో నిర్మించనున్న స్పేస్ స్టేషన్‌కు ఇది మార్గదర్శి అవుతుందని భావిస్తున్నారు. స్పేడెక్స్ ఉపగ్రహాలు అంటే స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్‌గా చెప్తున్నారు. పిఎస్‌ఎల్‌వి–సి60 రాకెట్ ద్వారా ఈ నెల 30న రాత్రి 9.48 గంటలకు జరపనున్న ప్రయోగంలో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను పంపిస్తున్నారు. వీటిని కొంచెం కొంచెం దూరంలో కక్ష్యలో విడిచిపెట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఇది క్రమేణా రెండు ఒక్కచోటికి చేరి అనుసంధానం జరిగేలా శాస్త్రవేత్తలు పరిశోధన చేయడం లక్ష్యం. ఇది విజయవంతమయితే మరిన్ని ప్రయోగాల ద్వారా ఈ డాకింగ్ సిస్టం పరిశీలిస్తారు. ఏమయినా లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని మళ్లీ మళ్లీ ఇటువంటి ప్రయోగాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. ఇదిలావుంటే ఈ రాకెట్లోని నాలుగవ దశలో 24 చిన్న ఉపకరణాలను ప్రవేశపెట్టి అంతరిక్షంలోకి చేరుస్తున్న విషయం తెలిసిందే.



## గ్రామాలే లక్ష్యంగా అఫ్గాన్‌పై పాకిస్థాన్ దాడులు

### మృతుల సంఖ్య 46కు చేరినట్లు వెల్లడి

**కాబూల్, డిసెంబరు 25:** అఫ్గానిస్తాన్‌పై పాకిస్తాన్ చేసిన వైమానిక దాడుల్లో మృతుల సంఖ్య 46కు చేరినట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలోనాలుగు గ్రామాలే లక్ష్యంగా వైమానిక దాడులు జరిగాయి. ఇందులో 46 మంది చనిపోగా మరో ఆరుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉందని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. ఈ దాడులను అనాగరిక చర్యగా తాలిబన్ రక్షణశాఖ పేర్కొంది. వీటికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ దాడుల్లో వజీరిస్థానీ శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు సమాచారం. అఫ్గాన్‌ను తాలిబన్లు ఆక్రమించు కున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలి బన్ వర్గాలు ఖండిస్తున్నాయి. మార్చి నెలలోనూ అఫ్గాన్‌పై వైమానిక దాడులు చేసిన పాక్ తాజాగా మరోసారి ఈ దాడులకు పాల్పడింది. అయితే వీటిపై పాక్ నుంచి మాత్రం ఎటువంటి ప్రకటన రాలేదు.

# ఒడిశా గవర్నర్ రఘువర్‌దాస్ రాజీనామా

## క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలన్నదే లక్ష్యం



**రాంచి, డిసెంబరు 25:** ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన సోషల్ మీడియాలో పోస్టుచేసిన ప్రకటన ప్రకంపనలు రేపింది. సుదీర్ఘకాలంగా ఆయన మళ్లీక్రియాశీలక రాజకీయాల్లోకి రావాలనే భావిస్తుండటం ఈ క్రమంలో ఆయన్ను ఒడిశా గవర్నర్‌గా నియమించడం వంటివిజరిగాయి. అంతకు ముందు సెప్టెంబరు 11వతేదీ రఘుబర్‌దాస్ తన ప్రొఫైల్ పిక్ కలర్‌ను కూడా మార్చారు. సోషల్‌మీడియా ఫేస్‌బుక్, ఎక్స్ ఖాతాల్లో రంగులను మార్చివేయడం పలు ఊహాగానాలకు తావిచ్చింది. జార్ఖండ్ రాజకీయాల్లోకి మళ్లీ రానున్నట్లు ఆయనరాజీనామా ప్రకటన స్పష్టంచేస్తోంది. తన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై ప్రొఫైల్ చిత్రాన్ని ఆకుపచ్చ, కాషాయరంగులోకి మార్చివేసారు. సోషల్‌మీడియాలో ఈ సమాచారం వైరల్ కాగానే వెంటనేమార్చివేసారు. దాస్ ఎన్నికల్లో తన పాత స్థానం జంషెడ్‌పూర్ ఈస్ట్‌నుంచే పోటీచేస్తారని ఇటీవలి ఎన్నికల్లో భావించారు. అయితే అనుకోని కారణాలతో తన కోడలిని అక్కడినుంచి పోటీకి దించారు. రాష్ట్రపతిభవన్ కూడా రఘుబర్‌దాస్ రాజీనామాను ఆమోదించినట్లుప్రకటించింది. దీనితో డాక్టర్ కంభంపాటి హరిబాబును ప్రస్తుతం ఆయన ఉన్న మిజోరం నుంచి బదలాయించి ఒడిశా గవర్నర్‌గా నియమించారు. రాజ్యాంగ పదవినుంచి దిగిపోయి క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలనే చూస్తున్నట్లు ఆయన వైఖరి కనిపిస్తోంది. అయితే బిజెపి హైకమాండ్ ఆయనకు ఏ పాత్ర ఇస్తుందన్నది తెలియరావడంలేదు. బిజెపిని రాష్ట్రంలో మరింత ఉత్తేజంగా మార్చేందుకు ఆయన మళ్లీ బిజెపి చీఫ్ పగ్గాలు చేపట్టవచ్చని భావిస్తున్నారు. 2013 అక్టోబరు 18న ఒడిశా గవర్నర్‌గా నియమితులయిన దాస్ అప్పటినుంచి అసంతృప్తితోనే ఉన్నట్లు సమాచారం.

అయితే గిరిజన ఓటర్ల మధ్య ఉన్న అసంతృప్తితో బిజెపి ఓటమి చవిచూసింది. ఆనాడు రఘుబర్‌దాస్ ప్రభుత్వం సిఎన్టీ, ఎస్‌పీటీ చట్టాలను సవరించేందుకు ప్రయత్నించడమే బిజెపి ఓటమికి కారణం అని చెపుతున్నారు. రఘుబర్‌దాస్‌ను ఒడిశాకు పంపించి జార్ఖండ్‌లోమాజీ సీఎం బాబూలాల్ మరాండికి స్వేచ్ఛ ఇచ్చింది. మరాండి తన పార్టీజెవిఎంను 2020లోనే బిజెపిలో విలీనంచేసారు. అయితే మరాండి సారథ్యంలో బిజెపి మళ్లీ అధికారంలోకి రాలేకపోయింది.

అయితే రాష్ట్రంలో బిజెపిని మళ్లీపునరుత్తేజం చేయాలని 74శాతం ఉన్న గిరిజేతర ఓటర్లను ఏకీకృతంచేయాలన్న డిమాండ్ ఉంది. గిరిజనులు రాష్ట్రజనాభాలో 26శాతం ఉన్నారు. వీరంతా కూడా జెఎంఎం అధీనంలోని సంకీర్ణ కూటమికి మద్దతునిచ్చారు.

# నేనొచ్చాక మరణశిక్ష అమలుచేసి చూపిస్తా

## రిపబ్లికన్ కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 25:** అధ్యక్ష బాధ్యతలనుంచి వైదొలుగుతున్న డెమొక్రటిక్ పార్టీనేత అధ్యక్షుడు జోబైడెన్ ఫెడరల్ మరణశిక్షను ఎదుర్కొంటున్న40 మంది ఖైదీల్లో 37 మందికి శిక్ష తగ్గించారు. ఈ చర్యను కాబోయేఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఆయన సోషల్‌మీడియాలో పోస్టు పెడుతూ జోబైడెన్ దేశంలోని 37 మంది హంతకులకు మరణశిక్షను తగ్గించారని, నేను బాధ్యతలు స్వీకరించిన వెంటనే రేపిస్టులు, హంతకులకు మరణశిక్ష అమలుచేయాలని న్యాయశాఖను ఆదేశిస్తానని, ఈచర్య అమెరికన్ ప్రజలను రక్షిస్తుందని అన్నారు. దేశంలో మళ్లీ శాంతిభద్రతలు పునరుద్ధరిస్తానని అన్నారు. మరణశిక్షలకు సంబంధించి అమెరికాలో ఆయా రాష్ట్రాల్లోవేరువేరు నిబంధనలున్నాయి. కొన్ని రాష్ట్రాలు మాత్రమే వీటిని అమలుచేస్తున్నాయని తోటి ఖైదీలను హతమార్చినవారు బ్యాంకు దోపిడీల్లో హత్యలకు పాల్పడిన వారికి వీటిని అమలుచేస్తోంది. ఇలా 1988 నుంచి 2021 వరకూ మొత్తంగా 79 మందికి ఈ శిక్షపడినప్పటికీ అత్యంత అరుదుగా వీటి అమలు కొనసాగుతోందన్నారు. మొత్తంగా ఇప్పటివరకూ 16 మందికి మాత్రమే శిక్ష అమలుచేసారు. 2003నుంచి ట్రంప్‌తొలిసారి అధికారంలోకి వచ్చేవరకూ ఫెడరల్ ఖైదీలకు మరణశిక్ష అమలుచేయలేదు. కానీ ఆయన అధికారం చేపట్టిన తొలి ఆరునెలల్లోనే 13 మందికి శిక్ష అమలుచేయడం గమనార్హం. చివరిగా 2021 జనవరి 16న మరణశిక్ష అమలయింది. ప్రస్తుతం 40మంది ఈ జాబితాలో ఉంటే వీరిలో 37 మందికి జోబైడెన్ క్షమాబిక్షప్రసాదించారు. బోస్టన్ మారథాన్ బాంబుదాడికేసులో ఉన్న దోషితో సహా ముగ్గురికి ఉపశమనం లభించలేదు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో 23 రాష్ట్రాలు మరణశిక్షను పూర్తిగారద్దుచేయగా ఆరు రాష్ట్రాలు వీటిని తాత్కాలికంగా నిలిపివేసాయి. మొత్తం 2024లోనే దేశవ్యాప్తంగా 25 మరణశిక్షలు అమలుచేసినట్లు నివేదికలున్నాయి.

## ఉక్రెయిన్‌పై రష్యా భారీగా క్షిపణి దాడులు



**కీవ్, డిసెంబరు 25:** క్రిస్మస్ వేళ ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఖర్కీవ్ నగరంపై క్షిపణులతో భారీగా దాడులు చేసింది. ఈ విషయాన్ని ఆ నగర మేయర్ ఇగోర్ టెరెకోవ్ వెల్లడించారు. ఖర్కీవ్‌పై భారీగా క్షిపణి దాడులు జరుగుతున్నాయి. పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంకా నగరంవైపు బాలిస్టిక్ క్షిపణులు వస్తూనేఉన్నాయి అని ఇగోర్ తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నామన్నారు. మరోవైపు తాము ఉక్రెయిన్ నుంచి వచ్చిన 59 డ్రోన్లను కూల్చివేశామని రష్యా రక్షణశాఖ తెలిపింది. కొన్ని నెలలుగా తూర్పు ఉక్రెయిన్‌లోకి పుతిన్ సేనలు చొచ్చుకొని వెళుతున్నాయి. అమెరికా కొత్త అధ్యక్షుడు అధికారం చేపట్టేలోగా సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని రష్యా యోచిస్తున్నట్లు సమాచారం. ఈ యేడాది ఉక్రెయిన్‌కు చెందిన 190 ప్రాంతాలను ఆక్రమించినట్లు మాస్కో ప్రకటించుకుంది. అదే సమయంలో మానవ వనరులు, ఆయుధాల కొరత ఎదుర్కొంటున్న జెలెన్‌స్కీ సేనల దూకుడు తగ్గింది.

**వెల్లడించిన రష్యా రక్షణశాఖ**

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధంగా ఉన్నామన్న రష్యా ఇందుకోసం ఎవరితోనైనా చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ముందస్తు షరతులు పెట్టబోమని చెప్పారు. మూడేళ్లుగా జరుగుతోన్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధా నికి తాను ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన తరువాత ట్రంప్ పలుమార్లు వెల్లడించారు. ఆయన అధికారం చేపట్టిన తరువాత యుద్ధం ఆగుతుందా, శాంతి ప్రక్రియకు ఎలాంటి ప్లాన్ అమలు చేయనున్నారో తెలియాల్సి ఉంది.

## మహా కుంభ్‌మేళాకు అండర్‌వాటర్ డ్రోన్లు

**లక్నో, డిసెంబరు 25:** ప్రయాగరాజ్‌లో జరిగే మహా కుంభ్‌మేళాకోసం ఉత్తర ప్రదేశ్‌ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. ఈ క్రమంలో గంగా నదిలో అండర్‌వాటర్‌డ్రోన్‌ను అధికారులు పరీక్షించారు.

మహాకుంభ్‌ను విజయవంతం చేసేందుకు యుపి ప్రభుత్వం కొత్త టెక్నాలజీ ఉపయోగిస్తోంది. తొలిసారిగా అండర్‌వాటర్ డ్రోన్‌ను పరీక్షించామని, ఇది నీటి అడుగున ఉన్న వస్తువులను కూడా గుర్తిస్తుందని అన్నారు. ఎవరైనా నీళ్లలోమునిగిపోతే వెంటనే డైవర్ల సాయంతో ఆప్రాంతానికి చేరుకోగలుగుతారని అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వరకూ ఈ మహాకుంభ్‌మేళా కొనసాగుతోంది. ప్రతి 12 ఏళ్లకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది యాత్రీకులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. ఈ సారి దాదాపు 45 కోట్లమంది యాత్రీకులు సాధువులు సన్యాసులు పర్యాటకులు రానున్నట్లు యుపి ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# అమెరికాకు భారతీయులను అక్రమంగా తరలిస్తున్న వారిపై నిఘా!



**ఒట్టావా, డిసెంబరు 25:** సరిహద్దుల నుంచి అమెరికాలోకి భారతీయులను అక్రమంగా తరలించేందుకు సంబంధించి డబ్బులు చేతులు మారిన మనీలాండరింగ్ కేసులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా కెనడాలోని కొన్ని కాలేజీలు, భారత సంస్థల పాత్రపై విచారణ చేపట్టనట్లు దర్యాప్తు సంస్థ వెల్లడించింది. 2022 జనవరి 19న గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం కెనడా సరిహద్దు నుంచి అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తున్న సమయంలో తీవ్రమైన శీతల వాతావరణం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆధారంగా చేసుకుని ఇడి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద ఇడి కేసు నమోదు చేసింది. నిందితులు మానవులను అక్రమంగా తరలించే సంస్థలతో కలిసి కుట్ర పన్ని భారత ప్రజలకు మాయమాటలు చెప్పి వారిని దేశ సరిహద్దులు దాటిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాంటివారిని కెనడా మీదుగా అమెరికాకు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం కెనడా, అమెరికా విశ్వవిద్యాలయల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని, విదేశాల్లో స్థిరపడాలని కోరుకునే భారతీయులను ట్రాప్ చేస్తున్నట్లు తమ దర్యాప్తులో కనుగొన్నామన్నారు. ఈ వ్యవహారంలో ఒక్కో వ్యక్తి నుంచి రూ.55 నుంచి 60 లక్షల వరకు వసూలుచేసినట్లు వెల్లడించారు. కానీ, విద్యార్థి వీసాపై కెనడాకు వెళ్లినవారు అక్కడి విశ్వవిద్యాలయాల్లో చేరట్లేదన్నారు. దీంతో కాలేజీలు వారి నుంచి తీసుకున్న అడ్మిషన్ ఫీజును తిరిగి ఆయా వ్యక్తుల ఖాతాల్లో జమ చేసేవారని తెలిపారు. ఇందుకు సంబంధించిన సమాచారం కోసం ఈ కేసులో ముంబయి, నాగ్‌పూర్, గాంధీనగర్ వంటి 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నట్లు ఏజెన్సీ తెలిపింది. విదేశాల్లోని యూనివర్సిటీల్లో భారతీయులకు ప్రవేశం ఇప్పించడానికి ముంబయి, నాగ్‌పూర్‌లో ఉన్న రెండు సంస్థలు పని చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. వీరు ఏటా దేశంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 35 వేల మంది విద్యార్థులను దేశం దాటిస్తున్నారని తెలిపారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప

### - 26 మందితో నూతన జిల్లా కమిటీ - కలిసి వచ్చే శక్తులతో ఐక్య ఉద్యమాలు చేయాలని నిర్ణయం



సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

**అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**అనంతపురం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప ఎంపికయ్యారు. ఎన్నో ఏళ్లుగా సిపిఎం పార్టీ లోనూ, అను బంధ సంఘా ల్లోనూ చేసిన ఉద్యమాల ఫలితంగా ఓ.నల్లప్ప సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. 26 మందితో సిపిఎం జిల్లా కమిటీ ఎంపికైంది. వడ్డిపల్లి నల్లప్ప (ఓ.నల్లప్ప) స్వగ్రామం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ నగర్. తిరుపతిలోని ఎస్వి యూనివర్సిటీలో ఎంకాం చదివారు. 1992లో అక్షరాస్యత ఉద్యమంలో సాధారణ కార్యకర్తగా ఓ.నల్లప్ప పనిచేశారు. 1996లో పాత్రికేయునిగా పని చేసి, 1997లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎంపికయ్యారు. 1999లో శింగనమల శాసనసభకు పోటీచేశారు. సిపిఎం కేంద్ర కార్యాలయంలో పని చేశారు. 2002 నుంచి 2015 వరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేశారు. 2015 నుంచి ఇప్పటి వరకు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2021 కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంపికయ్యారు. 1997 నుంచి జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారు. 1997 నుంచి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, 2008 నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా ఉన్నారు. గత రెండు రోజుల పాటు అనంతపురం జిల్లాలో జరిగిన సిపిఎం జిల్లా మహా సభల్లో జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప ఎంపికయ్యారు. నల్లప్ప ఎంపిక పట్ల సిపిఎం సానుభూతిపరులు, ఆ పార్టీ శ్రేణులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగిన జిల్లా 14వ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 215 మంది ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలు చర్చించారు. ఈ మహా సభలకు పరిశీలకులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బోయ వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, వి.రాంభూపాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మహా సభల్లో 11 తీర్మాణాలు చేశారు.

హెచ్ఎల్‌సి ఆధునీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, పంట కాలువల నిర్మాణం, చెరువులు, కుంటల మరమ్మత్తులు చేపట్టాలి తదితర సమస్యలపై తీర్మాణాలు చేశారు. జిల్లా అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రతియేడాది 5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేయడంతో, స్వతంత్ర్యంగా ఆందోళన చేయడంతోపాటు కలిసి వచ్చే శక్తులతో

ఐక్య ఉద్యమాలు చేపట్టాలని మహా సభలో తీర్మాణం చేశారు. ఈ మహాసభలో సీపీఎం అనంతపురం జిల్లా కమిటీ 26 మందితో నూతన కమిటీని ఎన్నుకుంది.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. భారత్‌లోనూ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు చర్చిలకు పెద్దఎత్తున వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా క్రిస్టియన్లు అందరూ చర్చిలకు చేరుకున్నారు. దీంతో ప్రత్యేక పార్థనలు చేస్తున్న పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు, గొప్పతనాన్ని భక్తులకు వివరిస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదరులకు పలువురు ప్రముఖులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సహా కూటమి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండగ దినమని సీఎం చంద్రబాబు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రేమ మార్గంలో ఎవ్వరి మనస్సునైనా జయించవచ్చని తన జీవితం ద్వారా జీసస్ నిరూపించారని సీఎం కొనియాడారు. క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే అందరి ముందున్న కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని సీఎం పిలుపు నిచ్చారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దామంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్ అని ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరు కుంటున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు లోకేశ్. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో మన సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్ అన్నారు.

# ప్రజలకు తడిచెత్త పొడిచెత్త బుట్టలు పంపిణీ

**తొట్టంబేడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త** క్లీన్ అండ్ గ్రీన్ శ్రీకాళహస్తి లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని ఎంఎల్ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి వెల్లడించారు. శ్రీకాళహస్తిలో ఇంటింటికి చెత్తసేకరణ కోసం తడి చెత్త, పొడిచెత్త సేకరణకు ప్రత్యేక బుట్టలను ఎంఎల్ఏ ఆదేశాల మేరకు మండలంలోని కారాకొల్లు పంచాయతీలో మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు వాడవల్లిజయచంద్ర నాయుడు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఏ అన్నారు. శ్రీకాళహస్తిలో పారిశుధ్యం నెలకొల్పే దానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోజా, నీటి సంఘ అధ్యక్షుడు చెంగమ నాయుడు, మాజీ సర్పంచ్ రమణయ్య, వనజమ్మ, రేఖ, నీరజ, బత్తెయ్య, శ్రీనివాసులు, మణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు సీడాప్, బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సరికొత్త కార్యక్రమం

### 10 వేల మంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రణాళిక



సరికొత్త కార్యక్రమం అమలుపై జరిగిన కార్యక్రమందృశ్యం

**విజయవాడ, డిసెం బరు25,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధిని సాధించేలా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్), బీసీ సంక్షేమ శాఖ సంయుక్తంగా జనవరి నుంచి సరికొత్త నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాయి. గ్రామీణ మహిళలు గార్మెంట్ రంగంలో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేలా రూపకల్పన చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం అమలుపై సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితతో సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి చర్చించారు. జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా 10వేల మంది గ్రామీణ మహిళలను ఈ పథకంలో భాగస్వాములుగా ఎంపిక చేస్తారు. వారందరికీ 45 రోజులపాటు గార్మెంట్ రంగంలో మెళకువలు నేర్చుకునేలా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు సీడాప్, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో నాణ్యమైన జుకీ మెషిన్లు ( అందజేస్తారు. శిక్షణ పూర్తయిన అనంతరం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఆయా పరిశ్రమలతో అనుసంధానించేందుకు సెంచూరియన్ యూనివర్సిటీ పనిచేయనుంది. పరిశ్రమల నుంచి ఆర్డర్లు అందిన తర్వాత, మహిళలకు పీసువర్క్ ఆధారంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమల సహకారంతో, మహిళలు గార్మెంట్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు కావాల్సిన అన్ని వనరులు ఈ పథకం ద్వారా అందించబడతాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ మల్లికార్జున, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ విజయ్ కుమార్, సెంచూరియన్ యూనివర్సిటీ నుంచి జేఎం రావు తదితరులు పాల్గొన్నారు.

# లూథరన్‌చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ప్రత్యేక ఆకర్షణగా క్రిస్మస్ ట్రీ - శాంతాక్లాజ్

**తొట్టంబేడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త** ప్రపంచ వ్యాప్తంగా జరిగే పండుగల్లో క్రిస్మస్ పండుగ ఎంతో ముఖ్యమైంది. పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణం సర్వమత సమ్మేళనాలకు నిలయం. ఏపండుగ వచ్చినా సరే కులమతాలతో సంబందం లేకుండా చేసుకుంటారు. ఈనేపథ్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక కాసాగార్డెన్ సమీపంలో ఉన్న పురాతన లూథరన్ చర్చిలో ఫాస్టర్ రెవ.ఎం.మైకెల్‌బాబు ఆధ్వర్యంలో అడకమిక్ కమిటీ రికార్డింగ్ కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్, ఫైనాన్స్ కార్యదర్శి పి.మోహన్ సుందరం, సభ్యులు సి.రవికుమార్, ఎ.డేవిడ్‌ఆధ్వర్యంలో చర్చిని విద్యుత్ వెలుగుల్లో అద్భుతంగా అలంకరణ చేపట్టారు. ఎన్నడూ లేని విధంగా ఈఏడాది చర్చిలో క్రిస్మస్ ట్రీ, శాంతాక్లాజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. అనంతరం ఫాస్టర్ రెవ.మైకెల్‌బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ ట్రీని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. చర్చిలో ఉదయం 11గంటల నుంచి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు, చీరలును అందించారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని చర్చిఫాస్టర్ ఏలుమలై అన్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోఉన్న చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తయారుచేసిన కేక్‌ను

కట్‌చేసి చర్చిలోఉన్న చిన్నారులకు, క్రైస్తవసోదరులకు పంచిపెట్టారు. అనంతరం ఫాస్టర్ ఏలుమలై మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని అందరు పాటించాలన్నారు.

# యూరోకిడ్స్‌లో ఘనంగా క్రిస్మస్

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త** విక్రమ్ విద్యాసంస్థల్లో భాగంగా యూరోకిడ్స్ స్కూల్‌లో మేరీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకు న్నారు. లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషమన్నారు. ఈసందర్భంగా విక్రమ్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర రోజున క్రిస్మస్ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి నడవడిక, నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. అలాగే ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం చిన్నారులు శాంతాక్లాస్ మరియు వివిధ డ్రస్సులతో డ్యాన్సులతో అందరినీ ఆకట్టుకున్నారు.

# తెరపైకి మళ్లీ పరకామణి ఉద్యోగి స్కామ్ రగడ

### - వందకోట్లు విదేశీ కరెన్సీ కుంభకోణమంటూ ఫిర్యాదు

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు కానుకలుగా సమర్పించే ముడుపుల్లో విదేశీ కరెన్సీని ఓ ఉద్యోగి తనచేతి వాటంతో సుమారు వందకోట్లు రూపాయలు స్కామ్ చేశాడనే పాతకేసు మళ్ళీ తెరపైకి వచ్చింది. దేవునిపేరు చెప్పి గుడిలోని లింగాన్ని మింగేశారనే వాదనతో ఏడుకొండల స్వామి ఆలయంలో స్వామివారికి కైంకర్యాలు ,సేవలు పర్యవేక్షించే పెద్దజీయర్‌స్వామి మఠంలో పనిచేసే ఓ ఉద్యోగి తన పలుకుబడితో పరకామణిలో వందకోట్ల రూపాయలు విలువైన విదేశీకరెన్సీని ఎత్తుకెళ్ళాడని తాజాగా టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. మంగళవారం జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో రవికుమార్ అనే ఉద్యోగిపై ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు ఫిర్యాదు చేయడం, సమగ్ర విచారణ చేయాలని కోరడం ఇప్పుడు సంచలనంగా మారింది. గత ఏడాది ఆయన కుంభకోణం విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో పట్టుబడినపుడు వెలుగుచూసినా అప్పటి వైసిపి ప్రభుత్వ పెద్దలు,

అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరు విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు ఈ కేసును లోక్‌అదాలత్‌లో రాజీచేశారని,ఇందుకు వందలకోట్లు చేతులు మారాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంతేగాక ఈ కేసు పునర్విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమలలో పరకామణిలో పనిచేసిన ఆ ఉద్యోగి ఆస్తులు కూడా అంతకంతకూ కూడబెట్టారని, ఆయనపై విజిలెన్స్ విచారణ చేస్తే ఆయన వెనుక ఉన్న దేవుని సొమ్ము బొక్కేసిన వాళ్ళు బయటకు వస్తారని ఆయన చెప్పారు.

# నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు యాంత్రిక లోపం..

### సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం

### గుండెపోటుతో ముస్తఫా అనే కార్మికుడు మృతి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 25,ప్రభాతవార్త** బెంగళూరు నుంచి నాందేడ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన రైలు బోగీలో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని మరమత్తులు నిర్వహించే విభాగానికి చెందిన విధి నిర్వహణలో ఉన్న ముస్తఫా(50)అనే కార్మికుడు గుండెపోటుకు గురై హఠాన్మరణం గావించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బెంగళూరు నుంచి నాందేడ్ వెళ్లే నంబర్ 16593 నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం దక్షిణ మధ్య రైల్వే,గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-వాడి సెక్షన్‌లో కిలోమీటర్ నెంబర్ 447/28వద్ద ఉదయం 6.45గంటల సమయంలో రైలు గుంతకల్లు నుంచి బయలుదేరి 3కి.మీల దూరం వెళ్లగా రైలుకు చెందిన స్లీపర్ క్లాస్ బోగీ ఎస్-7బోగీకి చెందిన ఓ చక్రం యాంత్రిక లోపంతో ముందుకు వెళ్లలేక మొరాయించింది. విషయాన్ని పసిగట్టిన గార్డు సమాచారాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న అధికారులు సంబంధిత విభాగం సిబ్బందిని సంఘటన స్థలానికి పంపారు. సిబ్బంది శతవిధాల ప్రయత్నించినా రైలు బోగీకి చెందిన ఓ చక్రం ముందుకు కదలకపోవడంతో సదరు బోగీని రైలు నుంచి విడదీసి రైలు పంపడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని పై అధికారులకు తెలపడంతో నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లుకు వెనక్కి రప్పించి బోగీని రైలు నుంచి తొలగించారు. అనంతరం నాందేడ్ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు నుంచి 10.25గంటలకు బయలుదేరి వెళ్లింది. రైల్వే కార్మికుడి హఠాన్మరణం :- విధి నిర్వహణలో ఉన్న షేక్ మొహమ్మద్ ముస్తఫా(50)అనే సీనియర్ సెక్షన్ ఇంజనీర్(సిఅండ్‌డబ్ల్యు) విధులు నిర్వహిస్తున్న సమయంలో చాతిలో నొప్పిగా ఉందని సహచరులకు చెప్పడంతో స్థానిక రైల్వే ఆసుపత్రికి తరలించగా పనిఒత్తిడి తీవ్రతకు(స్ట్రెస్)గురైన ఆయన గుండెపోటుకు గురై మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు.

# చంద్రప్ప సారధ్యంలో వాజ్‌పేయికి నివాళులు

**తొట్టంబేడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త** మాజీ ప్రధాని కీర్తిశేషులు అటల్‌బీహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలను తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని 109వ పోలింగ్‌బూత్‌లో అధ్యక్షులు ప్రియాంక ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని అటల్‌బీహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాన్ని వార్డు సభ్యులతో కలసి ఏర్పాటు చేశారు. అనంతరం వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బూత్ అధ్యక్షులు అరుణ, గుత్తి త్యాగరాజు, నాని, జ్ఞానశేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బిసిలకు జగన్ అన్యాయం చేసారు, సిఎం చంద్రబాబు అండగా నిలిచారు: మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ...బీసీల ఫెడరేషన్ లు ఏర్పాటు చేసిన ఘనత అన్న నందమూరి తారక రామారావుది. నందమూరి తారక రామారావు పార్టీ పెట్టి బీసీలకు పెద్దపీట వేశారు. అన్న నందమూరి తారక రామారావు బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఎన్టీరామారావును స్ఫూర్తిగా తీసుకొని చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు పెద్దపీట వేశారు. జగన్ అధికారంలోకి రాక ముందు నా బీసీలు, నా బీసీలు అని గొంతు చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చాడు. జగన్ వస్తే జాబ్ వస్తుందని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత యువతను మోసం చేశాడు. జగన్ తన హయాంలో నా బీసీలు అని చెబుతూ హాస్టళ్లలో కనీస నిర్వహణ కోసం నిధులు ఇవ్వలేదు. చంద్రబాబు బీసీలను అక్కున చేర్చుకున్నారు. నా బీసీలు అని చెప్పిన వైసీపీ హాస్టల్ విద్యార్థులకు మినిమం మెయింటెనెన్స్ కూడా ఇవ్వలేదు. జగన్ ది అసమర్థ పాలన అయితే.. చంద్రబాబుది కార్యాచరణ పాలన. జగన్ కార్పొరేషన్ లు ఏర్పాటు చేశారు గానీ ఆ కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. మేం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ లకు నిధులు, విధులు కేటాయించాం. ప్రతి ఒక్కరిని వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీడ్ యాప్ ద్వారా పది వేల మందికి ఉపాధి చూపించబోతున్నాం. పౌల్ట్రీ, సీఫారమ్స్, మెడికల్ స్టోర్స్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ లలో యువతకు ట్రైనింగ్ ఇచ్చి వారు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే చేసే విధంగా ప్రణాళిక రచించాం. దీంతో పది వేల మందికి లబ్ది చేకూరనుంది. ఈ కార్యక్రమం జనవరి నుంచి మొదలుకానుంది. సీప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తో ఈ విషయాలను చర్చించాం. సెంచీరియన్ యూనవర్శిటీవారి వద్ద నుండి సూచనలు, సలహాలు తీసుకున్నాం. స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ పై కూడా చర్చించాం. ఇదొక మంచి ప్రభుత్వం అనడానికి మేం చేసిన మంచి పనులే నిదర్శనం.

# రాష్ట్రంలో కొత్తగా గ్రీన్ ఎనర్జీ పాలసీ

### విద్యుత్ అవసరాల కోసం మరిన్ని ప్లాంట్లు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణలో 2030 నాటికి స్వచ్ఛత, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో వున్నదని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో దీనికి సంబంధించి గ్రీన్ రెన్యువబుల్ ఎనర్జీ పాలసీపై భాగస్వాములతో జనవరి 3వ తేదీన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ, విదేశాల నుండి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు. హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండును అధిగమించేందుకు, జాతీయ స్థాయి లక్షాన్ని అందుకోడానికి ఈ పాలసీని ప్రతిపాదిస్తున్నామన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని తెలిపారు. అంతేకాకుండా వివిధ రంగాలలో విస్తరించి ఉన్న విభిన్న ఆర్థిక వ్యవస్థను కలిగి ఉందన్నారు. రాష్ట్రం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యాక్రమాల వలన, తెలంగాణ గరిష్ట విద్యుత్ డిమాండ్ 2023-24లో 15623 మెగావాట్లు ఉండగా, 2027-28లో 20968 మెగావాట్లకు, 2034-35లో 31809 మెగావాట్లకు పెరుగుతుం దని అంచనా వేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు 2023-24లో 85,644 మిలియన్ యూనిట్లు ఉండగా, 2027-28 లో 1,15,347 మిలియన్ యూనిట్లకు, 2034-35లో 1,50,040 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుందన్నారు.

# శ్రీతేజ్ కుటుంబానికి వేణు స్వామి సహాయం

### శ్రీతేజ్ త్వరగా కోలుకునేందుకు మృత్యుంజయహోమం

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 25,ప్రభాతవార్త:** సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న శ్రీతేజ్‌ను బుధవారం జ్యోతిష్యుడు వేణుస్వామి పరామ ర్శించారు. ఈ సంద ర్భంగా వేణు స్వామి మాట్లాడుతూ శ్రీతేజ్ కోలుకుం టున్నాడని, ఆక్సీజన్, వెంటీలేటర్ లేకుండా ఉన్నాడని, ఆయన తండ్రి స్పర్శకు స్పందిస్తున్నాడని వేణుస్వామి తెలియజేసారు. ఈ సందర్భంగా తనవంతుగా వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహా యాన్ని బాలుడు తండ్రి భాస్కర్ కు అందించినట్లు తెలిపారు. అలాగే శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని బాలుడి కోసం మృత్యుంజయ హోమం తన ఖర్చుతో నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా మరో సారి ఆయన అల్లు అర్జున్ జాతకంపై కామెంట్ చేసారు. శని ఉండటం వల్ల అల్లుఅర్జున్‌కు ఈ సంఘటన జరిగిందన్నారు. అతని జాతకం వచ్చే ఏడాది మార్చి 29వరకు బాగోలేదన్నారు. కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**శ్రీతేజను పరామర్శించిన జానీ మాస్టర్:** ప్రముఖ కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ బుధవారం సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను జానీ మాస్టర్ తన సతీమణితో కల్సి వచ్చి పరామర్శించాడు. త్వరగా కోలుకోవాలని తాను కోరుకుంటున్నానన్నాడు. ప్రతి ఒక్కరూ శ్రీతేజ్‌ను చూడాలని ఆరాట పడుతున్నారని, కొన్ని పరిధుల వల్ల కుదరడం లేదన్నారు. తమ కొరయో గ్రాఫర్స్ సొసైటీ తరుపున శ్రీతేజ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### శాంతియుత సమాజానికి యుద్ధాలు

# శ్రేయస్కరం కాదు

### శాంతిచర్చలు, సంప్రదింపులే ముఖ్యం

### ప్రపంచ మానవాళి శ్రేయస్సుకు మరింత కృషి జరగాలి

### క్రైస్తవ సమాజానికి పోప్‌ఫ్రాన్సిస్ సందేశం



**రోమ్, డిసెంబరు 25:** ప్రపంచ దేశాల క్రైస్తవ మానవాళికి వాటికన్‌సిటీనుంచి పోప్ శాంతి సందేశం ఇచ్చారు. ప్రపంచ ప్రజలంతా శాంతి సామరస్య వాతావరణంలో పరస్పర మైత్రితో జీవించాలని ఆయన ఆకాక్షించారు. ఉర్బి ఎట్ ఒర్బి సందేశంగా చెప్పే ఈ క్రిస్మస్ సందేశం రోమ్‌లో మధ్యాహ్నం పూట ఇచ్చారు. క్రైస్తవ ప్రజానీకం మొత్తం యుద్ధాలపై పునరాలోచన చేసుకోవాలని, మెషిన్‌గన్ల చిన్నారులు, పాఠశాలల్లోను, ఆసుపత్రుల్లోను బాంబులమోతలు వంటివి శాంతియుత సమాజానికి ఎంతమాత్రం శ్రేయోదాయకం కాదన్నారు. మధ్యప్రాచ్యంలో శాంతియువత వాతావరణం అత్యం ముఖ్యమని పేర్కొన్నారు. చర్చలు, సంప్రదింపులతో యుద్ధాలకు తెరదించాలని, చర్చల ద్వారానే శాంతిస్థాపన సాధ్యమని అన్నారు. సెయింట్ పీటర్స్ బసిలిక్ కానుంచి ఆయన ప్రపంచ మానవాళికి క్రిస్మస్ సందేశం ఇస్తూ ఉక్రెయిన్ యుద్ధం ముగించేం దుకు సంప్రదింపులు, చర్చల ప్రక్రియను ప్రారంభించాలని ఆకాంక్షించారు. విశ్వమానవాళిలో అంతర్జాతీయ ఘర్షణల్లో ఆయుధ వినియోగం పూర్తిగా నశించాలని, రెండు వర్గాలమధ్య సమన్వయం, సంయమనంఎంతో అవసరమని పిలుపునిచ్చారు. 88 ఏళ్ల పోప్‌ఫ్రాన్సిస్ ఈ పిలుపు ఇచ్చిన రోజునే ఉక్రెయిన్‌పై తన డ్రోన్లతో రష్యా విరుచుకుపడటం గమనార్హం. ఈ పవిత్ర దినం నాడు అయినా ఉక్రెయిన్‌లో తుపాకుల మోత నిలిచిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. శ్వేతపతాకం చూపించేందుకు ఉక్రెయిన్ కూడా ధైర్యం చేయాలని అన్నారు. మధ్యప్రాచ్యంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో సుస్థిర శాంతి నెలకొల్పాలని అన్నారు. గాజాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి అత్యంత దయనీ యంగాను, దారుణంగా ఉందని పోప్ ఆందోళన వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్, పాలస్తీనాల్లో ఉన్న క్రైస్తవ సమాజం కాల్పుల విరమణకు కృషిచే యాలని, కిడ్నాప్‌చేసి ఉంచుకున్నవారిని వదిలిపెట్టాలన్నారు.

# అసదుద్దీన్ ఓవైసికి రాయ్‌బరేలీ కోర్టు నుంచి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు25:** ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఓ కేసులో యూపీలోని రాయ్‌బరేలీ కోర్టు నోటీసులు జారీ చేసింది. జనవరి 7న తమ ముందు హాజరు కావాలని నోటీసుల్లో ప్రస్తావించింది. ఈ ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి అసదుద్దీన్ ఒవైసీ గెలుపొందారు. పార్లమెంట్‌లో సభ్యుల ప్రమాణ స్వీకారం జూన్ నెలలో జరిగింది. ఎంపీలంతా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఎంపీగా అసరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం సం దర్భంగా జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అంటూ తన ప్రమాణ స్వీకారాన్ని ముగించారు.

దీన్ని తప్పుబడుతూ న్యాయవాది వీరేంద్ర గుప్తా న్యాయస్థానాన్ని ఆశ్రయించి పిటిషనర్ దాఖలు చేశారు. చట్టసభలో జై పాలస్తీనా అనే నినాదాలు రాజ్యాంగ, న్యాయ సూత్రాలను ఒవైసీ ఉల్లంఘిం చారన్నది ప్రధానంగా ప్రస్తావించారు దీన్ని విచారణకు స్వీకరించిన న్యాయ స్థానం ఎంపీకి నోటీసులు జారీ చేసింది.

# అమెరికా క్రికెట్ బోర్డు చైర్మన్‌తో టీడీసీఏ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 25,ప్రభాతవార్త :** అమెరికా (యుఎస్ఏ) క్రికెట్ బోర్డు చైర్మన్ పిసికె వేణురెడ్డితో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవ స్థాపక అధ్యక్షులు, శాట్స్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి బుధ వారం హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. అమెరికా జాతీయ జట్టులో తెలుగు క్రికెటర్లు, ముఖ్యంగా పాలమూరు జిల్లా మూలాలు కలిగిన ఆటగాళ్ల ప్రాతినిధ్యంఉండటం ఎంతో సంతోషమన్నారు. తెలంగాణ గ్రామీణ క్రికెటర్లలో ఎంతో ప్రతిభదాగి ఉందని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేం దుకు అవకాశాలు దక్కడంలేదని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యుఎస్ క్రికెట్ బోర్డు ముందుకు రావాలని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వేణును కోరారు. గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు టీడీసీఏ ముందుకు రావటం హర్షనీయమని సమాన అవకాశాలు, పారదర్శ కతతోనే విజయాలు సాధ్యపడతాయని టీడీసీఏకు అవసరమైన సహకారం అందించేందుకు ఆలో చన చేస్తామని ఈ సందర్భంగా వేణు రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా టిడిసిఏ కన్వీనర్ శ్రీ ఏ.సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆంధ్రా ఫిల్మ్ ఇండస్ట్రీని వైజాగ్ తరలించాలి

## దక్షిణాది రాష్ట్రాల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వినోద్

**హైదరాబాద్,డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఆంధ్రా ఫిల్మ్ ఇండస్ట్రీ తక్షణమే విశాఖపట్నంకు తరలివెళ్ళాలని దక్షిణాది రాష్ట్రాల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ జి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. 1956 నుండి తెలంగాణ సినిమా ఇండస్ట్రీని ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ దోపిడీ చేసి లక్షలాది కోట్ల రూపాయలను సంపాదించిందని ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 11 ఏండ్లు గడచినా ఇక్కడే పరాన్నజీవుల్లా తిష్టవేసి, తెలంగాణ కళాకారులు, సినీ రంగంలోని ఇతర విభాగాల వారి అవకాశాలను సైతం దోపిడీ చేశారన్నారు. ఉమ్మడి రాజధాని గడువు తీరినా ఎం దుకు వెళ్లడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. సంధ్య థియేటర్‌లో ఆంధ్రా నటుడు అల్లు అర్జున్ ఓవర్ యాక్షన్ కారణంగానే రేవతి బలైందని విమర్శించారు. ఆంధ్రా నటులు, ఇతర రంగాల వారు సత్వరమే వదలి వారి స్వరాష్ట్రానికి వెళ్లకపోతే యావత్ తెలంగాణ సమాజం యుద్ధం ప్రకటిస్తుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ డైరక్టర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, తెలంగాణ సినీ మ్యుజిషియన్ యూనియన్ అధ్యక్షుడు ఒగేటి రమణ, తెలంగాణ మ్యూజిక్ డైరక్టర్ విష్ణుకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 79.40 లక్షల ఎకరాల్లో యాసంగి

## వ్యవసాయ శాఖ ప్రణాళిక

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 79.40 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ ప్రణాళికను రూపొందించింది. గత ఏడాది యాసంగి సీజన్‌లో 67.83 లక్షల ఎకరాల్లో అన్ని పంటలు సాగు చేయగా, దాని కంటే ఈ సారి 12 లక్షల ఎకరాలు పెంచుతూ ప్రతిపాదించింది. ఈ మొత్తం 79.40 లక్షల ఎకరాల్లో వరి పంటదే అగ్రస్థానంగా పేర్కొంది. ఈ యాసంగి సీజన్‌లో 63.54 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాలని నిర్దేశించింది. అలాగే మొక్కజొన్న 7.18 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.58 లక్షల ఎకరాలు, జొన్నలు 1.43 లక్షల ఎకరాలు, మినుములు 49,250 ఎకరాలు, కుసుములు 23 వేల ఎకరాల్లో సాగు చేపట్టాలని పేర్కొంది. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా పెసర, మినుము, కంది, వేరుశెనగ, మొక్కజొన్న, చిరు ధాన్యాలు వంటి అన్ని పంటలు కలిపి 12 లక్షల ఎకరాల వరకూ సాగు చేయడం జరిగింది. కాగా ప్రస్తుత యాసంగి సీజన్‌లో వివిధ పంటల సాగు నిమిత్తం 18,10,438 క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ ప్రణాళికలో వెల్లడించింది. ఇందులో ఇప్పటి వరకూ రైతులకు 30,11,119 క్వింటాళ్లను అందుబాటులో ఉంచింది. ఇందులో సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 52,850 క్వింటాళ్లు, ఎన్‌ఎస్‌సి 27,308 క్వింటాళ్లు, ప్రవేటు సంస్థలు 29,30,962 క్వింటాళ్ల మేర విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. మరోవైపు యాసంగి సీజనుకు 19.60 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ, యూరియా ఎన్‌పికే, ఎంఓపీ, ఎస్‌ఎస్‌పీ ఎరువులను అంతటవరకూ ఉండు ఉంచినట్లు వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

# గ్రామీణ బ్యాంకుల విలీనం షురూ

**28 నుండి 31 వరకూ సేవలు బంద్**

**తెలంగాణ బ్యాంకులో ఏపి గ్రామీణ విలీనం**

**స్థానికత ఆధారంగా ఉద్యోగుల కేటాయింపు**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియ జోరందుకుంది. తెలంగాణలో ఇప్పటి వరకూ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ (ఏపీజీవీబీ)ను తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ)లో విలీనం చేసేందుకు రంగం సిద్ధమైంది. గ్రామీణ బ్యాంకుల అన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకు వచ్చేందుకు కేంద్రం చేపట్టిన ఒకే రాష్ట్రం ఒకే బ్యాంకు నినాదంతో రాష్ట్రంలోని ఈ రెండు బ్యాంకుల బ్రాంచీలు ఒక్కటి కానున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఏపీజీవీబీల్లో ప్రస్తుతం లావాదేవీలను సైతం నిలిపివేసి, విలీన ప్రక్రియ పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకు గాను ఈ నెల 28 నుండి 31 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ఏపీజీవీబీల్లో బ్యాంక్ కింగ్, యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ తదితర ఆన్లైన్ సేవలు బంద్ చేశారు. జనవరి 1నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకే పరిమితం కానుంది. ఇక ఉద్యోగుల పంపకాలు షురూ అయ్యాయి. ఏపీజీవీబీ 493 బ్రాంచ్‌లు తెలంగాణలోనూ, 278 బ్రాంచ్‌లు ఆంధ్రప్రదేశ్ (ఉత్తరాంధ్ర జిల్లాల్లో మాత్రమే )లో ఉన్నాయి.

ఏపీజీవీబీని టీజీబీలో విలీనంచేస్తున్న క్రమంలో వీటిలో పనిచేస్తున్న ఉద్యోగుల పంపకాలపై బ్యాంక్ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. స్థానికత ఆధారంగా ఆయా రాష్ట్రాలకు వెళ్లేందుకు ఆప్షన్లు తీసుకుంటున్నారు. అయితే తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లేందుకు సుమారు 700 మందికి పైగా ఆప్షన్లు ఇచ్చినట్లు సమాచారం. వీరందరినీ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్నబ్యాంక్ బ్రాంచ్‌లలో

# రాజకీయ కక్ష సాధింపునకే నాపై తప్పుడు కేసు

## కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

**పరిగి, డిసెంబరు 25 ప్రభాతవార్త:**వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నివాసంలో బుధవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. లగచర్ల కేసులో తనపై అక్రమ కేసులు పెట్టారని, కేవలం రాజకీయ కక్ష సాధింపుకొరకే తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. అక్రమ కేసుతో 37 రోజులు తనను జైల్లో పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారన్నారు. ఆ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అరెస్టు వారెంట్ లేకుండా మార్నింగ్ వాక్ చేస్తున్న తనను అరెస్టు చేశారని, కొడంగల్ కోర్టులో హాజరు పరిచే ముందు కూడా రిమాండ్ రిపోర్టులో ఏముందో తనకు తెలియదన్నారు. లగచర్లలో అధికారులపై దాడికుటవ ప్రభు త్వం, పోలీసుల వైఫల్యం ద్వారా జరిగిందని, అది కప్పిపుచ్చుకోవడానికి, ప్రభుత్వం మాపై అక్రమ కేసులు పెట్టి తన అరెస్టు ద్వారా కేటీ ఆర్‌ను అరెస్టు చేసేందుకు కుట్రపన్నారని నరేందర్ రెడ్డి

# రైతు భరోసా ఎగ్గొడితే రణమే

## స్కూటీల పంపిణీ ఏమైందిః: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త:** రైతులకు ఆసరాగా నిలిచే రైతు భరోసాను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే ప్రజల పక్షాన ఇక రణమే అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ మహా దేవాలయంలో నిర్వహిస్తున్న వేడుకల్లో ఉత్సవాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అద్భుతమైన కూతలు కూసి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఇప్పుడు అన్నింట్లో కోతలు విధిస్తుందని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో మహిళ లకు ఇచ్చిన హామీల్లో ముఖ్యంగా నెలకు రూ.2500 ఇస్తామని చెప్పిన మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఆడపిల్లలకు 18ఏళ్ళ నిండిన ప్రతి ఆడపిల్లకు స్కూటీల పంపిణీ ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ ప్రకారం మెదక్, బోధన్ షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పాలన ఏడాది దాటినా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్‌లు మఠం భిక్షపతి, రాజీవ్ సాగర్, మాజీ జెడ్పీ వైస్ ఛైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికా ర్జున్ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు, జయరాజ్, ఆరిఫ్, శ్రీనివాస్, భీమరి కిషోర్ తదితరులు

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆగస్టు, సెప్టెంబర్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 2లక్షల 16 వేయిల 115 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రకటించి, నియామక పత్రాన్ని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భానుచిబ్ అందించారు.

# శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## అలరింపచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ఎ కొండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం టౌన్‌లోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ (ఇంగ్లీష్ మీడియం)లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు నృత్యాలతో



అలరింపచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూలు ప్రిన్సిపాల్ రత్నదుర్గ సిబ్బంది పాల్గొని కేక్ కట్‌చేసి విద్యార్థిని విద్యార్థులకు పంచారు. ఈ వేడుకల ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులలో విజేతలకు బహుమతులను ప్రిన్సిపాల్ రత్నదుర్గ సిబ్బంది అందజేశారు. ఈ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్లేగ్రౌండ్‌లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను రంజింపచేశారు.

# సర్వోన్నతుశక్తి సంపన్నుడు యేసుక్రీస్తు

**ఎ కొండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ప్రేమ సద్భావన సహనం దయ కరుణ క్షమాగుణం త్యాగం మూర్తీభవించిన రూపమే జీసస్ అని సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సర్వోన్నతుడైన శక్తి సంపన్నుడు ఏసుక్రీస్తు అని ఎ కొండూరు మండలం చీమలపాడు ఏఎంటికె దర్బార్ బాబె బాగ్దాద్ పీఠాధిపతి అలుపెరుగని అన్వదాత హజరత్ అతావుల్లా బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు పీఠీఖాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ పాషాజ్ ఖాదరీ బాబా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ కృపామయుడు



క్రీస్తుబాటలో పయనిస్తూ సాటివానికి మేలు ప్రభువు సుగుణాలను ఆచరిస్తూ జీవితాలను శాంతిమయం చేసుకోవాలని క్రైస్తవ సోదర సోదరీమణులను కోరారు. ఈ

# మద్యం సీసాలు పట్టివేత

**తిరువూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో తిరువూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ వారు జరిపిన దాడులలో నెమలి గ్రామానికి చెందిన కోట జమలయ్య అను వ్యక్తి తెలంగాణకు చెందిన 30 మద్యం సీసాలను టివిఎస్ ఎక్స్ఎల్ సూపర్ వాహనంపై రవాణా చేస్తూ పట్టుబడగా అరెస్ట్ చేసి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తిరువూరు స్టేషన్‌లో వారిపై కేసు నమోదు చేశారు.



# ప్రేమ కరుణ శాంతికి క్రిస్మస్ ప్రతిరూపం

## -పాస్టర్ కొచ్చెర్ల విజయరావు చంద్ర దంపతుల క్రిస్మస్ సందేశం

**ఎ కొండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో క్రైస్తవ సోదరులు క్రీస్తు జననం క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండలంలోని చీమలపాడు కల్వరి సియోను ప్రార్థన మందిరంలో పాస్టర్ కొచ్చెర్ల విజయరావు చంద్రమ్మ దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయరావు, చంద్రమ్మ దంపతులు పాల్గొని మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం ప్రపంచ మానవాళికి ప్రేమ కరుణ శాంతికి ప్రతిరూపమని ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని క్రీస్తు బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవడం ద్వారా సర్వమానవాళికి సమానత్వం సమభావం ఏర్పడుతుందని పాస్టర్ విజయరావు, చంద్రమ్మ దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లోని హిందూ ముస్లిం సోదరులకు పాస్టర్ కొచ్చెర్ల విజయరావు, చంద్ర దంపతులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేశారు. గ్రామంలో అనేక ప్రాంతాల్లో హిందూ ముస్లిం సోదరులకు కేకులు పంపిణీ చేశారు.



# సిఎస్ఐ చర్చికు 30కేజీల కేక్ అందించిన టిడిపి మండల నేత బెజవాడ శంకర్

**ఎ కొండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని సిఎస్ఐ పరిశుద్ధ దేవాలయమునకు వారిజనుపేటలోని సిఎస్ఐ చర్చికు టిడిపి మండల బిసి నాయకుడు చీమలపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బెజవాడ శంకర్ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా 20కేజీలు, 10 కేజీల కేక్‌లను అందచేసి సర్వమత సమానత్వాన్ని శంకర్ చాటుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.





# ప్రేమ కరుణ ద్వారా ప్రపంచ మానవాళికి ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శం

## -ఎమ్మెల్యే శ్రీనివాసరావు వెల్లడి

**ఎ కొండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ప్రేమ కరుణ ద్వారా ప్రపంచ మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని నియోజకవర్గ ప్రాంత క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా సుఖసంతోషాలతో జరుపుకోవడం ఏసుక్రీస్తుపై ఉన్న భక్తిభావాన్ని చాటుతుందని ఎమ్మెల్యే శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం, విస్సన్నపేట మండలం ప్రాంత క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే శ్రీనివాసరావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారాలకు సూచనల ఆహ్వానం

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 25 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతియేటా ప్రదానం చేస్తున్న సాహితీ పురస్కారాల ఎంపికకు పాఠకులు, రచయితల నుండి సూచనలు ఆహ్వానిస్తుంది. 2023 సంవత్సరానికి ప్రదానం చేసే ఈ పురస్కారాలకు వివిధ ప్రక్రియల్లో 2020 జనవరి నుండి 2022 డిసెంబరు మధ్యకాలంలో తొలిసారిగా ప్రచురణ పొందిన గ్రంథాల్లో పాఠకుల ఉత్తమంగా భావించిన గ్రంథాలను పరిగణనలోకి తీసుకొ వడం జరుగుతుంది. రచయిత మరణించినప్పటికీ ఆ మధ్యకాలంలోనే వారి రచనలు సూచించ వచ్చు. గేయకవిత ప్రక్రియలో మాత్రం 2018 నుండి 2022 మధ్య ప్రచురణ పొందిన గ్రంథాలను సూచించవచ్చు. వచన కవిత, పద్య కవిత, బాలసాహిత్యం, నవల, కథానిక సంపుటి, నాటకం/ నాటిక సంపుటి, సాహిత్య విమర్శ, అనువాద సాహిత్యం, వచన రచన, గేయకవిత, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 11 ప్రక్రియల్లో అన్ని ప్రక్రియలకు గాని, కొన్నింటికి గాని, తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చు. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణ కర్త పేరు పేర్కొనాలి. రచయితలు కూడా తమ గ్రంథాలను స్వయంగా సూచించుకోవచ్చు. అనువా ద సాహిత్య విభాగానికి తప్ప మిగతా విభా గాలకు అనువాదాలు, అనుసరణలు ఆమోదించబడవు. వచన రచన అనే ప్రక్రియలో సామాజిక, ఆర్థిక, తాత్త్విక, వైజ్ఞానిక, స్వీయచరిత్ర, దేశచరిత్ర, సంస్కృతి, కళలకు సంబంధించిన గ్రంథాలు చేయవచ్చు. అన్ని ప్రక్రియల్లోనూ ప్రామాణికమైన మౌలిక గ్రంథాలనే సూచించాలి.కవితా సంపుటాలైతే కనీసం 60పేజీ లు, మిగతా ప్రక్రియల్లో గ్రంథాలు 96 పేజీలకు తగ్గరాదు. బాలసాహిత్యం, నాటకం ప్రక్రియల్లో పుటలపరిమితిలేదు. పాఠకులు/ రచయితలు తమ దరఖాస్తులను రిజిస్ట్రార్,పొట్టి శ్రీరాములు తెలుగు 2025తేదీలోగా పంపవలసి ఉంటుందన్నారు.

# కొల్లిపరలో ఘనంగా క్రిష్టమస్ వేడుకలు

## -200 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కొల్లిపర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రిష్టమస్ పండుగను మండలంలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.చర్చిలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పాస్టర్లు ఏసుప్రభువు యొక్క గొప్పతనాన్ని,మహిమలను గురించి భక్తులకు వివరించారు.ఈ సందర్భంగా కొల్లిపరలో వరల్డ్ మిషనరీ ఇవాంజిలిజమ్ ఆఫ్ ఇండియా చర్చిలో పాస్టరు రెవరెండ్ గోడా జయపాల్ మాట్లాడుతూ అందరు పొరుగు వారిని ప్రేమించి,వారిని ఆదరించడమే క్రిష్టమస్ పర్వదిన సందేశమన్నారు.లోక రక్షకుల జన్మదినం సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని,క్రీస్తు జననం డిసెంబరు ఒక గొప్ప వేడుకగా క్రైస్తవులు ఆరాధిస్తారన్నారు.క్రీస్తు బోధనలు ఆచరణీయమని,ఆయనలోని ఉత్తమమైన లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.అనంతరం పాస్టరు రెవరెండ్ గోడా జయపాల్ ఆధ్వర్యంలో 200 మంది వృద్ధులకు బీదలు వంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్‌డి ఈడిఈ బత్తుల శ్రీధర్,సిహెచ్.అన్నామణి,డాక్టర్ కసవర్తి అబ్రహం లింకన్,యం.యాకోబు,పాస్టర్ రత్నాకర్, యం.ఇజ్రా తదితరులు ఉన్నారు.ఇదేవిధంగా కొల్లిపర లూథరన్ చర్చిలో భక్తులను ఉద్దేశించి పాస్టరు సుమన్‌బాబు మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. భూలోకంలో మానవ జీవితం గడిపిన ఏసుక్రీస్తు జీవితం త్యాగానికి ప్రతి రూపమన్నారు.ఇదే విధంగా మండలంలోని అత్తోట, తూములూరు, కొల్లిపర,మున్నంగి,వల్లభాపురం గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలలో క్రిష్టమస్ పండుగను క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు.ఒకరికి ఒకరు క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,వైసీపీ నాయకులు పిల్లి గంగారరావు,మండ్రు రాజు,బత్తుల రవికుమార్,మండ్రు స్టాలిన్,పిల్లి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి హాజరై క్రిస్మస్ కేకను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధనలు ఎంతో అవసరమన్నారు. క్రీస్తు ప్రపంచంలోని ప్రతి వ్యక్తికి ప్రేమ, దయ, కరుణ, ఒకరిపై ఒకరు చూపించిన ప్రేమ ద్వారా మాత్రమే ప్రపంచంలో శాంతి అనేది వర్ధిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి జ్ఞానరాజ్‌పాల్, వేల్పూరి, చాంద్‌బాషా, కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# శంకరమఠంలో అలరించిన భరతనాట్యం

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** స్థానిక శృంగేరిశంకరమఠంలో నిర్వహించిన భరతనాట్యం ఆహుతులను అలరించింది. పాలూరి శ్రీకాంత్ భరతనాట్యం చేశారు. వారితో పాటు



ఆయన శిష్య బృందం శాస్త్ర పండిత భరతనాట్య కార్యక్రమాలను ప్రదర్శించారు. శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు వీక్షించేందుకు ఆహ్వానితులు తరలివచ్చారు. రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, స్వామిజి శంకరానందగిరి, ప్రధాన అర్చకులు గోపాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు 12 రాష్ట్రాల నుండి విచ్చేసిన స్వామిజీలు, పీఠాధిపతులు భరతనాట్య ప్రదర్శనలను వీక్షించారు. ప్రత్యేక ప్రదర్శనలను జూలకంటి సారధి, వెంకటేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు. ప్రదర్శనలో ప్రతిభచూపిన వారికి బహుమతులను అందజేశారు.

# రాష్ట్రస్థాయి శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్‌సిసి క్యాడెట్స్

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి స్కూబా డైవింగ్ శిక్షణను ఎన్‌సిసి క్యాడెట్స్ పూర్తి చేసుకున్నట్లు కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ తెలిపారు. వైజాగ్‌లో నావెల్ కమాండ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి 24 వరకు స్కూబా డైవింగ్ శిక్షణ జరుగుతుందన్నారు. ఎన్‌సిసి సీనియర్ క్యాడెట్స్ అప్పలనాయుడు, మణికుమార్‌లు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. 480 మంది హాజరైన శిబిరంలో 110 మందిని స్విమ్మింగ్, మెడికల్ పరీక్షల అనంతరం 110 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారిలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉండటం సంతోషమన్నారు. సముద్రంలో నిక్షిప్తమై ఉన్న సంపద, నిక్షేపాల గురించి, శారీరక ఒత్తిడిని ఏ విధంగా స్థిరత్వం చేసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించామన్నారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్, ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావులు విద్యార్థులను అభినందించారు.



# ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

**కారంపూడి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ప్రపంచ మానవాళి ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని పలువురు పాస్టర్లు అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లూథరన్ చర్చి, పెంతెకొస్తు, క్రీస్తు దేవాలయం తదితర చర్చిలలో క్రిస్మస్‌వేడుకలు నిర్వహించారు. క్రైస్తవులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని అన్నారు. మానవాళిని సత్యపథంవైపు నడిపించేలా యేసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని అన్నారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు జన్మించి రెండు వేల సంవత్సరాలు దాటినా నేటికీ ఆ దయామయుడిగా యేసుప్రభువుకు క్రైస్తవులు ఆరాధనలు చేస్తున్నారని అన్నారు. యేసుక్రీస్తు అందరికీ దేవుడని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్తు కాంతులతో దగదగలాడి పోయాయి. క్రీస్తు జననాన్ని వివరించే పలు బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన వివిధ వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.



# పెనుగొండ "దీపిక" తెలుగు సాహిత్యానికి కరదీపిక

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 24,ప్రభాతవార్త :** వ్యక్తిగత జీవితంలో సామాజిక జీవితంలో పెనుగొండ కల్పిలేని ప్రజాస్వా మ్యయ జీవిత అభ్యుదయ వాది అని,ఆయన దీపిక పుస్తకం తెలుగు సాహిత్య కరదీపిక అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖకవి,విమర్శకుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అభినందన సభలో పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్తలు,వివిధ రంగాల ప్రముఖులు ప్రశంసించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యులు పెనుగొండను ఘనంగా సత్కరించారు. సభకు విద్యావేత్త ఆర్.రామ అధ్యక్షత వహించారు.సభలో ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50ఏళ్లకు పైగా తాను నమ్మిన ఆదర్శంలో కొనసాగుతూ కార్యకర్తగా,నాయకుడిగా,రచయితగా పెనుగొండ కృషి చేస్తున్నారన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,సాహితీ సమాఖ్య కార్యదర్శి ఎస్ఎంసుభాని మాట్లాడుతూ పెనుగొండ అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతోనే ఏనాడో ఖ్యాతి వచ్చిందని,నేడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ఆయనఖ్యాతిని మరింత పెంచిందన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తనకు పెనుగొండకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని,అవగాహనకు పెనుగొండకు ఉన్న అవినాభావ సంబంధాన్ని గురించి వివరించారు.కార్యక్రమంలో రైతు నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్,రైతు గ్రంథా రచయిత జొన్నలగడ్డ రామారావు,ఆలోకం పెద్దబ్బయ్య తదితరులు పెనుగొండ లక్ష్మీనారాయణ సాహితీ కృషిని అభినందించారు.



26-12pg10exA.qxd:26-12pg10exA.qxd 01/01/01 9:16 AM Page 1



# ఛాంపియన్‌షిప్‌లో.. రన్నరప్‌గా శివాని, శ్రియాంశి





**ఢిల్లీ:** జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని, సింగిల్స్ విభాగంలో తెలంగాణకే చెందిన మరో అమ్మాయి వలిశెట్టి శ్రియాంశి రన్నరప్‌గా నిలిచారు. పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు (పీఎస్‌పీబీ)కు ప్రాతినిధ్యం వహిస్తున్న శివాని బెంగుళూరులో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగం ఫైనల్లో రోహన్ కపూర్‌తో కలిసి 17-21, 18-21తో అయుశ్ అగర్వాల్-శ్రుతి మిశ్రా జంట చేతిలో ఓడిపోయింది. ఇక మహిళల సింగిల్స్ విభాగం ఫైనల్లో శ్రియాంశి 15-21, 16-21తో దేవిక సిహాగ్ చేతిలో పరాజయం పాలైంది. పురుషుల సింగిల్స్ ఫైనలోలన ఎం రఘు 14-21, 21-14, 24-22తో రైల్వేస్‌కు చెందిన మిథున్ మంజునాథ్‌పై గెలిచి జాతీయ ఛాంపియన్‌గా అవతరించాడు. ఫైనల్లో రఘు ఏకంగా మూడు మ్యాచ్ పాయింటు కాపాడుకోవడం విశేషం. అలాగే మహిళల డబుల్స్ ఫైనల్లో అరతి సారా సునీల్-వర్షిణి జోడీ 21-18, 20-22, 21-17తో ప్రియా దేవి-శ్రుతి మిశ్రా జంటపై గెలిచింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో అర్షం మొహమ్మద్-సంస్కార్ సరస్వతి ద్వయం 12-21, 21-12, 21-19తో టాప్ సీడ్ నవీన్-లోకేశ్ జంటను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది.

# తెలుగు టైటాన్స్ ఇంటిదారి



**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎస్)-2024, 11వ సీజనులో తెలుగు టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరకుండా గ్రూప్ దశలోనే ఇంటి దారి పట్టింది. కబడ్డీ లీగ్ సీజను ఆరంభంలో వరుస విజయాలతో సత్తా చాటిన తెలుగు టైటాన్స్ ఆ తర్వాత పడుతూ లేస్తూ చివరకు గ్రూప్ దశతోనే పోరాటాన్ని ముగించింది. పూణలో జరుగుతున్న గ్రూప్ దశ మ్యాచ్‌ల్లో భాగంగా ముగిసిన లీగ్ చివరి మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ యు ముంబా 36-27 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌పై గెలిచి ప్లే ఆఫ్స్‌కు చేరింది. యు ముంబా జట్టు ఆఖరి పోరులో 48 పాయింట్ల తేడాతో ఓడిపోయి ఉంటే టైటాన్స్ 6వ స్థానంతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి ఉండేది. కానీ యు ముంబా గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌కు విజయం సాధించడంతో తెలుగు టైటాన్స్ 7వ స్థానంతో లీగ్ దశకే పరిమితమైంది. కీలక పోరులో ముంబా ఆల్ రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టింది. అమీర్ మొహమ్మద్ 7 పాయింట్లు, అజిత్ చవాన్ 6 పాయింట్లు, సునీల్ కుమార్ 5 పాయింట్లు సాధించారు. బెంగాల్ వారియర్స్ తరపున ప్రణయ్ 12 పాయింట్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. ఇక తాజాగా సీజన్‌లో 22 మ్యాచ్‌లాడి 12 విజయాలు, 8 పరాజయాలు, 2 టైలతో 71 పాయింట్లు ఖాతాలో వేసుకున్న యు ముంబా జట్టు పట్టికలో 5వ స్థానానికి చేరి ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 44-30 పాయింట్ల తేడాతో బెంగుళూరు బుల్స్‌పై గెలుపొందింది. యూపీ యోధాస్ తరపున శివమ్‌చౌదరి 13 పాయింట్లు, సురేందర్ గిల్ 9 పాయింట్లతో రాణించారు. బెంగుళూరు బుల్స్ తరపున సుశీల్ 12 పాయింట్లతో ఒంటరి పోరాటం చేశాడు. ఇక గురువారం జరగనున్న తొలి ఎలిమినేటర్‌లో యూపీ యోధాస్‌తో జైపూర్ పింక్ పాంథర్స్, రెండో ఎలిమినేటర్‌లో పట్నా పైరేట్స్‌తో యు ముంబా జట్లు తలపడనున్నాయి.




# టెస్టుల్లో బుమ్రా టాప్

## బ్యాటింగ్‌లో ఇంగ్లండ్ ప్లేయర్ జో రూట్

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అదరగొడుతున్న టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మరోసారి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న ఈయన, గబ్బా టెస్టులో తొమ్మిది వికెట్లు పడగొట్టి తన స్థానాన్ని ఈ సారి మరింత సుస్థిరం చేసుకున్నాడు. తాజాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 904 రేటింగ్ పాయింట్లతో బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. అంతేకాకుండా టెస్టుల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టీమ్‌ఇండియా బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ రికార్డును ఇప్పుడు బుమ్రా సమం చేశాడు. అయితే ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన అశ్విన్ 2016 డిసెంబరులో ఈ ఘనత సాధించాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా నాలుగు స్థానాలకు దిగజారి 10వ ర్యాంక్‌కు పడిపోయాడు. కాగా బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఇంగ్లాండ్ బ్యాటర్ 895 పాయింట్లతో జో రూట్ టాప్‌లో ఉండగా, 876 పాయింట్లతో హ్యారీ బ్రూక్ రెండు స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే 867 రేటింగ్ పాయింట్స్‌తో కేన్ విలియమ్సన్ మూడో స్థానంలో ఉండగా, భారత్‌పై వరుస శతకాలతో విరుచుకుపడుతున్న ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 825 పాయింట్లతో నాలుగో ర్యాంకుకు చేరుకున్నాడు. మరోవైపు 805 పాయింట్లతో యశస్వి జైస్వాల్ ఐదో ర్యాంక్‌కు చేరగా, రిషభ్ పంత్ 708 పాయింట్లతో 11వ ర్యాంక్‌కు పరిమితమయ్యాడు. శుభ్‌మన్ గిల్ 652 పాయింట్లతో 20వ ర్యాంక్‌ను చేజిక్కించుకున్నాడు. కోహ్లి 21వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 35వ స్థానానికి పరిమితమయ్యాడు.

# బాక్సింగ్ డే టెస్టులో హ్యాట్రిక్

**ఢిల్లీ:** మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న బాక్సింగ్ డే టెస్టుపై టీమిండియా దృష్టిపెట్టింది. గత 76 ఏళ్లుగా మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్ జరుగుతోంది. ఇందులో ఇప్పటి వరకు ఇరు జట్లు మొత్తం 14 సార్లు తలపడగా, టీమిండియా నాలుగుసార్లు గెలిచింది. కాగా, 2011 నుంచి మెల్‌బోర్న్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించలేకపోయింది. అయితే, మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొత్తం ఎనిమిది సార్లు విజయం సాధించగా, రెండు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మెల్‌బోర్న్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించాలని టీమ్ ఇండియా భావిస్తోంది. భారత్, ఆసిస్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇప్పుడు ఆస్ట్రేలియాలోని చారిత్రక మెల్‌బోర్న్ మైదానంలో నాలుగో మ్యాచ్ జరగనుంది. ఇందుకోసం టీమిండియా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో మెల్‌బోర్న్‌లో టీమిండియా రికార్డులు చూస్తే, 1948లో మెల్‌బోర్న్ మైదానంలో ఆస్ట్రేలియాతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తొలి బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఈ సమయంలో డాన్ బ్రాడ్‌మాన్ రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో వినూ మన్కడ్ సెంచరీ చేసినప్పటికీ.. పరుగుల వేటలో భారత్

## మెల్‌బోర్న్‌పై టీమిండియా దృష్టి

### 76 యేళ్లలో ఆస్ట్రేలియాతో 14 సార్లు ఢీ






125 పరుగులకే ఔట్ అయి 233 పరుగుల తేడాతో ఓడిపోయింది. 1977లో ఇదే మైదానంలో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో భారత్ తొలి విజయం సాధించింది. ఈ సమయానికి మెల్‌బోర్న్‌లో ఆడేందుకు భారత్ నాలుగోసారి వచ్చింది. భగవత్ చంద్రశేఖర్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆరు వికెట్లు తీశాడు. బ్యాటింగ్‌లో సునీల్ గవాస్కర్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. దీంతో భారత్ 222 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి మెల్‌బోర్న్‌లో తొలి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఇక 1981లో మెల్‌బోర్న్ మైదానంలో భారత్ రెండో విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో గుండప్ప విశ్వనాథ్ సెంచరీ సాధించాడు. ఓపెనర్లు సునీల్ గవాస్కర్, చేతన్ చౌహాన్ హాఫ్ సెంచరీలతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 143 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కపిల్ దేవ్ ఆల్ రౌండర్ ఆటతో ఆతిథ్య జట్టును 83 పరుగుల వద్ద అవుట్ చేసి, మెల్‌బోర్న్‌లో 59 పరుగుల తేడాతో భారత్ రెండో విజయాన్ని నమోదు చేసింది. 1981 తర్వాత మెల్‌బోర్న్‌లో ఎన్నో దశాబ్దాలుగా టీమిండియా ఒక టెస్టు మ్యాచ్‌ను గెలవలేకపోయింది. తదుపరి 2018 మెల్‌బోర్న్‌లో భారత్ 137 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. గత ఆస్ట్రేలియా పర్యటనలో కూడా మెల్‌బోర్న్ స్టేడియంలో గెలిచిన టీమిండియా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది. అజింక్యా రహానే సారథ్యంలోని టీమిండియా 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. కెప్టెన్ రహానే సెంచరీ చేశాడు. అయితే, భారత బౌలర్లు ఆస్ట్రేలియాను రెండు ఇన్నింగ్స్‌లలో వరుసగా 195, 200 పరుగులకు ఆలౌట్ చేశారు. 70 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# మహిళల రెండో వన్డేలో.. భారత్ గ్రాండ్ విక్టరీ




## వెస్టిండీస్‌పై 2-0తో సిరీస్ కైవసం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమ్‌ఇండియా మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. వెస్టిండీతో జరిగిన రెండో వన్డేలో భారత్ ఏకంగా 115పరుగుల తేడాతో గ్రాండ్‌విక్టరీకొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 3585 స్కోర్ నమోదు చేసింది. ఇక భారీ లక్ష్య ఛేదనలో విండీస్ కూడా పోరాడింది. 46.2 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హేలీ మ్యాథ్యూస్ (106 పరుగులు) సెంచరీతో రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్‌ఇండియాలో ప్రియా మిశ్ర 3, దీప్తి శర్మ, టిటాస్ సాధు, ప్రతికా తలో 2, రేణుకా సింగ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 3585 పరుగులు చేసింది. యంగ్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (115 పరుగులు, 103 బంతుల్లో 16 ఫోర్లు) సూపర్ సెంచరీ సాధించింది. మూడో స్థానంలో వచ్చిన హర్లీన్ బౌలర్లపై విరుచుకుపడింది. ఎడాపెడా బౌండరీలు బాదేసి విండీస్ బౌలర్లను బెంబేలెత్తించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (53 పరుగులు: 47 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రతీకా రావల్ (76 పరుగులు; 86 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (52 పరుగులు ; 36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) ముగ్గురు హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (22 పరుగులు) పరుగులు చేసింది. దీంతో భారత్ భారీ స్కోర్ సాధించింది. అయితే వన్డేల్లో భారత్ 350కి పైగా స్కోరు చేయడం ఇది రెండోసారి.

# వాణిజ్యం


# లోక్‌పాల్ విచారణకు సెబి చీఫ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అవినీతి ఆరోపణలపై ఇచ్చేందుకు హాజరుకావాలని సెక్యూరిటీ ఎక్స్ఛేంజీ ఆఫ్ ఇండియా సెబి చైర్పర్సన్ మాధబి పూర్ బచ్‌ను అవినీతి నిరోధక అంబుడ్స్ మన్ లోక్పాల్ ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని అధికారిక ఆదేశాలు జారీ చేసింది. మహువా మొయిత్రా, మరో ఇద్దరు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. దాంతో నవంబరు 8న సెబి చీఫన్ను లోక్పాల్ వివరణ అడిగింది. అందుకు ఆమె నాలుగు వారాల సమయం. డిసెంబరు 7న ఫిర్యాదులో ఉన్న విధంగా అఫిడవిట్ రూపంలో లోక్‌పాల్(లోక్‌పాల్)కు వివరణ ఇచ్చారు. ఈ కేసులో తదుపరి విచారణ జరిపేందుకు వచ్చే నెల 28న పిజికల్గా హాజరుకావాల్సిందిగా బచ్‌పాలు పిర్యాదుదారులను లోక్పాల్ ఆదేశించారు. టెర్ముడా, మారిషస్‌ల్లోని అదానీ గ్రూప్ డొల్ల కంపెనీల్లో మాదబీ దంపతులకు వాటాలున్నట్టు హిండెన్‌బర్గ్ నివేదికలో కనిపించింది. ఆ సంస్థల్లో వారిద్ద కోటి రూపాయల మేరకు పెట్టుబడులు పెట్టినట్లు నివేదిక విడుదల చేసింది. భారత్‌లో పెట్టుబడులకు ఎన్నో మ్యూచువల్ ఫండ్‌లు తదితరాలుండగా ఏరి కోరి పన్ను ఎగవేతదారుల స్వర్గధామంగా పేరొందిన దేశాల్లో, అదీ అదానీలకు చెందిన డొల్లకంపెనీల్లోనే పెట్టడం ఆశ్చర్యకరమని పేర్కొంది. అదానీల ఆర్థిక అవకతవకల్లో ఏకంగా సెబి చీఫ్ భాగస్వామి కావడంతో లోతుగా విచారణ జరిపినందుకు సెబి వెనకడుగువేసి ఆరోపించింది. ఐసీఐసీఐ బ్యాంకు నుంచి వేతనం ఆమె 2017 నుంచి 2024మధ్య ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి రూ.12కోట్లకు పైగా వేతనం తీసుకున్నారని గతంలో కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖీరా సమాచారం. ప్రముఖులకు చీఫ్‌గా వ్యవహరిస్తూ వేరే సంస్థ నుంచి వేతనం తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి చీఫ్‌పై ఇలా ఆరోపణలు రావడంపై వ్యాపారులు, పెట్టుబడిదారుల్లో ఆందోళనలు నెలకొన్నాయి. సెబి చీఫ్ మాదబి పురి బచ్, ఆమె భర్త ధవల్ బచ్ 10 ఆగస్టు 2024న విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 2015లో మాదబి దంపతులు సింగ పూర్‌లో నివసించారు.



# చిన్న పరిశ్రమల్లో ఊపందుకున్న ఉపాధి కల్పన


**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** దేశంలోనితయారీ, వాణిజ్యం, సేవలలోని చిన్న చిన్న వ్యాపారాలు అక్టోబర్ 2023నుంచి 2024 సెప్టెంబర్ మధ్య దాదాపు 12 కోట్ల మందికి పైగా ఉపాధి అవకా శాలను కల్పించింది. 2022-23లోనే కోటి మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నాయి. కోవిడ్ గడ్డు పరిస్థితుల తర్వాత 2023-24లో మొత్తం యూనిట్ల సంఖ్య 6.5 కోట్ల నుంచి 7.3 కోట్లకు పెరిగినట్లు అన్ఇన్ కార్పొరేటెడ్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ వార్షిక సర్వే (2023-24) వెల్లడించింది. సర్వే ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.. వ్యవసాయేతర ఇన్‌కార్పొరేటెడ్ సెక్టార్ లోని వివిధ ఆర్థిక, కార్యాచరణ పారామితులకు సంబంధించి తయారీ,వాణిజ్యం, సర్వీసులనుమ్యాప్ చేసింది. గతేడాదితో పోల్చితే అక్టోబర్ 2023 -2024 సెప్టెంబర్ మధ్యకాలంలో స్థాపనల సంఖ్య 12.8 శాతానికి పెరిగిందని అంచనా వేసింది. ఈ పిరియడ్‌లో 10.1శాతం ఉపాధి వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించింది. నాన్ అగ్రికల్చరర్ సెక్టార్‌లో వేతనాలు, ఉత్పాదకతతో సహాఆర్థిక, కార్యచరణలో కొలమానాల్లో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు పేర్కొంది. సర్వీస్ సెక్టార్‌లో అధికవృద్ధి కనిపిస్తున్నట్లు సర్వే ఫలితాలు చూపిస్తున్నాయి. స్థాపనలు 23.6 శాతం, ఉపాధి 17.9 శాతం మేర ఉండగా సర్వీస్‌రంగంలో ఏకంగా 26.2 శాతం వృద్ధి సాధించింది. ఒక కార్మికుడి సగటు వేతనం 13 శాతం పెరిగింది. 2022-23లో రూ.1,24,842 నుంచి



2023-24లో రూ.1,41,071కి వేతనం పెరిగింది. చిన్న వ్యాపారాల్లో తయారీ, వాణిజ్యం, ఇతర సేవలతో కూడిన అసంఘటిత వ్యవసాయేతర రంగం ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని, ఉపాధికి గణనీయంగా దోహదపడుతోందని స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ సర్వే వివరాల వెల్లడి సందర్భంగా మీడియాకు తెలిపారు. ఇక మహిళా యాజమాన్యంలోని యాజమాన్య సంస్థల శాతం 2022-23లో 22.9 నుంచి 2023-24లో 26.2 శాతానికి పెరిగిందని సర్వేలో తేలింది.

# స్టాక్ మార్కెట్ హాలిడేస్ లిస్ట్ ఇదే..

**ముంబై, డిసెంబరు 25:** స్టాక్ మార్కెట్ హాలిడేస్ లిస్ట్ వచ్చేసింది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు 2025 సంవత్సరానికి సంబంధించిన హాలిడే క్యాలెండర్ విడుదల చేశాయి. వచ్చే ఏడాది అంటే 2025లో స్టాక్ మార్కెట్ ఎప్పుడు క్లోజ్ చేసి ఉంటుందో తెలిపింది. ఈ క్యాలెండర్ ప్రకారం, 2025 సంవత్సరంలో మొత్తం 14 రోజులు (శనివారం ఇంకా ఆదివారం మినహా) హాలిడేస్ ఉంటాయి. జనవరిలో హాలిడేస్ లేవు కానీ ఫిబ్రవరిలో ఒకటి, మార్చిలో రెండు, ఏప్రిల్‌లో మూడు, మేలో ఒక రోజు హాలిడే ఉంటుంది. జూన్, జూలై నెలల్లో సెలవులు లేవు. ఆగస్టులో రెండు రోజుల పాటు ట్రేడింగ్ క్లోజ్ చేసి ఉంటుంది. దీని తర్వాత సెప్టెంబర్‌లో హాలిడేస్ లేవు. అక్టోబర్‌లో మూడు రోజుల పాటు స్టాక్ మార్కెట్ మూసి వేసి ఉంటుంది. ఆ తర్వాత నవంబర్‌లో ఒకటి, డిసెంబర్‌లో ఒక రోజు సెలవు ఉంటుంది. స్టాక్ మార్కెట్ అకస్మాత్తుగా మూసివేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇక్కడ హఠాత్తుగా అంటే క్యాలెండర్‌లో అలాంటి హాలిడే ప్రస్తావన లేదు. ఈ నిర్ణయం అడ్మినిస్ట్రేషన్ లెవెల్‌లో తీసుకోబడుతుంది. దీనికి అతిపెద్ద ఉదాహరణ గత నెల నవంబర్‌లో జరిగింది. మహారాష్ట్రలో గత నెల నవంబర్ 20న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్టాక్ మార్కెట్ మూతపడింది. అయితే ఈ హాలిడే 2024 క్యాలెండర్‌లో పేర్కొన లేదు. 2025లో హాలిడేస్ ఎప్పుడు ఉంటాయంటే? 26 ఫిబ్రవరి బుధవారం మహాశివరాత్రి, 14 మార్చి శుక్రవారం హోలీ, 31 మార్చి సోమవారం ఈద్‌ఉల్‌ఫితర్, 10 ఏప్రిల్ గురువారం మహావీర్ జయంతి, 14 ఏప్రిల్ సోమవారం అంబేద్కర్ జయంతి, 18 ఏప్రిల్ శుక్రవారం గుడ్ ఫ్రైడే, 1 మే గురువారం మహారాష్ట్ర దినోత్సవం, 15 ఆగస్టు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం, 27 ఆగస్టు బుధవారం గణేష్ చతుర్థి, 2 అక్టోబర్ గురువారం గాంధీ జయంతి, 21 అక్టోబర్ మంగళవారం దీపావళి లక్ష్మీ పూజ, 22 అక్టోబర్ బుధవారం దీపావళి, 5 నవంబర్ బుధవారం గురునానక్ దేవ్ జయంతి, 25 డిసెంబర్ గురువారం క్రిస్మస్, వీకెండ్స్‌లో చాలా హాలిడేస్ ఈసారి చాలా సెలవులు వీకెండ్లో అంటే శనివారం లేదా ఆదివారంలో రానున్నాయి. వీటిలో గణతంత్ర దినోత్సవం జనవరి 26, శ్రీరామ నవమి ఏప్రిల్ 6, ముహర్రం జూలై 6 ఆదివారం రోజున ఉన్నాయి. జూన్ 7న బక్రీద్ శనివారం వస్తుంది. ఈ హాలిడేస్ క్యాలెండర్లో చేర్చలేదు. ముహూర్తపు ట్రేడింగ్ ఎప్పుడు జరుగుతుందంటే? దీపావళి (లక్ష్మీ పూజ) సందర్భంగా అక్టోబర్ 21న స్టాక్ మార్కెట్ మూసివేయబడుతుంది, అయితే ఈ రోజున ముహూర్తపు ట్రేడింగ్ జరుగుతుంది. ముహూర్తపు ట్రేడింగ్ సమయంలో స్టాక్ మార్కెట్‌లో ఒక గంట పాటు మాత్రమే ట్రేడింగ్ జరుగుతుంది.




# ఎన్‌ఎండిసి ఒక్కో షేరుకు రెండు బోనస్ షేర్లు

**ముంబై, డిసెంబరు 25:** ప్రభుత్వ రంగంలోని మైనింగ్ కంపెనీ ఎన్‌ఎండీసీ తాజాగా కంపెనీ అర్హులైన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించేందుకు బోర్డు నుంచి అనుమతిఅందుకుంది. దీంతో కంపెనీ షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టి కొనసాగుతూ ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కంపెనీ 2:1 నిష్పత్తిలో బోనస్‌షేర్లను అందించనుందని వెల్లడైంది. అయితే దీని కోసం కంపెనీ తన రికార్డు తేదీని డిసెంబర్ 27గా ప్రకటించింది. అంటే కంపెనీ అందించే ఉచిత షేర్లను పొందటానికి రికార్డు తేదీ నాటికి కంపెనీ బుక్స్‌లో పెట్టుబడిదారులుగా కొనసాగుతున్న ఇన్వెస్టర్లకు మాత్రమే డీమ్యాట్ ఖాతాల్లో బోనస్ షేర్లు జమ చేయబడతాయి. కంపెనీ కంపెనీ లో ప్రస్తుతం ఒక్కో షేరు కలిగి ఉన్న పెట్టుబడిదారులకు అదనంగా రెండు షేర్లను అందించాలని నిర్ణయించింది. అందువల్ల ఉచితంగా అందించే షేర్ల ప్రయోజనాన్ని పొందాలనుకుంటున్న వ్యక్తులకు నేడు ఒక్కరోజు మాత్రమే కొనుగోలుకు రికార్డు తేదీ ప్రకారం అవకాశం మిగిలి ఉంది. కంపెనీ అందించే ఉచిత షేర్లకు ఇన్వెస్టర్లు ఎలాంటి అదనపు సొమ్ము చెల్లించాల్సిన అవసరం ఉండదని గుర్తుంచుకోవాలి. రెండవ త్రైమాసికంలో కంపెనీ పని తీరును పరిశీలిస్తే, జూలై-సెప్టెంబర్ త్రైమాసిక కాలంలో ఎన్‌ఎండీసీ కన్సాలిడేటెడ్ నికర లాభం 16.66 శాతం పెరిగి 1,195.63 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 1,024.86 కోట్ల రూపాయలుగా ఉన్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో ఈ ఏడాది రెండవ త్రైమాసికంలో కంపెనీ నికర ఆదాయం వార్షిక ప్రాతిపదికన 22 శాతం వృద్ధి చెంది 5,279.68 కోట్ల రూపాయలుగా నమోదైంది.

# రియల్ ఎస్టేట్‌లో పెరిగిన ప్రైవేట్ ఈక్విటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** భారత దేశంలో రియల్‌ఎస్టేట్ రంగం వేగంగా విస్తరిస్తోంది. 2047 నాటికి 5.8లక్షల కోట్లు అమెరి కన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారాలన్న భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ వృద్ధి నమోదవుతోంది. ఇదే జరిగితే జిడిపికి రియల్ ఎస్టేట్ సహకారం 7.3శాతం నుంచి 15.5శాతానికి పెరుగుతుంది. ఈ భారీ విస్తరణ ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ విభాగంలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇది ప్రస్తుతం భారతీయ రియల్ ఎస్టేట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో ఒకటిగా నిలబెడుతోంది. 2024 సంవత్సరంలో రియల్‌ఎస్టేట్ రంగంలో బంపర్ వృద్ధిని సాధించింది. 2025లో కూడా విపరీతమైన వృద్ధిని అంచనా వేస్తున్నారు నిపుణులు. ఈ సంవత్సరం రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాల నుండి సానుకూల స్పందన తర్వాత, పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ రంగంలో ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. 2024లో ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్ రెసిడెన్షియల్ మార్కెట్‌లో తన వాటాను గణనీయంగా పెంచుకుంది. ఈ సెగ్మెంట్ వాటా 2019లో 6శాతంగా ఉంది. ఇది ప్రస్తుతం 2024మొదటి తొమ్మిదినెలల్లో 16 శాతానికి పెరిగింది. లగ్జరీ హౌసింగ్‌లు, సాంప్రదాయ బంగ్లాల నుండి అపార్ట్‌మెంట్‌లు, పెంట్‌హౌస్‌లకు మారుతున్నాయి. అంటే అదనపు సౌకర్యాలను అందించడం అనేది లగ్జరీ ప్రాజెక్ట్‌ల కోసం ఒక ముఖ్యమైన అంశంగా మారిందంటున్నారు నిపుణులు. కొల్లియర్స్ ఇండియా నివేదిక ప్రకారం, 2024లో నివాస ప్రాపర్టీల విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. సరసమైన వడ్డీ రేట్లు, దేశంలో బలమైన ఆర్థిక వ్యవస్థ దీనికి ప్రధాన కారణం. దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో రెసిడెన్షియల్ ప్రాపర్టీ ధరలు వార్షికంగా 11శాతం వరకు పెరిగాయి. దీని ప్రకారం ప్రజలు ఇప్పుడు గృహ విషయాల లో నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించారు. అయితే, గృహాల ధరల పెరుగుదల కారణంగా, ఇప్పుడు కొనుగోలుదారులు తమ బడ్జెట్‌ను పెంచుకోవలసి ఉంటుంది. ఇది వారికి భారంగా కానుంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు దీని వల్ల ఎక్కువ ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు నిపుణులు.నివేదిక ప్రకారం, 2024 సంవత్సరంలో భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో అద్భుతమైన వృద్ధి నమోదైంది. రియల్ ఎస్టేట్ రంగం సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో మొత్తం 8.9 బిలియన్ డాలర్ల ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించింది. ఇది గత సంవత్సరం కంటే 46 శాతం ఎక్కువ.



# విద్యుత్ వాహన తయారీ సంస్థ రూ.వెయ్యి కోట్లు సమీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. దీనికి అనుగుణంగా




కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. వీటి ప్రకారం రూ.1,000 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. మరో 18.9 కోట్ల షేర్లను ప్రమోటర్ సంస్థ, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ప్రమోటర్ గ్రీవ్స్ కాటన్ 5.1 కోట్ల షేర్లను, ఏఎల్ జి గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్స్ డిసిసిసి 13.8 కోట్ల షేర్లను ఆఫర్ చేస్తున్నాయి. కంపెనీ యాంపియర్ బ్రాండుతో ఎలక్ట్రిక్ స్కూటరు (ఈవీ స్కూటర్లు), మరో బ్రాండుతో త్రిచక్ర ఈవీలను రూపొందిస్తోంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ.375 కోట్లు బెంగళూరు టెక్నాలజీ సాంకేతిక ప్రొడక్ట్, సాంకేతిక అభివృద్ధి, రూ.83 కోట్లు సొంత బ్యాటరీ అసెంబ్లీ సామర్థ్యాలకు, రూ.38 కోట్లు ఎంఎల్‌ఆర్ తయారీ సామర్థ్య పెంపునకు, బెస్ట్ ఏజెన్సీల ప్రయివేట్ తయారీ విస్తరణకు మరో రూ.20 కోట్లు వెచ్చించనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14